RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక
Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

02 జనవరి 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:182


జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర నేతలు

## ఆస్ట్రేలియాకు సీఎం రేవంత్‌రెడ్డి.



తెలంగాణకు పెట్టుబడులకు తెచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇందులో భాగంగా విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జనవరి 14న నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఫారెన్ టూర్‌కి బయలు దేరనున్నారు. జనవరి 15న ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని పరిశీలించనున్నారు. అక్కడ 3-4 రోజుల పాటు పర్యటించనుంది. అక్కడి రేవంత్ బృందం జనవరి 19న సింగపూర్‌కు వెళ్లనుంది. తెలంగాణ నుంచి ఆటగాళ్లు ఒలింపిక్స్‌కు వెళ్లేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఆస్ట్రేలియాలో తొలుత క్వీన్‌లాండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించనుంది సీఎం టీమ్. ఆ తర్వాత సింగపూర్ వెళ్లి అక్కడి క్రీడా ప్రాంగణాలు పరిశీలించనుంది. ఒలింపిక్స్‌లో ఆసియా దేశాలకు ఎక్కువగా పతకాలు రావడంతో అటు వైపు దృష్టి పెట్టారు. రీసెంట్‌గా సౌత్ కొరియా వెళ్లి అక్కడి స్పోర్ట్స్ యూనివర్సిటీని పరిశీలించిన విషయం తెల్సిందే. సింగపూర్ తర్వాత స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సుకు హాజరుకానున్నారు ముఖ్యమంత్రి. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు అంటే దాదాపు ఐదు రోజులపాటు సదస్సు జరగనుంది. ఈ సదస్సుకు జనవరి 21 నుంచి హాజరవుతున్నారు. 23 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఈ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు సీఎం రేవంత్‌తోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర అధికారులు హాజరవుతున్నారు. గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా సుమారు 40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను ప్రభుత్వం పలు కంపెనీలతో కుదుర్చుకుంది. అవి కార్యరూపం దాల్చే ప్రక్రియ వేర్వేరుదశల్లో ఉన్నట్లు పరిశ్రమల శాఖ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత పర్యటనలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి టీం ప్రణాళికలను సిద్ధం చేసింది.

## గురుకుల విద్యాలయాల్లో మృత్యుఘోష..

ఖమ్మం, జనవరి 1 తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో మరణమృదంగం మోగుతోంది. ఇప్పటికే పలువురు విద్యార్థులు పాముకాట్లు, కలుషిత ఆహారం వల్ల బలైతే.. తాజాగా మరో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని తనువు చాలించారు. ఒకరు కళాశాలలోనే ఉరి వేసుకోగా, మరోచోట ఎలుకల మందుతాగి ప్రాణాలు విడిచాడు. ఖమ్మం జిల్లాలో వేరువేరు గరుకులాల్లో ఈ దారుణ సంఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఖమ్మం జిల్లా ముదిగొండకు చెందిన మాదుగుల సాయివర్ధన్ (17) మధిర మండలం కృష్ణాపురం సోషల్ వెల్ఫేర్ బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. క్రిస్మస్ సెలవులకు ఇంటికి వెళ్లిన సాయివర్ధన్.. సోమవారం మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చాడు. తోటి విద్యార్థులతో రాత్రి 10 గంటల వరకు కలిసే ఉన్నాడు. అర్ధరాత్రి సమయంలో అందరూ నిద్రపోయిన తర్వాత హాస్టల్ పైఅంతస్తులోకి వెళ్లి చున్నీతో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం తెల్లవారుజామున హాస్టల్ సిబ్బంది గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు.

## బీజేపీ చేసిన తప్పులకు ఆర్‌ఎస్‌ఎస్ మద్దతిచ్చిందా అని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ భగవత్‌ను లేఖ ద్వారా ప్రశ్నించిన - కేజ్రీవాల్



న్యూఢిల్లీ, జనవరి1(భారత్ సమాచార్) ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ మరియు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (%RSS%) చీఫ్ మోహన్ భగవత్‌కు లేఖ రాశారు, బీజేపీ చర్యలకు సంబంధించిన అనేక ప్రశ్నలను లేవనెత్తారు. 'ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోంది'.

బీజేపీ ప్రవర్తన, ప్రజాస్వామ్యంపై దాని ప్రభావం వంటి పలు అంశాలపై వివరణ ఇవ్వాలని లేఖలో కేజ్రీవాల్ కోరారు. గతంలో బీజేపీ చేసిన తప్పులకు ఆర్‌ఎస్‌ఎస్ మద్దతిచ్చిందా అని భగవత్‌ను ప్రశ్నించారు.

బిజెపి నాయకులు బహిరంగంగా డబ్బు పంచే పద్ధతిని, ఓట్లను కొనుగోలు చేయడంలో బిజెపికి ఆర్‌ఎస్‌ఎస్ మద్దతు ఇస్తుందా అని కూడా ఆయన ప్రశ్నించారు. అదనంగా, కేజ్రీవాల్ దళిత మరియు పూర్వాంచలి ఓట్లను పెద్ద ఎత్తున కట్ చేయడం గురించి ఆందోళన వ్యక్తం చేశారు, ఇది ప్రజాస్వామ్యానికి సరైనదని ఆర్‌ఎస్‌ఎస్ విశ్వసిస్తుందా అని ప్రశ్నించారు.

"గతంలో బీజేపీ ఏ తప్పు చేసినా ఆర్‌ఎస్‌ఎస్ మద్దతిస్తుందా.. బీజేపీ నేతలు బహిరంగంగా డబ్బులు పంచుతున్నారు.. ఓట్లను కొనుగోలు చేసేందుకు ఆర్‌ఎస్‌ఎస్ మద్దతిస్తుందా.. దళితులు, పూర్వాంచలి ఓట్లు పెద్ద ఎత్తున కోత పెడుతున్నారు.. ప్రజాస్వామ్యానికి ఇది సరైనదని ఆర్‌ఎస్‌ఎస్ భావిస్తుందా? బీజేపీ ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆర్‌ఎస్‌ఎస్ భావించడం లేదా? అని తన లేఖలో రాశారు.

అంతకుముందు సోమవారం, ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ ఢిల్లీలో, ప్రత్యేకంగా షాదరా నియోజకవర్గంలో ఓటర్లను తారుమారు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తోందని ఆరోపించారు, ఇక్కడ బిజెపి నాయకుడు విశాల్ భరద్వాజ్ ఓటర్ల తొలగింపు కోసం దరఖాస్తులు సమర్పించారని పేర్కొంది.

"ఢిల్లీలో నివసిస్తున్న చాలా మంది పూర్వాంచలీల ఓట్లను బీజేపీ కట్ చేయాలనుకుంటోంది. బీజేపీకి చెందిన విశాల్ భరద్వాజ్ ఒకరు షాదర నియోజకవర్గంలో ఓటర్ల పేర్ల తొలగింపునకు దరఖాస్తులు ఇచ్చారు. మేము దానికి వ్యతిరేకంగా గళం విప్పినప్పుడు, అతను దానిని ఆపేశాడు" అని కక్కర్ అన్నారు. .

బిజెపి నాయకుడు పర్వేష్ శర్మ న్యూఢిల్లీ నియోజకవర్గంలో ఓట్ల కోసం డబ్బు పంపిణీ చేశారని, ఓటరు తొలగింపు మరియు చేర్పుల కోసం ఎన్నికల కమిషన్‌కు పరస్పర విరుద్ధమైన దరఖాస్తులను సమర్పించారని ఆమె ఆరోపించారు.

"న్యూఢిల్లీ నియోజకవర్గంలో బీజేపీ నేత పర్వేష్ శర్మ ఓట్ల కోసం డబ్బులు పంచే పని చేశాడు. ఓటర్ పేర్ల తొలగింపు కోసం ఈసీలో ఓ బీజేపీ నేత దరఖాస్తు పెట్టాడు. ఓటర్ల పేర్లను జోడించేందుకు మరో దరఖాస్తు వచ్చింది. బీజేపీకి దడ పుట్టింది." కక్కర్ జోడించారు.

ఆదివారం నాడు కేజ్రీవాల్ బిజెపి ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తోందని పేర్కొన్నారు, ఆ తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాకు సంబంధించిన అన్ని అభ్యంతరాలు మరియు క్లెయిమ్‌లను డిసెంబర్ 24లోగా పరిష్కరించామని ఢిల్లీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ స్పష్టం చేశారు. తుది జాబితా జనవరి 6, 2025న ప్రచురించబడుతుంది.

## కొత్త సంవత్సరంలో కొత్త మోసాలతో కాంగ్రెస్ కుట్ర చేస్తుంది

**రాష్ట్ర రైతాంగాన్ని, బీసీలను మోసం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు**

**రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**




భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్లో జరిగిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ గారి ప్రభుత్వాన్ని తీసుకువచ్చే ఏకైక లక్ష్యంతో పార్టీ శ్రేణులు అన్ని పని చేస్తున్నాయని తెలిపిన కేటీఆర్, పార్టీ శ్రేణులంతా కాంగ్రెస్ పార్టీ అసమర్ధ ప్రభుత్వం పైన అలుపెరుగని పోరాటం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాదిమంది పార్టీ నేతలు, కార్యకర్తలు కేటీఆర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం అనంతరం కేటీఆర్ మీడియా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి వారితో కాసేపు రాష్ట్ర రాజకీయ పరిణామాల పైన మాట్లాడారు. ఈ సంవత్సరకాలం ప్రభుత్వ వైఫల్యాలను ఒకవైపు ఎండగడుతూనే పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టనున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మొదటి అర్ధ భాగంలో పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న జరుగుతుందని, దాదాపు ఇదే సమయంలో ఒక భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసే ఆలోచన చేస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. దీంతోపాటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపిన కేటీఆర్ ఆ తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీ శ్రేణులకు శిక్షణ తరగతులను కూడా నిర్వహించుకుంటామని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత అక్టోబర్ నెల లో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక కూడా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. 60 లక్షల భారత రాష్ట్ర సమితి

మిగతా 2లో

## బీసీ మహాసభ పోస్టర్ విడుదల చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో 42% బీసీ కులాలకు రిజర్వేషన్ల అమలుకై ఈ నెల 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభ**

**మద్ధతు ప్రకటించిన సర్పంచ్ ల సంఘం జేఏసీ, తెలంగాణ విద్యార్థి జేఏసీ**

**జిల్లాల నుంచి భారీ స్పందన**




హైదరాబాద్ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తడితేవడానికి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న బీసీ మహాసభ పోస్టర్ ను ఆ సంస్థ అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బుధవారం నాడు విడుదల చేశారు.

కామారెడ్డి డిక్లరేషన్ అమలుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్న డిమాండ్ తో సావిత్రీ బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3వ తేదీన ఇందిరా పార్కు వద్ద బీసీ మహాసభ పేరిట తెలంగాణ జాగృతి సంస్థ భారీ సభను తలపెట్టనుంది.

ఈ బీసీ మహాసభకు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ, తెలంగాణ విద్యార్థి జేఏసీతో పాటు మరిన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు మద్ధతు ప్రకటించాయి.

బీసీల కోసం పోరాటం చేస్తున్న ఎమ్మెల్సీ కవితకు తాము వెన్నుదన్నుగా నిలుస్తామని ఆ సర్పంచ్ ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రకటన చేశారు. తాము పెద్ద సంఖ్యలో మహాసభకు హాజరవుతాయని, తమ హక్కులను సాధిస్తామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని మండిపడ్డారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం కాలయాపన చేసే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా కూడా బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి అమలు చేయలేదని చెప్పారు. కాబట్టి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయడం, రిజర్వేషన్ల పెంపు ప్రధాన డిమాండ్లుగా తాము మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బీసీ మహాసభలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ముందు బీసీ మహాసభ పోస్టర్లను తెలంగాణ విద్యార్థి జేఏసీ ప్రదర్శించింది. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపునకు ఎమ్మెల్సీ కవిత చేస్తున్న కృషికి తాము మద్ధతు ప్రకటిస్తున్నామని, విద్యార్థి లోకమంతా ఎమ్మెల్సీ కవిత చేపడుతున్న కార్యక్రమల్లో పాల్గొంటామని ప్రకటించారు. కవిత గారి నివాసంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు బొల్లా శివశంకర్, పెంట రాజేష్, సుంకోజు కృష్ణమాచారి, ఆలకుంట్ల హరి, కుమారస్వామి, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, కోళ్ల శ్రీనివాస్, సాల్వా చారి, మురళి, నిమ్మల వీరన్న, లింగం, అశోక్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాబలం

02 జనవరి 2025 గురువారం

# అందరికీ ఆహారం ఒక బృహత్తర లక్ష్యం

జీవులకు గాలి నీరు తరువాత ఆహారం మూడవ ప్రాధమిక అవసరం . ఆహారం లేకుంటే జీవమే లేదు . అందుకే ఆకలితో ఉన్నవాడికి ముందు అన్నంపెట్టు అ తర్వాతే వేదం చెప్పు అని ఆహారం ప్రాముఖ్యత గురించి ప్రముఖ భారతీయ తత్వవేత్త స్వామివివేకానంద సెలవిచ్చారు. నేడు ఆహారలేమి, ఆకలి విపత్తు, పోషకాహారలోపం అనేవి ప్రపంచదేశాలు ఎదుర్కొంటున్న ప్రధాన ఆహార సమస్యలు. ప్రపంచ వ్యాప్తంగా 82 కోట్లమంది ప్రజలు ఆకలితో బాధ పడుతున్నారని, 190 కోట్ల మందికి సురక్షితమైన పోషకాహారం అందుబాటులో లేదని , ఐదు ఏండ్ల లోపు పిల్లల మరణాలలో 45 శాతం పిల్లలు పోషకాహరలోపంతో మరణిస్తున్నారని తాజా గణాంకాలు తెలియజేస్తున్నాయి.

మనదేశంలో కల్తీ ఆహారం కారణంగా ప్రతి ఏటా 10కోట్ల మంది ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారని, అందులో 70 వేల మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల పేర్కొంది. రాబోయే రోజు ల్లో ఆహారోత్పత్తి కంటే జనాభా పెరుగుదల అధికంగా ఉండే అవకాశం ఉంది. ప్రపంచసుస్థిరాభివృద్ధిలక్ష్యాలలోఆహారం రెండవది. అందరికిఆహారం (ఫుడ్ ఫర్ ఆల్ )అందించాలనే కృషిలో భాగంగా ఐక్యరాజ్యసమితి ఆహార- వ్యవసాయసంస్థ వ్యవస్థాపక దినం 1945 అక్టోబర్16న ప్రతి ఏటా ప్రపంచ ఆహార దినోత్సవంగా జరుపాలని యూఎన్ఓ సభ్యదేశాలు నిర్ణయించాయి. తొలిసారి 1981 సంవత్సరంలో ఆహార దినోత్సవాన్ని నిర్వహించుకున్నాము. '2023లో నీరే జీవం నీరే ఆహారం : ఎవ్వరిని వదిలిపెట్టొద్దు' అనే ఇతివృత్తంతో జరుపుకున్నాము.ఆందోళనకరంగా ఆహారసమస్య : సోమాలియా, ఇథియోపియా నైజీరియా, దక్షిణ సుడాన్ , యెమెన్ లాంటి దేశాలలో సుమారు 10 లక్షల ప్రజలు విపత్తు స్థాయి ఆకలిని ఎదుర్కొంటున్నారని హంగర్ హాట్ స్పాట్ రిపోర్ట్ -2022 పేర్కొంది. 2050 నాటికి ప్రపంచ జనాభా సుమారు 1000 కోట్లకు పెరుగనున్నదని శాస్త్రజ్ఞుల అంచనా. కనుక పెరుగుచున్న జనాభాకు సరిపడా ఆహారదినుసులు అందించలేక ప్రపంచం అతిసమీపకాలంలో తీవ్రమైన ఆహారసంక్షోభాన్ని చవిచూడనున్నది . దీని ఫలితంగా ఏర్పడే ఆకలి సంక్షోభ పరిస్థితికి సంఘర్షణలు వాతావరణ మార్పు కోవిడ్-19 , కొనుగోలు శక్తి తగ్గడం అను నాలుగు అంశాలు ప్రధానకారణాలుగా ఉంటాయని వరల్ ఫుడ్ ప్రోగ్రామ్ తన తాజా నివేదికలో విశ్లేషించింది. ప్రకృతి వనరులను వాడుకొంటున్న తీరును ఆహార పద్ధతులను తక్షణం మార్చుకోవాలని లేదంటే మరో 25 ఏండ్లలో ఆహార సంక్షోభంతో ఆకలి విపత్తు తప్పదని డెన్మార్క్ కు చెందిన ద వరల్డ్ కౌంట్స్ సంస్థ తన రిపోర్ట్‌లో తెలిపింది. పెరుగుతున్న జనాభా రోజుకు రెండు పూటల కడుపు నిండా తినాలంటే గతంతో పోలిస్తే 70% ఎక్కువ పంటలు పండించాల్సి ఉంటుందని ప్రముఖ అమెరికన్ సోషియో బయాలజిస్ట్ డాక్టర్ ఎడ్వర్డ్ విల్సన్ అభిప్రాయపడ్డాడు. మన దేశం మొత్తం జనాభా 142 కోట్లలో సుమారు 19 కోట్లమంది ఆకలిని ఎదుర్కొంటున్నారని 43 శాతం పిల్ల లు పోషకాహారలోపంతో బాధపడుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. సుమారు 13 కోట్ల మంది పేదరికం నుం డి తప్పించుకున్నారని, అయితే అందులో సుమారు 9 కోట్లకు పైగా ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం కోసం కష్టపడుతున్నారని భారత థింక్ ట్యాంక్ నీతిఅయోగ్ తెలిపింది. వేల్తుంగర్ హిల్ఫ్ ( జర్మని ) మరియు కన్సర్న్ వరల్ వైడ్ ( ఇర్లాండ్ ) సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన 18 వ గ్లోబల్ హంగర్ ఇండెక్స్ -2023 ప్రకారం ఆకలి కేటగిరిలో 125 దేశాలలో భారత్ 111వ స్థానానికి పరిమితమైంది. అయితే ఈ నివేదిక మనదేశ వాస్తవ ఆకలి పరిస్థితులకు విభిన్నంగా ఉన్న తప్పుడు కొలతగా కేంద్రప్రభుత్వం పేర్కొంది. అదే 19వ గ్లోబల్ హంగర్ ఇండెక్స్ -2024 రిపోర్ట్ ప్రకారం 127 దేశాలలో మనదేశం 105వ స్థానంలో ఉంది. అయితే గతంతో పోలిస్తే ప్రస్తుతం మనదేశం ఆకలినివారణ చర్యలలో చాల ముందున్నదని చెప్పవచ్చును. మనదేశంలో గత కొన్నేళ్లుగా ఋతుపవనాలు సహకరించటం వల్ల మన దేశంలో ఆహారదినుసుల ఉత్ప త్తి రికార్డు స్థాయిలో పెరిగింది . 2021-22 లో 316 మిలియన్ టన్నుల ఉత్పత్తి అంచనాలను అధిగమించింది. అలాగే నూనె గింజలు ఉద్యానవన ఉత్పత్తులు కూడా పెరిగాయి. ప్రజలందరికీ ఆహారభద్రత కల్పించటానికి భారత ప్రభుత్వం జాతీయ ఆహార భద్రతా చట్టం -2013 ను తెచ్చింది . ఆహార లభ్యత ఆహార అందుబాటు ఆహార వినియోగం ఆహార స్థిరత్వం అనే నాలుగు అంశాలు ఈ చట్టంలోని ముఖ్యఅంశాలు . దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మందిని ఈ చట్టం పరిధిలోకి తీసుకవచ్చింది. అందుకనుగుణంగా మన రాష్ట్రంలోనూ తెలంగాణ ఫుడ్ సెక్యూరిటి రూల్స్ -2017 రూపొందించి తెలంగాణ స్టేట్ ఫుడ్ కమిషన్ ను ఏర్పాటు చేసి రాష్ట్ర జనాభాలో 75% గ్రామీణ జనాభాను 50% పట్టణ జనాభాను ఈ కమిషన్ పరిధిలోకి తెచ్చింది. అయితే కేవలం ఆహారలభ్యత ఒక్కటే ఆకలిలేదని చెప్పడానికి ప్రాతిపదిక కాదని ఆ లభిస్తున్న ఆహారంలో తగు పోషకాలు ఉండాలన్న యూఎన్ఓ నిర్దేశాలను పాటించవలసిన అవసరం ఉంది . భారతీయుల ఆహారపు అలవాట్లు అత్యంత ఉత్తమమైనవని , ప్రపంచదేశాలు భారత్ ను అనుసరిస్తే 2050 నాటికీ పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని మన ఆహారవియోగం తీరు గురించి తాజాగా వరల్ వైల్ లైఫ్ ఫండ్ లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ -2024 అభిప్రాయపడటం గమనార్హం . అందరికి ఆహారం కోసం : 2030 నాటికీ అందరికి ఆహారం అందించి శూన్యపుటాకలి లక్ష్యసాధనకు భవిష్యత్తు దాన్యాలతో కూడిన దేశాలదే తప్ప తుపాకులతో కాదు అన్న ప్రఖ్యాత భారత వ్యవసాయ శాస్త్రవేత్త వరల్ ఫుడ్ ప్రైజ్ విజేత భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఏంఎస్ స్వామినాథన్ పరిశోధనల స్ఫూర్తిగా ప్రపంచ దేశాలన్నీకృషి చేయాలి . ఆహారాన్ని యుద్ధఆయుధంగా ఉపయోగించే ప్రయత్నాలలో చోదకశక్తిగా పనిచేసినందుకు గాను వరల్ ఫుడ్ ప్రోగ్రాం సంస్థకు 2020 నోబెల్ శాంతి బహుమతి వరించడం విశేషం . ప్రజలందరికీ పోషకాహారాన్ని అందించడానికి వీలుగా వాతావరణ సవాళ్లను ఎదుర్కొనే సుస్థిర వ్యవసాయ %-% ఆహార వ్యవస్థలు సేంద్రీయ వ్యవసాయం బయో టెక్నాలజీ మరియు లోకలైజ్డ్ డేటా ఆధారిత వ్యవసాయం, బహుళ అంతస్తుల వ్యవసాయ విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలి. రైతులకు వాతావరణ స్టేషన్లు మట్టి సెన్సార్ల ద్వార తేమ , పంట పెరుగుదల , తెగుళ్ళు తదితర విషయాలతో కూడిన డేటాఅనలిటిక్స్ పరిజ్ఞానాన్ని అందించాలి. కృత్రిమ మేధ, మెషిన్ లర్నింగ్, రిమోట్ సెన్సింగ్ , డ్రోన్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతికతలను ఉపయోగించే అగ్రిటెక్ స్టార్టప్‌లకు సాయం అందించే డిజిటల్ అగ్రికల్చరల్ మిష న్ సేవలను విస్తరించాలి. నీటికొరత తట్టుకోగల వ్యాధి నిరోధక జన్యుసంకలన పర్యావరణహిత అధిక దిగుబడినిచ్చే పంటలసాగును ప్రోత్సహించాలి. గ్రామీణాభివృద్ధిలో పెట్టుబడులను పెంచి ఆహారసబ్సిడీ, మధ్యాహ్న భోజనం వంటి సామజిక భద్రతా వలయాలను విస్తరించాలి. అత్యంత ఆకలి దేశాలకు ధనిక దేశాలు ఆహారపదార్థాలను, ఆగ్రో టెక్నాలజీని ఉచితంగా అందించాలి . ప్రజలు తమ ఆహార పద్ధతులను అలవాట్లను ప్రవర్తనలను మార్చుకొని చిరుధాన్యాలు, సముద్రపు అల్గే నుండి తయారైన ఆహారం, చేపలు, పోర్టీఫైడ్ ఆహార దినుసులను , క్లీన్ మీట్, సోయాచిక్కుళ్ళు మొదలగు సాంప్రదాయేతరఆహారాన్ని విరివిగా వాడాలని , ఆహారవృధాను అరికట్టాలని ఆహారనిపుణులు సూచిస్తున్నారు. మొదటి ప్రపంచ ఆహార శిఖరాగ్ర సమావేశం రోమ్ డిక్లరేషన్-1996 లో పేర్కొన్న విధంగా ప్రజలందరికి అన్ని కాలాల్లో తగినంత సురక్షితమైన ఆరోగ్యకరమైన సరసమైన నాణ్యమైన పోషకాహారంను అందుబాటులో ఉంచడం కోసం అందరికి ఆహారం అనే బృహత్తర లక్ష్యసాధనకై అందరం పాటుపడాలి .

# హైదరాబాద్ వ్యాప్తంగా ఏకంగా 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

హైదరాబాద్ లో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి.మరోవైపు పోలీసులు మాత్రం.. మందుబాబుల ఆట కట్టించారు. చాలాచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేపట్టారు. హైదరాబాద్ వ్యాప్తంగా ఏకంగా 1184 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. రాచకొండ పరిధిలో 619 కేసులు నమోదయ్యాయి.హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కమిషనరేట్ పరిధిలో చూస్తే ఏకంగా 1,184 కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఈస్ట్ జోన్‌లో అత్యధికంగా 236 కేసులు నమోదయ్యాయి.ఇక రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు . మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు అత్యధికంగా నమోదయ్యాయి.న్యూ ఇయర్ వేడుకల వేళ డ్రంక్ డ్రైవ్ టెస్టుల్లో మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు చుక్కలు చూపించారు. కొందరు పారిపోయేందుకు యత్నించగా.. మరికొందరు టెస్టులకు నిరాకరిస్తూ గొడవకు దిగారు.

పంజాగుట్టలో పట్టుబడిన ఓ యువకుడికి టెస్ట్ చేయగా? ఏకంగా 550 పాయింట్లు చూయించింది. పోలీసుల తనిఖీలను చూసిన మందుబాబులు వాహనాలను వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని పట్టుకున్నారు. ఇక హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలోనే కాకుండా అన్ని జిల్లాల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. రోడ్లపై ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు చేపట్టారు. వరంగల్ ట్రై సిటీ పరిధిలో పోలీసుల గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. అనేక చోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. రికార్డు స్థాయిలో 330కి పైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రిజిస్టర్ చేశారు.

రీడింగ్ 550 పాయింట్స్

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో ఓ వ్యక్తికి నిర్వహించిన టెస్ట్‌లో రీడింగ్ 550 పాయింట్స్ చూపించింది. అంటే అతను ఏ స్థాయిలో తాగాడో మనకు అర్థం అవుతుంది. నాంపల్లిలో కొందరు ఆటోవాలాలు హంగామా సృష్టించారు. ఫుల్‌గా తాగి రోడ్లపై హల్‌చల్ చేశారు. రోడ్డుపై వెళ్తున్న వారిని భయబ్రాంతులకు గురిచేశారు. బహదూర్‌పురాలో ఓ మందుబాబు వీరంగం సృష్టించాడు. తన బైక్ ఇవ్వాలంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగాడు. అటు మీర్‌చౌక్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన పోలీసులు.. మందు తాగి దొరికిన వారి వాహనాలు సీజ్ చేశారు. కొందరు మద్యం మత్తులో పోలీసులపై తిరగబడ్డారు. హయత్‌నగర్‌లో జరిగిన న్యూఇయర్ వేడుకల్లో రెండు వర్గాలుగా విడిపోయి తన్నుకున్నారు యువకులు. మరోవైపు నగరవ్యాప్తంగా అన్ని చోట్ల తనిఖీలు నిర్వహించారు పోలీసులు. మద్యం సేవించి రోడ్డెక్కిన మందుబాబులు.. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్‌కు నిరాకరించిన ఓ మందుబాబు పరుగుల తీశాడు. అతన్ని వెంటపడి పట్టుకున్నారు పోలీసులు.

## 16మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల . సర్వీస్ నుంచి తొలగింపు

ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన వారే పక్కదారి పట్టారు. విధులకు హాజరు కాకుండా దుమ్మా కొట్టారు. సమాధానం ఇవ్వాలంటూ పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. దీంతో చర్యలు చేపట్టిన విద్యాశాఖ 16మంది ఉపాధ్యాయులను విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఏకంగా 16మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల సస్పెన్షన్.. కాదు.. కాదు.. సర్వీస్ నుంచి తొలగింపు.. షాకిచ్చిన సర్కార్..!సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన ఉపాధ్యాయుల తీరుతో ఇటీవల విద్యా శాఖకే మాయని మచ్చలు ఏర్పడుతున్నాయి. ఇక్కడ ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సస్పెన్షన్ కాదు.. ఏకంగా సర్వీస్ నుంచి రిమూవ్ అయ్యారు. ఈ పెద్ద ఎత్తున టీచర్లను తొలగించడం తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి ఎందుకు తొలగించారో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే..!ఉపాధ్యాయులు అంటేనే సమాజంలో నానాటికి ప్రతిష్ట పాలవుతున్నారు. రోజు బడికి వెళ్లి పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు.. అడ్డదారులు తొక్కుతున్నారు.

కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు..

16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుండానే రాజభోగాలు అనుభవిస్తున్నారు. దీంతో విచారణ జరిపిన రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం. ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె. ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్ కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. దీనిపై సమాధానం ఇవ్వాలంటూ ఐదు దఫాలుగా వీరికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదుగైర్హాజరుపై సదరు ఉపాధ్యాయులు ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి.. 16 మంది ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి తొలగించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటూ దీర్ఘకాలికంగా గైరాజరైన 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు.

## కొత్త సంవత్సరంలో కొత్త మోసాలతో కాంగ్రెస్ కుట్ర చేస్తుంది

మొదటి పేజీ తరువాయి

కార్యకర్తల అభీష్టం మేరకు మరోసారి పార్టీ అధినేత కేసీఆర్ గారిని అధ్యక్షుడిగా ఎన్నుకుంటామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన సర్కార్ కు లేదురా నున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి సత్తా చాటుతుందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన రేవంత్ రెడ్డి సర్కార్కు లేదని కేటీఆర్ అన్నారు. అందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ఒక కుట్రకు తెర లేపిందని కేటీఆర్ తెలియజేశారు. ఈ కుట్రలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం మొన్న శాసనసభలో చేసిన స్థానిక సంస్థల చట్ట సవరణలలో బీసీలకు మరింత రిజర్వేషన్లను అందజేసేందుకు సుప్రీంకోర్టు కేసు ప్రస్తావనతో పాటు, త్రిపుల్ టెస్ట్, ప్రత్యేక బీసీ కమిషన్ సిఫార్సుల నివేదిక వంటి కారణాలను ప్రస్తావించిందని కేటీఆర్ వివరించారు. ఇవన్నీటిని అడ్డుపెట్టుకొని ఎవరితోనో ఒకరితో కోర్టులో కేసు వేయించి స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ ఆరోపించారు.

రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు?

రాష్ట్ర సర్కారు ప్రస్తుతం ఆలోచిస్తున్న రైతు భరోసా కార్యక్రమానికి విధించనున్న కోతలతో రాష్ట్ర రైతాంగంలో తిరుగుబాటు వస్తుందని కేటీఆర్ అన్నారు. రైతులను మోసగించే ఏకైక ఉద్దేశంతోనే రైతు భరోసాను కుదించే ప్రయత్నం చేస్తుందన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా పంట పొలాల సాగు అంశంలో సెల్ఫ్ డిక్లరేషన్ అంశాన్ని రైతులపై రుద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. 14.50 లక్షల కోట్ల రూపాయల అప్పులను బ్యాంకులు మాఫీ చేసినప్పుడు లేని సెల్ఫ్ డిక్లరేషన్ రైతుల విషయంకి వచ్చేసరికి ఎందుకన్న కెటిఅర్, ఈ రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫ్ డిక్లకేరేషన్ రుద్దుతుందని కేటీఆర్ అన్నారు. కేవలం ప్రస్తుతం ఉన్న ఏడున్నర వేల కోట్ల రూపాయల బడ్జెట్ దాటకుండా రైతు భరోసాను నామమాత్రంగా అమలు చేసే ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. ఎన్నికల్లో పెంచి ఇస్తామని చెప్పిన రైతు భరోసాను కాంగ్రెస్ ఇచ్చే ఆలోచన లేదన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుబరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఫార్ములా ఈ కేసు విషయంలోనూ కేటీఆర్ మాట్లాడారు. అసలు అవినీతి లేనప్పుడు కేసు ఎందుకని కేటీఆర్ అన్నారు. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తప్పులతడకగా ఉందని, సంబంధంలేని అన్ని అంశాలను అందులో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇరికించారని కేటీఆర్ అన్నారు. ఈ విషయంలో ఫార్ములా ఈకేసులో హైకోర్టులో ఏం తీర్పు వస్తుందో చూద్దాం మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ వేధింపుల కోసం ఈ కేసును వాడుకోవాలని చూస్తున్నా, న్యాయస్థానాలపైన, దేశ న్యాయవ్యవస్థ పైన పూర్తి నమ్మకం ఉందని కేటీఆర్ అన్నారు. తనపైన కేసులు నమోదు చేయాలన్న దురుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆరుసార్లు ప్రయత్నం చేసిందని కేటిఆర్ వివరించారు. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. అయితే రేవంత్ రెడ్డికే కాదు అయన తాతా ముత్తాలకు కూడా భయపడేదిలేదన్నారు. రేసు కావాలని నేను నిర్ణయం తీసుకున్నాని, వద్దని రేవంత్ తీసుకున్న నిర్ణయంతోపాటు ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్ లో చర్చ జరగలేదన్నారు. మరీ రేవంత్ పైనా కూడా కేసుపెట్టాలన్నారు. నాపై కేసు పెడితే.. రేవంత్ పై కూడా కేసు పెట్టాలి. ఇతర దేశాల్లో కూడా ఫార్ములా ఈ రద్దు జరిగిందని, ఇక్కడ ఫార్ములా ఈ రద్దు వల్ల 600 కోట్లు నష్టం జరిగిందన్నారు. ఏకపక్షంగా ఎలా రద్దు చేశారో చెప్పాలని, రద్దు చేయడం వలన భారీగా నష్టం జరిగిందన్నారు.

రేవంత్ సర్కారుకు మైనస్ మార్కులే...

కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద ప్రజలు కనపడడం లేదని కేవలం పెద్దల కోసమేఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుప్రీం కోర్టు ల నుండి తిట్లు పడ్డ ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు. చివరికి కోర్టుకు క్షమాపణ చెప్పాడు ఈ ముఖ్యమంత్రి అని కెటిఅర్ అన్నారు. ఖాజా గూడలో కూడా నిన్న పేద ప్రజల ఆస్తులపై కన్ను వేశారు. అందుకే అక్కడ ఉన్న నాలుగు ఎకరాల పేదల భూములను గుంజుకొని పెద్దలకు ఇచ్చేందుకు పేదల ను తరలించారు. వారి ఇండ్లను బలవంతంగా కూలగొట్టారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నించారు.ఈ రాష్ట్ర ప్రభుత్వ సంవత్సర కాలంలో పాలించిన తీరుకు ప్రజల నుంచి మా పార్టీ నుంచి ఇచ్చేది మైనస్ మార్కులు అని కేటీఆర్ అన్నారు. వీళ్ల నడుపుతున్నది ప్రభుత్వం కాదు అని పరిహాసమని కేటీఆర్ అన్నారు. పరిపాలన పేరుతో ప్రజలను క్రూరంగా హింసిస్తున్న తీరు తెలంగాణ సమాజం గమనిస్తుంది అన్నారు. తెలంగాణ ప్రజలు ఒక్కరు కూడా ఈ ప్రభుత్వం బాగుంది అని చెప్తున్నారా. ఎవరిని అడిగిన, ఒక్కరైనా ఈ ముఖ్యమంత్రి ని మంచిగా మాట్లాడుతున్నారా. సమాజంలో ఏ ఒక్కరిని అడిగిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బండ బూతులు తిడుతున్నారన్నారు. ఇన్ని తిట్లు కనుక ఇంకొక వ్యక్తి గనుక తిని ఉంటే ఎప్పుడో అవమాన భారంతో ఆత్మహత్య చేసుకునేదని రేవంత్ రెడ్డి పైన సెటైర్ వేశారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకునే పనిలో కాంగ్రెస్ మంత్రులు,ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కొక్క మంత్రి ఒక్కొక్క అవినీతి దుకాణం తెరిచారు.అప్పు చేయకపోవడమే అభివృద్ధి అన్న రేవంత్, ఇప్పుడు లక్షల కోట్ల అప్పు ఎందుకు చేశారో చెప్పాలన్నారు. లక్ష 35 వేల కోట్లలో ఢిల్లీ కాంగ్రెస్ కు ఎంత డబ్బు పోతుందో తెలపాలన్నారు. ఆర్ ఆర్ ట్యాక్స్ రూపంలో ఢిల్లీ పెద్దలకు ముడుపులు పోతున్నాయో చెప్పాలన్నారు. దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకునే పనిలో కాంగ్రెస్ మంత్రులు,ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒక్కొక్క మంత్రి ఒక్కొక్క అవినీతి దుకాణం తెరిచారు. ఉప ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని కోమటిరెడ్డి దాకా ప్రతి ఒక్కరు డబ్బులు సంపాదించే పని పెట్టుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పై నిర్ణయం తీసుకోలేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను పెట్టే గతంలో ఉద్యమ సమయంలో మేమే కొత్త సంప్రదాయం తెచ్చామన్నారు. ప్రతిపక్ష పార్టీ పాత్ర మేము చాలా స్పష్టంగా నిర్వహిస్తున్నామని, మేము ప్రభుత్వ అన్యా యాలను, అక్రమాలను ఎదిరిస్తున్నామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు లో అవినీతి జరుగుతుందని మా మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి చాలా స్పష్టంగా చెప్పారని, కేంద్రం పూర్తిగా నిర్మించాల్సిన ఈ ప్రాజెక్టులో 12000 కోట్ల అదనపు భారం రాష్ట్ర ప్రజలపై మోపుతున్నారన్నారు. ప్రశాంత్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు ఒక్కరైనా సమాధానం చెప్పారని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రశ్నించారు.

## వేవ్స్ 2025 అసలైన గేమ్ ఛేంజర్

లప్రధాని నరేంద్రమోదీ ఈ ఏడాది చివరి మన్ కీ బాత్ కార్యక్రమంలో ఫిబ్రవరి 5 నుంచి ఫిబ్రవరి 9 వరకు భారతదేశం మొదటిసారిగా ప్రపంచ ఆడియో విజువల్ ఎంటర్టైన్మెంట్ సమ్మిట్ 2025 (వేవ్స్)ను నిర్వహిస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా మోదీ ప్రకటన పై బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ హర్షం వ్యక్తం చేశారు. వేవ్స్ సమ్మిట్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నానంటూ ట్వీట్ చేశారు. "భారతీయ ఆర్థిక వ్యవస్థలో అది పోషిస్తున్న పాత్రను అలాగే సాఫ్ట్ పవర్‌గా దాని బలాన్ని గుర్తిస్తుంది. మన దేశంలోనే జరగనున్న వేవ్స్ ? ఫిల్మ్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ వరల్డ్ సమ్మిట్ కోసం నేను ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నాను. మా పరిశ్రమను జరుపుకునే సందర్భం అన్నింటికంటే, ఛాంపియన్‌లు, సృజనాత్మకతను పెంపొందించే సందర్భం" అంటూ ట్వీట్ చేశారు షారుఖ్.

అంతకు ముందు ప్రధాని మోదీ వేవ్స్ ప్రకటనపై మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సైతం సంతోషం వ్యక్తం చేశారు. "ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. మీడియా, ఎంటర్టైన్మెంట్ రంగాలను ప్రోత్సహించడం ఆనందంగా ఉంది. చిత్ర పరిశ్రమ సహకారానికి వేవ్స్ 2025 అసలైన గేమ్ ఛేంజర్ కానుంది" అని పేర్కొన్నారు.ప్రధాని మోదీ ఈ ఏడాది చివరి 'మన్ కీ బాత్ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై ప్రశంసల జల్లులు కురిపించిన సంగతి తెలిసిందే. తెలుగు సినిమాకు ఏఎన్నార్ చేసిన కృషిని కొనియాడారు. తన సినిమాలలో భారతీయ సంప్రదాయాలు, విలువలకు తగిన స్థానం కల్పించి టాలీవుడ్ ను మరో స్థాయికి తీసుకెళ్లారని ప్రశంసించారు. మానవతా విలువలను కూడా ఆయన చాటారని అన్నారు భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని అన్నారు. భారత్ నుంచి అద్భుతమైన సినిమాలు వస్తున్నాయని, ప్రపంచవ్యాప్తంగా మన సినిమాలు రికార్డులను సృష్టించడంతో పాటు అవార్డులు దక్కించుకుంటున్నాయని అన్నారు. వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను తొలిసారిగా మన దేశంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని మోదీ పేర్కొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం బత్తిని

బత్తిని మొగిలయ్య గౌడ్  ఓరు గల్లుకు చెందిన స్వాతంత్ర్య సమర యోధుడు. రజాకార్లను ఎదిరించి పోరాడి అమరుడైన వీరుడు. బత్తిని మొగిలయ్య గౌడ్ వరంగల్ తూర్పు కోట నివాసి. తల్లిదండ్రులు బత్తిని చెన్నమ్మ, మల్లయ్యలు, అన్న బత్తిని రామస్వామి గౌడ్... చెన్నమ్మ, మల్లయ్య దంపతుల ఐదవ సంతానంగా ఆ కాలపు దీరుడిగా ఖిల్లా ఓరుగల్లులో పాఠాలు నేర్చుకున్నాడు. మొగి లయ్య కోట బడిలో 4వ తరగతి వరకు చదివాడు. బత్తిని మొగి లయ్య గౌడ్, బత్తిని రామస్వామి గౌడ్ లిద్దరు ఆర్యసమాజ్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారు. అన్న రామస్వామి, భూపతి కృష్ణమూర్తి, ఇతర కాంగ్రెస్ వాదులతో కలిసి కాంగ్రెస్, ఆర్య సమాజ్ సమావేశాలకు వెళ్లేవాడు, అన్నదమ్ములు అన్ని  విషయాలలో  తోడుగా ఉంటూ, గౌడ కుల వృత్తి అయిన తాళ్లు ఎక్కుతూ వ్వవ సాయం చేసేవారు. గౌడ్ల పరిస్థితి చాల దుర్భరంగా ఉండే నాటి పరిస్థితులలో,  నిజాం ప్రభువు కల్లు మీద, తాడిచెట్ల మీద పన్నులు వసూలు చేయడాన్ని, పన్నులు కట్టని గౌడులకు విధించే శిక్షలను ఆయన జీర్ణించుకునే వాడు కాదు. నిజాం పోలీసులన్నా, రజాకార్లన్నా ఆయనకు తీవ్ర వ్యతి రేకత ఉండేది.స్వతంత్ర అభిలాషను విస్తృత పరిచే దిశగా పన్నెండవ జాతీ యాంధ్ర మహాసభలు 1946లో వరంగల్ లోని మడికొండలో జరిగాయి. రహస్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు జాతీయ జెండా ఎగుర వేయాలనేది సభల ఉద్దేశం. నిజాం రాష్ట్రంలో త్రివర్ణ పతాకావిష్కరణ అధికారికంగా నిషేధించ బడింది. జెండా ఎత్తడం అంటే దెబ్బలకు, జైలుశిక్షకు, మరణానికి వెరవ కుండా చేసే సాహసోపేత కార్య క్రమమే. వరంగల్ కోటలో  దేశభక్తి ప్రేరితులు అయిన యువకులు బత్తిని రామస్వామి గౌడ్, బత్తిని మొగిలయ్య గౌడ్, సంగరబోయిన కనకయ్య, సంగరబోయిన  మల్లయ్య, నరిమెట్ల రామస్వామి, వడ్లకొండ ముత్తయ్య, పోశాల కనుకయ్య, ఆరెల్లి బుచ్చయ్య తదితరులు జెండా వందన కార్య క్రమాలను కోట ప్రజల సమక్షంలో నిర్వహించే వారు. స్టేట్ కాంగ్రెస్, కార్యకర్తలందరికి రహస్యంగా నైనా జెండా ఎగుర వేయాలనే ఆదేశా లిచ్చింది. స్టేట్ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రతి ఆదివారం వరంగల్ లోని చైతన్యం కలిగిన యువకులు, కాంగ్రెస్ నాయకులు, ఆర్యసమాజ్ కార్యకర్తలు వరంగల్ కోటలో జెండా ఎగుర వేసే వారు. 11 ఆగస్టు 1946 ఆదివారం రోజు ఉదయం7.30 గంటలకు వరంగల్ తూర్పు కోటలో జెండా ఎగుర వేయడానికి వరంగల్, హన్మకొండ నుండి వచ్చి,  కాంగ్రెస్ నాయకులు యం.యస్. రాజలింగం, టి.హయగ్రీవాచారి, భూపతి కృష్ణమూర్తి, మదూరి రాజలింగం, బత్తిని సోదరులు కలిసి కార్య క్రమాన్ని నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు హయగ్రీవాచారి జెండాను ఎగురవేయగా, త్రివర్ణ పతాకం వందనం చేసి పిల్లలు పెద్ద లంతా జై కొట్టారు. అప్పుడే సుమారు రెండు వందల మంది రజాకార్లు, వారి అనుయాయులు మారణా యుధాలతో ఖాసీం షరీఫ్ అనే రజాకార్ నాయకుని అధ్వ ర్యంలో, జెండా ఎత్తిన నాయకు లను చంపడానికి నిజాం అనుకూల నినాదాలను చేస్తూ జెండా ఎత్తిన ప్రాంతానికి చేరుకున్నారు. ఎగిరిన జెండాను చూసి, కోపం కట్టలు తెంచుకున్న రజాకార్లు, జెండాను దించి తొక్కి, తగలబెట్టి, అంతా కలిసి బత్తిని రామస్వామి గౌడ్ ఇంటి వైపు అరుస్తూ, తిడుతూ వెళ్ళారు. జెండా ఎత్తిన ప్రధాన నాయకులైన హయగ్రీవ చారి, భూపతి కృష్ణమూర్తి, పంచాయతి హవల్దారు కె.సమ్మయ్య, వెంకట్రాం నర్సయ్య, యం.యస్.రాజలింగం వీరందరూ బత్తిని రామస్వామి ఇంట్లో కూడి, భవిష్యత్తు జెండా వందన కాంగ్రెస్ కార్యక్రమాల గురించి చర్చించు కుంటున్నారు. ఆ ఇంటి చుట్టూ మోహరించిన రజాకార్లు ఇంట్లోకి వెళ్ళి వాళ్లను చంపే ప్రయత్నం చేసారు. లోపల ఉన్న భూపతి కృష్ణమూర్తి కాంపౌం డ్ కు గొళ్లెం పెట్టగా, రజాకార్లు రాళ్ళతో ఇంట్లోని వాళ్ళ మీద దాడి చేశారు. తలుపులు బద్దలు కొట్టి, జెండా ఎత్తిన నాయకులందరిని చంపాలని చూసారు. జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్న మొగిలయ్య, అనంతరం తాళ్లెక్క డానికి తాటి వనానికి వెళ్లాడు. మొగిలయ్య భార్య లచ్చవ్వ 15 రోజుల బాలింత, పురిటి బిడ్డతో మంచంపై ఉంది. మొగిలయ్య భార్య లచ్చవ్వ, తల్లి చెన్నమ్మ ఈ దాడితో భీతిల్లి పోయారు. శని గారం పుల్లయ్య అనే ఆర్యసమాజ్ కార్యకర్త తాటి వనంలో ఉన్న మొగిలయ్యను కలిసి రజాకార్ల దాడి గురించి చెప్పాడు. దాడి గురించి విన్న మొగిలయ్య ఒక్క క్షణం నిశ్చేష్టుడై, మరుక్షణం తన ఇంటివైపు పరుగు తీసాడు. ఆ ఇంట్లో ఉన్న వాళ్లంతా వందల మంది రజాకార్ల చేతుల్లో చనిపోయే ట్టుగా ఉందని భావించి, తన ఇంటి వెనుక దర్వాజా నుండి రజాకార్ల కంటబడకుండ ఇంట్లోకి వెళ్ళి, మెరుపు వేగంతో ఇంటి సూరు లోని పదునైన కత్తిని తీసి, మెరుపులా రజాకార్ల మూకపై పడి యుద్ధం మొదలు పెట్టాడు. ఈ దాడికి నాయకత్వం వహించిన ఖాసీం షరీఫ్ తో సహా, రజాకార్లంతా చీమల పుట్ట చెదిరి నట్లుగా చెదిరి పోయారు. రజాకార్లు తిరిగి మొగిలయ్య పై మూకుమ్మడిగా రెండవ మారు దాడికి పాల్పడ్డారు. రెండవసారీ మొగిలయ్య వారిని  తరిమివేశాడు, కానీ మూడవసారి దాడిలో ఖాసీం షరీఫ్ బల్లెంతో మొగిలయ్య వైపు వస్తున్నప్పుడు, మొగిలయ్య తన శత్రువును నరకడానికి తన ఎత్తిన కత్తిని తన ఇంటి ముందు గల పందిరి గుంజల మధ్య చిక్కుకుంది. ఇదే అదనుగా భావించిన షరీఫ్ తన బల్లెంతో మొగిలయ్య గుండెల మీద పొడిచాడు. అలా రజాకార్ల మూకుమ్మడి దాడిలో మొగిలయ్య అమరుడైనాడు.మొగిలయ్యను చంపిన ఖాసీం షరీఫ్ ని అతని అనుయాయులు, తమ భుజాలపై మోస్తూ ఇప్పటి వరంగల్ చౌరస్తాకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. అప్పటి వరంగల్ తాలుకా దార్ (కలెక్టర్) అబ్దుల్ మొహిత్ మిల్ ఎదురేగి, హంతకు డైన ఖాసీం షరీఫ్ కు పూలమాల వేసి ఆలింగనం చేసుకున్నాడు. జెండా ఎత్తిన నాయకులకు ప్రాణభిక్ష పెట్టి, త్యాగనిరతి కి ప్రతిరూపంగా నిలిచి, 25 సంవత్సరాల వయస్సులోనే అమరుడైన నిష్కళంక దేశభక్తుడు బత్తిని మొగిలయ్య స్మృతి చిరస్మర ణీయంగా మిగిలి పోవాలని వరంగల్ నడిబొడ్డున గల జె.పి.ఎన్ రోడ్ లో 1954 లో మొగిలయ్య స్మారక భవనాన్ని ప్రజలు ఏర్పాటు చేసారు.

# హరికథా పితామహుడు ఆదిభట్ల

తెలుగువారి కళాసాహిత్య సంగీత చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని సృష్టించిన అపురూప కళారూపం హరికథ. కేవలం ఒక్క కళాకారుడు సంగీత, సాహిత్య, నృత్య, అభినయ కళాభినివేశంతో మృదంగం, వయోలిన్ వాద్య సహకారంతో శ్రోతలను ఆధ్యాత్మిక, కళాసాగరంలో ఓలలాడించే కళారూప సృష్టి హరికథ. సంగీతం, సాహిత్యం మరియు నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి 'హరికథా పితామహులుగా, కథావాగ్గేయకారులు'గా ప్రఖ్యాతిగాంచారు ఆదిభట్ల నారాయణదాసు. ఆయన ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. కవిత్వం, సంగీతం, నాట్యం అనే మూడు రంగాలలోనూ తనకున్న ప్రతిభను జోడించి నారాయణదాసు హరికథ అనే కళను అత్యున్నత శిఖరాలకు చేర్చారు. మూడింటి కలయికకూ భక్తి అనే భావం ప్రాణంగా హరికథలు రచన చేసి, తెలుగు నాటనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి ప్రజల మన్ననలను పొందిన కళాకారుడాయన. హరికథ' అనే పేరువింటే నారాయణదాసు, నారాయణదాసుగారు పేరువింటే 'హరికథ' తెలుగు రాష్ట్రములలో వెంటనే స్ఫురిస్తాయి. నారాయణదాసుగారు జగత్ప్రసిద్ధులైన హరికథ పితామహులు, కారణ జన్ములు, విద్వత్కవీంద్రులు, భక్తాగ్రణ్యులు. తాము జీవితంలో భక్తినీ, రక్తినీ, ముక్తినీ పుష్కలంగా పొంది తమను దర్శించిన వారికీ, విన్నవారికీ, శు శ్రూష ఒనర్చినవారికీ వాటిని ప్రసాదించిన మహానుభావులు. వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞులు. సంగీత, సాహిత్య, కవితా, నృత్య వాద్యములలో అసమాన ప్రజ్ఞాధురీణులు, కళాప్రపూర్ణులు, సర్వస్వతంత్రులు. శృంగారరస భరితులు, సరస్వతీ అంశ సంభవులు, గాన గంధర్వులు. హరికథారచనకు, ప్రచారానికి మార్గదర్శకులు. పంచముఖి, షణ్ముఖివంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానంచేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసులు. సహజ పాండిత్య మండితులై సంగీతము, సాహిత్యము, నాట్యము, పాత్రాభినయము, కవిత్వము, వేదాంతము, వ్యాకరణము, జ్యోతిష్యము, ఆయుర్వేదము ఆది విద్యలలోబీ సంస్కృతము, ఆంధ్రము, హిందీ, ఉర్దూ, పారసీకము, అరబ్బీ భాషలయందు అసమానమైన పాండిత్యమును సంపాదించారు. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మను పండితుల మెప్పు పొందారు. ఋగ్వేదాన్ని స్వర సహితంగా అచ్చ తెనుగు లోనికి అనువదించి వేదంలోని విజ్ఞానాన్నీ, మంత్రమహిమని తెలుగువారికి తెలియచేసారు. ఆంగ్లభాషనుండి వివిధ కవుల రచనలు కొన్ని కొన్నిటిని విశ్లేషించి షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టములను హృద్యముగా తెలుగులోకి అనువదించారు. ఆయన గాత్ర నిస్వనంలో మైకు, లౌడ్ స్పీకర్లు సహజంగానే అమరి ఉన్నాయంటారు. కంఠం ఎత్తిపాడితే అయిదువేల శ్రోతలకైనప్పటికీ అవలీలగా అందే గాత్ర సౌలభ్యం ఉండేదట.శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాసు 1864 ఆగష్టు 31న ఆంధ్రప్రదేశ్ లోని నాటి పార్వతీపుర సమీప అజ్జాడ అనే గ్రామంలో (ప్రస్తుతం విజయనగరం జిల్లా) వేంకటచయన, లక్ష్మీనరసమాంబలకు జన్మించారు. ఆయన అసలు పేరు సూర్య నారాయణ. హరికథకుడిగా ప్రసిద్ధి చెందాక ఆయన నారాయణ దాసుగా మార్చుకున్నారు. ఏకసంథాగ్రహిగా, చిరు ప్రాయంలోనే పద్యాలు, శ్లోకాలు విని కంఠస్థం చేసేవారు. కేవలం ఐదేళ్ళ వయసులో నే  భాగవతంలోని పద్యాలు ఎన్నో చెప్పేవారట.హరికథ అంటే ఏమిటో తెలియని కాలంలో తెలుగు రాష్ట్రములలో దాన్ని రుచి చూపడమేకాక పలువురికి ఉపదేశించిన మహోపాధ్యాయులు. కవిత్వం చెప్పే నైపుణ్యంకూడా ఉండేది. పోతన భాగవతము వలన ప్రభావితులై, ఎన్నో హరికథలను రచించారు. కథాకాలక్షేపము విలక్షణ మైనది. స్వవిరచిత కథతో,

కవిత్వము, పాటలతో పామరులను సైతం చమత్కారమగు మాటలతోను మెప్పించేవారట. మైసూరు మహారాజు దర్బారులో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పుపొంది సన్మానాలు అందుకొన్నారు. మహారాజు గాత్రాన్ని ఫోనో గ్రాముద్వారా రికార్డు చేయించుకొని తరచూ వినేవారట. విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవిలో 17 ఏళ్లు పని చేశారు. జానకీశపథము, రుక్మిణీ కళ్యాణము, గజేంద్ర మోక్షము, ప్రహ్లాదచరిత్ర, ధ్రువోపాఖ్యానము, మార్కండేయోపాఖ్యానము, భీష్మ చరిత్రము, సావిత్రీ చరిత్రము, యదార్థ రామాయణము మున్నగు హరికథలు, హరికథలు రచించారు. పెక్కు శతకములను (శ్రీరామచంద్రశతకము, కాశీ శతకము), కావ్యములను (ఉమర్ ఖయాం, బాటసారి), జగజ్జ్యోతి అనే వేదాంత గ్రంథమును, తారకమను శృంగార ప్రబంధమును, 'నవరసతరంగిణి' అను సంగీతశాస్త్ర గ్రంథమును రచించినారు. భారత కోకిల' సరోజినీదేవి నాయుడు, 'విశ్వకవి' రవీంద్రనాథ్ ఠాకూర్, సుప్రసిద్ధ గాయనీమణి జానకిబాయీ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న ప్రతిభాశాలి. ఆయన రచించిన 'జానకీ శపథం' (ఉత్తర రామచరిత్ర) హరికథ ఒక సంగీత కళాఖండం. అందులో ఆయన పూర్వాంగ, ఉత్తరాంగములకు చెందిన 35 రాగాలను తీసి, వాటిలో కీర్తనలు వ్రాసారు. ఆ కీర్తనలు గానం చెయ్యడం సామాన్య సంగీత కళాకారులకు కష్ట సాధ్యం. కలకత్తానుండి కన్యాకుమారి వరకు దాసు దేశ పర్యటనలు చేసేవారు.

చిన్న గ్రామాలు, పట్టణములు, సంస్థలు విద్వత్సభలలో, దేవాలయాలలో, రాజ దర్బారులలో, అంతఃపురాలలో దాసుగారు చేసిన హరికథా కార్యక్రమాలు వేలకువేలు ఉన్నాయి. సామాన్యులు మొదలుకొని ప్రతిభావంతులు, అష్టావధాన శతావధానులు చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి, కాశీ కృష్ణమాచార్యులు, జంధ్యాల పాపయ్యశాస్త్రి, సర్వేపెల్లి రాధాకృష్ణ (రాష్ట్రపతి)... ఒక్క రేమిటి అన్ని వర్గాల వారు వేలాద దాసుగారి హరికథా గానానికి, కవితాశక్తికి, సంగీత – లయల పాండిత్యానికి, ముగ్ధులై ఆనందిచేవారట. సుమారు ఆరున్నర దశాబ్దాల సంగీత, సాహిత్య, హరికథా కళా ప్రస్థానంలో ఆయన అందుకోని సన్మానం లేదేమో. రాజ సన్మానాలూ, పౌర సన్మానాలూ, బిరుదు ప్రదానాలూ, గజారోహణలు, సువర్ణ ఘంటాకంకణ ధారణలూ, గండపెండేర ధారణలూ ఇలా ఎన్నెన్నో గౌరవాలు ఆయనకు లభించాయి. దైవ సంకల్పమో, యాదృచ్ఛికమో గాని, త్యాగరాజు మరణించిన తిథి పుష్య బహుళ పంచమినాడే, 1945 జనవరి 2న, నారాయణ దాసు దేహాన్ని వదలి వెళ్లడం విశేషం.

# భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం భారతరత్న

## –భారతరత్న పురస్కారం స్థాపించబడింది ఈరోజే (జనవరి 2, 1954)



భారతరత్న పురస్కారం భారతదేశంలో పౌరులకు అందే అత్యుత్తమ పురస్కారం. ఇది జనవరి 2, 1954లో భారతదేశ మొదటి రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ చేత స్థాపించబడింది. ఈ పౌర పురస్కారం కళ, సాహిత్య, విజ్ఞాన, క్రీడా రంగాలలో అత్యుత్తమ కృషికి ప్రదానం చేస్తారు. ఇప్పటివరకు నలభై మందికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. వారిలో ఇద్దరు విదేశీయులు కూడా ఉన్నారు. ఈ పురస్కారం 1977 జూలై 13 నుండి 1980 జనవరి 26 వరకు జనతా పార్టీ పాలనలో కొద్దికాలం పాటు నిలిపివేయబడింది. ఒకే ఒక్కసారి 1992లో సుభాష్ చంద్రబోస్కు ఇవ్వబడిన పురస్కారం చట్టబద్ధ సాంకేతిక కారణాల వల్ల వెనుకకు తీసుకొనబడింది. ఎలాంటి జాతి, ఉద్యోగం,స్థాయి లేదా స్త్రీ పురుష వ్యత్యాసం లేకుండా ఈ పురస్కారం ఇవ్వబడుతుంది. ఈ పురస్కారగ్రహీతల జాబితాను ప్రధానమంత్రి రాష్ట్రపతికి సిఫారసు చేయవలసి ఉంటుంది.

భారతరత్న పొందిన పౌరులకు 7వ స్థాయి గౌరవం లభిస్తుంది (మొదటిది ఆరూ- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రాష్ట్ర గవర్నర్లు, మాజీ రాష్ట్రపతులు, ఉపప్రధాన మంత్రి, ముఖ్య న్యాయాధీశులు). కానీ ఈ గౌరవం వలన ఎలాంటి అధికారాలు లేదా పేరు ముందు ప్రత్యేక బిరుదులూ రావు.

ఈ పురస్కారం పొందిన విదేశీయుల జాబితాలో సరిహద్దు గాంధీగా పేరుపొందిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ (1987), నెల్సన్ మండేలా (1990) ఉన్నారు.

1954, జనవరి 2వ తేదీన రెండు పౌర పురస్కారాలను ప్రారంభిస్తున్నట్లు భారత రాష్ట్రపతి యొక్క కార్యదర్శి కార్యాలయం నుండి ఒక ప్రకటన జారీ అయ్యింది. వాటిలో మొదటిది అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న కాగా రెండవది దానికన్నా తక్కువ స్థాయి గల మూడంచెల పద్మవిభూషణ్ పురస్కారం. పద్మవిభూషణ్ పురస్కారం ప్రథమ, ద్వితీయ, తృతీయ వర్గాలుగా విభజించారు. 1955, జనవరి 15న పద్మవిభూషణ్ పురస్కారాన్ని పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అనే మూడు వేర్వేరు పురస్కారాలుగా పునర్వర్గీకరించారు.

భారతరత్న పురస్కారం కేవలం భారతీయులకే ప్రదానం చేయాలన్న నిబంధన ఏమీ లేదు. ఈ పురస్కారాన్ని భారత పౌరసత్వం స్వీకరించిన మదర్ థెరీసాకు 1980లో, మరో ఇద్దరు విదేశీయులు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్కు 1987లో, నెల్సన్ మండేలాకు 1990లో ప్రదానం చేశారు. ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్కు తన 40వ యేట ఈ పురస్కారం లభించింది. ఈ పురస్కారం లభించినవారిలో ఇతనే అతి పిన్నవయస్కుడు, మొట్టమొదటి క్రీడాకారుడు. సాధారణంగా భారతరత్న పురస్కార ప్రదాన సభ రాష్ట్రపతి భవన్, ఢిల్లీలో జరుగుతుంది. కానీ 1958, ఏప్రిల్ 18వ తేదీన బొంబాయిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ధొండో కేశవ కర్వేకు అతని 100వ జన్మదినం సందర్భంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. ఇతడు జీవించి ఉండగా ఈ పురస్కారం అందుకున్నవారిలో అతి పెద్ద వయస్కుడు. 2015 నాటికి ఈ పురస్కారాన్ని మొత్తం 45 మందికి అందజేయగా వారిలో 12 మందికి మరణానంతరం లభించింది.

చరిత్రలో ఈ పురస్కారం రెండుసార్లు రద్దు చేయబడింది. మొదటి సారి మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా గద్దెనెక్కిన తర్వాత 1977, జూలై 13వ తేదీన అన్ని పౌరపురస్కారాలను రద్దుచేశారు. తరువాత ఈ పురస్కారాలు 1980, జనవరి 25న ఇందిరాగాంధీ ప్రధాన మంత్రి అయిన తర్వాత పునురుద్ధరించబడ్డాయి. 1992లో ఈ పురస్కారాల "రాజ్యాంగ సాధికారత"ను సవాలు చేస్తూ కేరళ, మధ్యప్రదేశ్ హైకోర్టులలో రెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు కావడంతో ఈ పురస్కారాలను రెండవసారి రద్దు చేశారు. ఈ వ్యాజ్యాలకు ముగింపు పలుకుతూ 1995 డిసెంబరులో సుప్రీం కోర్టు ఈ పురస్కారాలను మళ్ళీ పునరుద్ధరించింది. ఇప్పటివరకు 54 మందికి భారతరత్న అవార్డు ప్రధానం చేశారు.

# రైల్వే ప్రయాణ వేళల్లో మార్పులు

సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని పలు రైళ్ల ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి . ఈ మేరకు ట్రైన్ టైమింగ్స్, నెంబర్ల మార్పుపై సౌత్ సెంట్రల్ రైల్వే ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పులు జనవరి 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. రైల్వే సర్వీసులను మరింత మెరుగుపరిచేందుకు, ప్రయాణికులకు బెస్ట్ సర్వీసెస్ అందించేందుకు ఈ మార్పులు చేసినట్లు పేర్కొంది.

దాదాపు 94 రైళ్ల టైమింగ్సస్ లో మార్పులు చేసింది. ఇందులో విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లాల్సిన రత్నాచల్ ఎక్స్ప్రెస్ సైతం ఉంది. విజయవాడ స్టేషన్లో ఇక నుంచి 15 నిమిషాలు ముందుగానే రత్నాచల్ ఎక్స్ప్రెస్ బయలుదేరుతుంది. పాత షెడ్యూల్ ప్రకారం విజయవాడ రైల్వే స్టేషన్లో ఉదయం 6.15 గంటలకు బయలుదేరాల్సిన ట్రైన్, మార్చిన షెడ్యూల్ ప్రకారం ఉదయం 6 గంటలకే బయలుదేరనుంది. నిత్యం విజయవాడ నుంచి విశాఖ వెళ్లే ప్రయాణికులు భారీ సంఖ్యలో రత్నాచల్ ట్రైన్లో ప్రయాణిస్తుంటారు. ఈ మార్పులను ప్రయాణికులు గమనించాలంటూ దక్షిణ మధ్య రైల్వే సూచించింది. అదే విధంగా మరిన్ని ట్రైన్లలో కూడా మార్పులు చోటుచేసుకున్నాయి.

# విశాఖ జైలు లో సెల్ ఫోన్ల లభ్యం నూ విచారణ ముమ్మరం

విశాఖపట్నం విశాఖ సెంట్రల్ జైలులో సెల్ఫోన్ల కలకలం  తెలిసిందే.  ఘటనపై పోలీసులు విచారణ ముమ్మరం చేసారు.  సీపీ శంఖబ్రాత బాగ్చీ స్వయంగా దర్యాప్తును పర్యవేక్షిస్తున్నారు. జైలు లో లభించిన రెండు ఫోన్లను అరిలోవ పీఎస్లో స్వయంగా అయన పరిశీలించారు. మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కుటుంబాన్ని కిడ్నాప్ చేసిన రౌడీషీటర్ ఉన్న పెన్నా బ్యారక్ సమీపంలోని పూలకుండీ కింద 2 సెల్ఫోన్లను పోలీసులు గుర్తించారు.  నిందితులు పూలకుండీ కింద గొయ్యి తీసి రెండు సెల్ఫోన్లు, సిమ్లు, బ్యాటరీలు దాచి ఉంచారు

# మంత్రులపై అసహనం

విజయవాడ, జనవరి 1,ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గంలో కొందరు మంత్రులు వివాదానికి అడ్రస్ గా మారుతున్నారు. ఇది పార్టీ అధినాయకత్వానికి తలనొప్పిగా తయారైంది. కూటమిలో ఎమ్మెల్యేలంటే 164 మంది వరకూ ఉన్నారు. వారందరినీ కట్టడి చేయడం కష్టమే. కానీ మంత్రులు ఉండేది తక్కువ సంఖ్యే కాబట్టి వారిని కట్టడి చేయకుంటే రాజకీయంగా ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియాలోనే ఎక్కువ కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో తరచూ మంత్రులు వివాదానికి తెరలేపుతుండటంతో ఏం చేయాలో పాలుపోవడం లేదు. వివాదానికి కారణమయిన మంత్రులందరూ కొత్త వారే కావడం, అందులోనూ మొదటి సారి గెలుపొందని వారే కావడంతో తొలి తప్పిదంగా భావించి చంద్రబాబు కూడా వదిలేస్తున్నారు నేతలకు దౌటు సామాజికవర్గానికి చెందిన... మంత్రి వాసంశెట్టి సుభాష్ వివాదం కూడా పార్టీకి తలనొప్పిగా మారింది. తన సామాజికవర్గానికి చెందిన పోలీసు ఉన్నతాధికారులను నియమించుకోవడం కూడా వివాదంగా మారింది. ఆ పోలీసు అధికారి కూడా సామాజికవర్గం సమావేశంలో చేసిన వ్యాఖ్యలు పార్టీని డ్యామేజీ చేశాయి. దీంతో పాటు సొంత పార్టీ నేతలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ వారికి అండగా ఉండటం కూడా వివాదంగా మారింది. దీంతో పాటు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలను సక్రమంగా చేయకపోవడంతో చంద్రబాబు క్లాస్ పీకారు. అదే సమయంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని ఎమ్మెల్యేలు కూడా చంద్రబాబుకు అనేక మార్లు ఫిర్యాదు చేశారు. దీంతో చంద్రబాబు ఇచ్చిన వార్నింగ్ తో కొంత దిగి వచ్చారు. ఇప్పుడు కొంత దారిలో వాసంశెట్టి సుభాష్ పడినట్లు కనిపిస్తుంది. రాయచోటికి చెందిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబం కూడా వివాదంలోకి మారిపోయింది. పోలీసుల అధికారికి మంత్రిగారి భార్య వార్నింగ్ ఇచ్చిన ఘటన కూడా వివాదంగా మారింది. రవాణా శాఖ మంత్రిగా కూడా పెద్దగా పనిచేయలేకపోతున్నారన్న విమర్శలున్నాయి. కడప జిల్లాలో ఇంత మంది ఉన్న నేతలున్నా తొలిసారి గెలిచిన వారికి ఇచ్చిన ప్రయారిటీ సీనియర్ నేతలకు ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉన్నారు. దీంతో పాటు పనితీరు కూడా సరిగా లేదన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. కేవలం రాయచోటి లో గడికోట శ్రీకాంత్ రెడ్డిని ఓడించారన్నఏకైక కారణంతోనే ఆయనకు మంత్రి పదవి లభించిందన్నది వాస్తవమని ఆ ప్రాంతనేతలే అంటున్నారు. పవన్‌కి షేక్ హ్యాండిచ్చిన బొత్స? వైసీపీకి కూడా హ్యాండ్ ఇస్తున్నారంటూ జోరుగా ప్రచారం సాగింది. జనసేనలోకి మరికొన్ని రోజుల్లోనే బొత్స జంప్ అవుతున్నారు? అందుకే కనపడగానే కనిసిపోయారంటూ ప్రచారం పీక్స్‌కి చేరింది. ఈ మధ్య మంత్రి పార్థసారధి, మాజీ మంత్రి జోగి రమేష్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొనడం ఏపీలో రచ్చ లేపింది.

ఇద్దరూ కలిసి గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో పాల్గొనడంపై ఇటు వైసీపీ?అటు కూటమి ప్రభుత్వంలోనూ పెద్ద చర్చకు దారి తీసింది. ప్రభుత్వ కార్యక్రమంలో జోగి రమేష్ ఎలా పాల్గొంటారంటూ ప్రభుత్వ పెద్దలు పార్థసారధిపై ఆగ్రహం వ్యక్తం చేస్తే? ఇటు వైసీపీ నుంచి జంప్ అవుతున్నారన్న ప్రచారంపై జోగి రమేష్‌ను అధిష్టానం అడిగినట్లు తెలుస్తోంది. ఇక పై రెండు ఇష్యూస్ సోషల్ మీడియా ప్రచారమైతే? జోగి-పార్థసారధి ఎపిసోడ్‌పై నేతలే విమర్శలు గుప్పిస్తూ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే జోగి రమేష్ కార్యక్రమానికి వచ్చేంతవరకు తనకు తెలియదని.. ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన్ను చూసి షాక్ అయ్యానంటూ టీడీపీ అధిష్టానానికి పార్థసారధి క్లారిటీ ఇచ్చారు.మొత్తంగా? అధికార, విపక్ష నేతలు పొరపాటున కలిసినా? మర్యాదపూర్వకంగా చేయి కలిపినా నెగిటివ్ ప్రచారం ఓరేంజ్‌లో నడుస్తోంది పవన్ కళ్యాణ్, బొత్స సత్యనారాయణ భేటీ అయ్యారన్న ప్రచారం లాంటిదే ఇప్పుడు జరిగింది. నేను పార్టీ కార్యక్రమాలకు ఎందుకు దూరంగా ఉన్నానో కార్యకర్తలకు తెలుసు. నా కొడుకు ఆరోగ్యం బోగోలేదని హాస్పిటల్ లో చికిత్స చేపిస్తున్నాను. దాదాపు నెల 15 రోజులు ఆసుపత్రి పనుల్లో బిజీగా ఉన్నాను.

కానీ ప్రతిదీ భూతద్దంలో పెట్టి చూడటం సరికాదు అని హితవు పలికారు.తాజాగా విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కూడా వివాదానికి కేంద్రంగా మారారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కు పాదాభివందనం చేశారన్నది ఇప్పుడు తెలుగుదేశం పార్టీకి తలనొప్పిగా మారింది. కొండపల్లి శ్రీనివాస్ పై సొంత సోషల్ మీడియాలోనే విమర్శలు వినిపిస్తున్నాయి. కానీ తాను బొత్సకు పాదాభివందనం చేయలేదని కొండపల్లి శ్రీనివాస్ చెబుతున్నారు. అదేసమయంలో ఇటీవల మంత్రి పార్థసారధి మాజీ మంత్రి జోగి రమేష్ తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న సంఘటన కూడా పార్టీని ఇబ్బందులకు గురిచేసింది. అయితే ఆయన తెలియకుండా పోయారన్న వివరణ ఇచ్చుకున్నారు.

ఇలా తొలి మంత్రివర్గంలోనే చంద్రబాబుకు గతంలోఎన్నడూ లేనివిధంగా తొలిసారి ఇబ్బందులుగా తయారయ్యారు.

# తమ్మినేని ఫ్యాన్ వదిలి... గ్లాసు పట్టుకుంటారా...



శ్రీకాకుళం, జనవరి 1,సిక్కోలు జిల్లా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో తమ్మినేని టచ్‌లోకి వెళ్లారం జరిగింది. అందుకే ఆయన గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు సైతం దూరంగా ఉంటున్నారని వైసీపీ శ్రేణులు భావించాయి. ఈ క్రమంలో ఏపీ అసెంబ్లీ మాజీ స్పీకర్, సీనియర్ నేత తమ్మినేని సీతారాం ఇంటికి శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లడం ఆసక్తికరంగా మారింది. అసలే ఒక్కో కీలక నేత పార్టీని వీడుతుండటం అధినేత జగన్‌ను ఆందోళనకు గురిచేస్తోంది.ఆమదాలవలస నియోజకవర్గ ఇంఛార్జ్ మార్పు అనంతరం తమ్మినేని సీతారాం అజ్ఞాతంలోకి వెళ్లారని.. పార్టీ మీద అలిగారని జిల్లాలో ప్రచారం జరుగుతోంది. పవన్ కళ్యాణ్‌తో టచ్‌లో ఉన్నారని.. త్వరలో ఆయన పార్టీ సైతం మారతారని ఊహాగానాలు ప్రచారం అవుతున్న క్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ భేటీ జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది. తమ్మినేని ఇంటికి బొత్స సత్యనారాయణ వస్తున్నారని తెలియడంతో ఆముదాలవలస ప్రస్తుత ఇంఛార్జ్ చింతాడ రవికుమార్ కూడా మాజీ స్పీకర్ నివాసానికి వెళ్లి కలిశారు.ఆమదాలవలసలోని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇంటికి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెళ్లి పరామర్శించారు. తమ్మినేని కుమారుడుకి ఇటీవల మేజర్ సర్జరీ కావడంతో బొత్స, నియోజకవర్గ ఇంఛార్జ్, వైసీపీ నేతలు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. దాదాపు అరగంటకు పైగా తమ్మినేనితో ఎమ్మెల్సీ బొత్స, పార్టీ ఇంఛార్జ్ చర్చించారు. నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై సైతం వారు చర్చించినట్లు సమాచారం.బొత్స సత్యనారాయణ, నియోజకవర్గ నేతలు తనతో భేటీ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కీలక వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికార, విపక్ష నేతల మధ్య కలయిక వేరే లెవల్ పొలిటికల్ సిన్మా చూపిస్తోంది. అనుకోకుండా ఎక్కడైనా కలిసినా, కలిసి చెయ్యి కలిపినా, ఆత్మీయ ఆలింగం చేసుకున్నా? నెక్ట్స్ డే వేరే లెవల్ పబ్లిసిటీ జరుగుతోంది. పార్టీ జంప్ లేదంటే పర్సనల్ బెనిఫిట్స్ కోసం కలిశారంటూ ప్రచారం హోరెత్తుతోంది. సోషల్ మీడియాలో అయితే మూడు పోస్టులు ఆరు లైకులు అన్నట్లుగా పండగ వాతావరణం కనిపిస్తోంది. ఇక ట్రోలర్స్‌కు ఫుల్ మీల్స్ అన్నట్లే.ఇంకిప్పుడు నమస్తే పెడితే కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం లేటెస్ట్‌గా ట్రెండ్ అవుతోంది. యస్? మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కనిపించగానే లేచి కాళ్లు పట్టుకున్నారన్న ప్రచారం జోరుగా నడుస్తోంది. రెండ్రోజులుగా ఏపీ పాలిటిక్స్‌లో ఇదే హాట్‌టాపిక్‌గా మారింది. మంత్రి కొండపల్లి స్పందించాల్సిన అవసరం కూడా ఏర్పడింది. అయితే అదంతా తప్పుడు ప్రచారం అంటున్నారు కొండపల్లి శ్రీనివాస్. సంస్కారంతో నమస్కారం పెట్టానంటున్నారు. కొత్త నాయకత్వాన్ని బలహీనపరిచేందుకే దుష్ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారాయన.ఇటు బొత్స సత్యనారాయణ కూడా ఇష్యూపై రియాక్టయ్యారు. కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని? కొండలపల్లి శ్రీనివాస్‌ను బలి చేస్తున్నారన్నారు. ఇక ఆ మధ్య పవన్- బొత్స పలకరింపులపైనా ఇలాంటి వ్యవహారమే నడిచింది. అసెంబ్లీ ప్రాంగణంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఒకరికొకరు ఎదురుపడ్డారు. ఒకరుకొకరు ఎదురెళ్లి షేక్ హ్యాండ్ ఇచ్చుకుని? ఆలింగనం చేసుకున్నారు. ఇద్దరూ చిరునవ్వులు చిందిస్తూ నమస్కారం పెట్టుకుని వెళ్లిపోయారు. ఇక ఆ సీన్ బయటకొచ్చిందో లేదో? ఫుల్ ట్రెండ్ అయ్యింది.తమ్మినేనిని పరామర్శించిన అనంతరం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇటీవల సర్జరీ కావడంతో తమ్మినేని నానిని చూసేందుకు వచ్చాం. దేవుడి దయవల్ల అతడు బాగున్నాడు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నా కాళ్లు మొక్కాడన్న వార్తలపై మాట్లాడను. ఆ వదంతులు ఎవరు పుట్టించారో, ఎవరైతే తేల్చుకోవాలో వారే దానిపై సమాధానం చెప్పుకుంటారు. నాకు సంబంధం లేని విషయం. అతనిపై ఎవరికి కోపం ఉందో, ఎందుకు అలా చేస్తున్నారో అర్థం కావడం లేదు.

# శ్రీతేజ్ పరామర్శివంచిన మంత్రి సీతక్క

హైదరాబాద్ సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో కిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను మంత్రి సీతక్క పరామర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ తో కలిసి కిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. శ్రీతేజ్ కి చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని చూసి భావోద్వేగానికి లోనైనారు. శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పాఉరు.

మంత్రి మాట్లాడుతూ సినిమా రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణించడం అత్యంత దురదృష్టకరం. బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడింది వెంటిలేటర్ చికిత్స నుంచి శ్రీతేజ్ బయటకి వచ్చాడు. శ్రీతేజ్ కుటుంబానికి మా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి శ్రీతేజ్ కు అందుతున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నాం. శ్రీతేజ్ త్వరగా కోలుకుని బయటికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు.

# మదనపల్లె ఫైల్స్ దగ్ధం కేసులో తొలి అరెస్ట్,

తిరుపతి, జనవరి 1, చిన్నపాటి ప్రమాదం అనుకున్న స్థాయి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాష్ట్ర పోలీస్ యంత్రాంగం కదలాల్సి వచ్చింది. అప్పటివరకు ప్రమాదం అనుకున్న వారే ఇది ప్రమాదం కాదు కుట్ర కోణం అనేది తెరమీదకు వచ్చింది. ఆరు నెలల పాటు సాగిన విచారణ లో తొలి అరెస్ట్ నమోదైంది. ఇంకా ఎంత మంది పై చర్యలు ఉంటాయో అనేది ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.అది మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం.. రాష్ట్ర మొత్తం కూటమి ప్రభుత్వం భారీ విజయం తో సంబరాలు చేసుకుని ఎప్పుడు ఎప్పుడు తమ నాయకులు అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తారని ఎదురుచూస్తున్న రోజు. అదే జూలై 21వ తేదీ 2024.. సరిగ్గా అదే రోజు వేకువజామున అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. కార్యాలయంలోని ఫైల్స్ ఉండే గదిలో మంటలు చెలరేగి భూములకు సంబంధించిన పలు రికార్డులు అగ్గి కి ఆహుతి అయ్యాయి. ఇదంతా ప్రమాదం అనుకున్నారు. అదే కోణంలో చూశారరు.ఏపీ అసెంబ్లీలో సభ్యుల ప్రమాణ స్వీకారం జరుగుతుండగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే ఆయన అందులో ఏదో కుట్ర కోణం దాగి ఉందని గ్రహించి వెంటనే రాష్ట్ర డీజీపీని, సీఐడీ చీఫ్ ను హెలికాప్టర్ ద్వారా మదనపల్లెకి పంపారు. అంతే రాష్ట్రం మొత్తం అసెంబ్లీ టూ మదనపల్లె వైపు చూసింది. పోలీస్ శాఖ లోని పలు విభాగాలు వివిధ కోణాల్లో విచారణ చేసి ఇది ప్రమాదం కాదు... కుట్ర కోణం గా భావిస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు.ప్రమాదం జరిగింది సోమవారం వేకువజామున. ఆదివారం కార్యాలయం సెలవు ఉంటుంది. అయిన కూడా అక్కడీపని చేసే సీనియర్ అసిస్టెంట గౌతమ్ తేజ ఆదివారం రాత్రి వరకు కార్యాలయంలో ఉన్నట్లు గుర్తించారు. ఘటన జరిగిన వారం ముందు నుంచి సీసీ కెమెరాలు కూడా పని చేయలేదు. దీంతో మొత్తం 9 కేసులు నమోదు చేసిన విచారణ ప్రారంభించారు. ఆగస్టు 6న సీఐడీ అధికారులకు కేసు ను అప్పగించారు. సీఐడీ చేతికి ఫైల్స్ చేరినప్పటి నుంచి కేసు విచారణ వేగం పెంచుకుందాం. సుమారు ఆరు నెలల పాటు సాగిన విచారణ లో ఇందులో కీలకంగా ఉన్న వ్యక్తులను అనుమానితులు గా చేర్చారు.గత ప్రభుత్వ హయాంలో స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారుల సహకారంతో వేల ఎకరాలు వైసీపీ నాయకులు, వారి బంధువుల పేరుతో మార్చారని అధికార కూటమి పార్టీ ఆరోపణలు చేసింది. అదే నిజం అనేలా పుంగనూరు పరిధిలోని అటవీ శాఖ భూమిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల పేరు పైకి మార్పు చేసినట్లు ప్రకటించారు. ఇలాంటి అనేక ఎకరాల విలువైన భూములను ఆక్రమించి అది బయట పడుతుందనే ఈ మదనపల్లె ఫైల్స్ ప్రమాదం జరిగిందనేది పోలీసులు కేసు నమోదు చేసిన వాటిలోని వెనుక కథ.ఈ కేసులో ప్రదానంగా ఉన్న వారిని ఇప్పటికే పలు దఫాలు విచారణ చేశారు. కొందరి ఇళ్ళల్లో సోదాలు చేసి కీలక దస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అధికారులు, స్థానిక నాయకులు, మీడియా సంస్థలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఈ కేసులో కీలక మైన వ్యక్తి సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ తేజ. ఈ కేసుకు సంబంధించి అతనిని బంగారుపాళ్యెంలో సీఐడీ అధికారులు అరెస్టు చేసి చిత్తూరు కోర్టు లో హాజరుపరిచారు. దీంతో కేసు ఓ కొలిక్కి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి నెక్స్ట్ ఎవరి పై చర్యలు ఉంటాయి.. ఎవరిని అరెస్టు చేయనున్నారు.. మరెంత మంది ఇందులో ఉన్నారనే విషయాలపై చర్చ నడుస్తోంది.

# ఆర్టీసీ ఎఫెక్ట్ నెలకు 200 కోట్ల భారం



నెల్లూరు, జనవరి 1,ఎన్నికల మేనిఫెస్టోలో మరో హామీ అమలు దిశగా కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో మహిళలకు మరో గుడ్ న్యూస్ అందించనుంది. రాష్ట్రంలో ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే దిశగా చర్యలు ముమ్మరం చేసింది. ఈ మేరకు పలువురు ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు కీలక చర్చలు జరిపారు..ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం అమల్లో ఉన్న కర్ణాటక, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల్లో అధ్యయనం చేస్తామని అధికారులు తెలిపారు. పూర్తి నివేదికను వీలైనంత త్వరగా అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉగాది నాటికి పథకం అమల్లోకి తెచ్చేలా పనులు వేగవంతం చేయాలని నిర్ధేశించారు. కాగా, ఇటీవలే ఈ పథకం అమలుపై ప్రభుత్వం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసింది. రవాణా శాఖ మంత్రి ఎం.రామ్‌ప్రసాద్‌రెడ్డి సారథ్యంలో ఏర్పాటు చేసిన కమిటీలో కన్వీనర్‌గా రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, సభ్యులుగా మంత్రులు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి ఉన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే భారీగా ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రోజుకు సగటున 10 లక్షల మంది వరకూ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పుడున్న వాటికి అదనంగా 2 వేల బస్సులతో పాటు.. 11,500 మంది సిబ్బందిని నియమించాలని చెబుతున్నారు. ఎంత రాబడి తగ్గుతుంది.?, ప్రభుత్వానికి ఎంత మేర భారమవుతుంది.?, ఏయే బస్సులకు డిమాండ్ పెరుగుతుందనే వివరాలతో ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి అందజేశారు. ప్రస్తుతం ఆర్టీసీలో నిత్యం 44 లక్షల మంది ప్రయాణం సాగిస్తుండగా.. ఇందులో పాస్ హోల్డర్లు కాకుండా రోజుకు 27 లక్షల మంది టికెట్లు కొనుగోలు చేస్తారు.ఈ పథకం అమలు చేస్తే ప్రస్తుతం బస్సుల్లో 68 - 69 శాతంగా ఉన్న ఆక్యుపెన్సీ రేషియో.. 95 శాతానికి చేరుతుందని అధికారులు అంచనా వేశారు. తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే అక్కడి ఓఆర్ 95 శాతానికి చేరింది. మొత్తం 5 రకాల సర్వీసులు కలిపి అదనంగా 2 వేల బస్సులు కావాలని అధికారులు లెక్కలు తేల్చారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా పథకం అమలు కావాలంటే 5 వేల మంది డ్రైవర్లు, మరో 5 వేల మంది కండక్టర్లు, 1,500 మంది మెకానిక్‌లు ఇతర సిబ్బంది కలిపి మొత్తం 11,500 మంది ఉద్యోగులు అవసరమని అంచనా వేస్తున్నారు.ప్రస్తుతం ఆర్టీసీకి టికెట్ల ద్వారా రోజు వారీ రాబడి రూ.16 - 17 కోట్లు ఉంటోంది. ఇందులో మహిళా ప్రయాణికుల ద్వారా రూ.6 - 7 కోట్లు వస్తోంది. ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తే నెలకు సగటున రూ.200 కోట్ల రాబడిని సంస్థ కోల్పోతుంది. కాగా, ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం నెలకు రూ.300 కోట్ల వరకూ జీతాలు చెల్లిస్తోంది.

## తగ్గనున్న భూముల ధరలు

విజయనగరం, జనవరి 1,ఆంధ్రప్రదేశ్‌లో భూముల విలువ పెరగనున్నాయి. ఫిబ్రవరి 1 నుంచి ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతానికి ఏ ఏ ప్రాంతాల్లో ఎంత పెంచాలనే విషయం ప్రస్తుతానికి ప్రభుత్వం సస్పెన్స్‌లో ఉంచింది. ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి, రాబోయే ప్రాజెక్టురేట్లను దృష్టిలో పెట్టుకొని రేట్లు పెంచనున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని పెంచాల్సిన ధరలపై ప్రభుత్వం నివేదిక కోరింది. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సమీక్ష నిర్వహించారు. రాష్ట్రానికి రెవెన్యూ అవసరమని అందుకే ప్రజలపై పెద్దగా భారం వేయకుండా ఫీజుబులిటీ ఉన్న ప్రాంతాల్లోనే భూములు రేటు పెంచబోతున్నట్టు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం విధానాలతో రాష్ట్ర ఖజానా పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. దాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్ర రెవెన్యూ పెంచేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. ఇబ్బంది లేకుండా శాస్త్రియా పద్దతిలోనే భూముల విలువల పెంచబోతున్నట్టు మంత్రి అనగాని వెల్లడించారు. అభివృద్ధి కారిడార్లు, ఇతర ప్రాజెక్టులు ఉన్న ప్రాంతంలోనే రేట్లు పెంచేందుకు మొగ్గు చూపామన్నారు. గతంలో రిజిస్ట్రేష్ రేట్లు పెంచినప్పటికీ అది శాస్త్రియంగా జరగలేదని కొన్ని ప్రాంతాల్లో భూమి రేటు కంటే రిజిస్ట్రేషన్ రేటు ఎక్కువగా ఉందని తెలిపారు. అన్నింటినీ సరి చేసి న్యాయబద్ధంగా వాల్యూ పెంచుతామన్నారు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువ తగ్గే ఛాన్సు కూడా ఉందన్నారు. పెరిగిన చోట 15 నుంచి 20 శాతం మాత్రమే పెంచుతామన్నారు మంత్రి ప్రస్తుతం ఉన్న భూముల క్లాసిఫికేషన్లను మారుస్తున్నారని టాక్ నడుస్తోంది. ఏరియాను బట్టి భూమికి విలువ కట్టనున్నారు. కొొత్తగా లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకురానున్నారని తెలుస్తోంది. ఇప్పటి వరకు మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమిగా.. జాతీయ రహదారులకు ఆనుకుని ఉన్నవి..వాటివెనుక ఉున్నవి అంటు విభజించి చెప్పేవాళ్లు. ఇప్పుడు ఈ గ్రేడింగ్‌లో రెండు రకాలు వస్తాయని అంటున్నారు.

## తూర్పుగోదావరిలో రేవ్ పార్టీల కలకలం

రాజమండ్రి, జనవరి 1, )రేవ్ పార్టీపై సమాచారం అందడంతో.. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులు ఒక్కసారిగా మెరుపు దాడి చేశారు. ఆ సమయంలో పురుషులు మద్యం సేవిస్తుండగా, మహిళలు నృత్యం చేస్తూ కనిపించారు. వెంటనే ఆ వేడుకను నిలిపివేసి, అందులో పాల్గొన్న 19 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కళ్యాణ మండపం నిర్వాకులు సత్తి బామిరెడ్డి, సత్తి రామిరెడ్డి, గుంటూరుకు చెందిన ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ రంగేటి గోపాలకృష్ణ, కాకినాడకు చెందిన ముగ్గురు, రాజమండ్రికి చెందిన మరో ఇద్దరు మహిళలతో సహా నిందితులు ఉన్నారు. వీరి వద్ద మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను స్పెషల్ హోమ్‌కు తరలించారు. ఇందులో అందరూ డీలర్లే ఉన్నారని, రాజకీయ నేతలు, ఇతర ప్రముఖులు ఎవ్వరూ లేరని సీఐ వై.సత్య కిషోర్ తెలిపారు. ఈ ఘటనలో ఎటువంటి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఏమీ దొరకలేదని వెల్లడించారు. వ్యాపారాన్ని పెంచుకోవడానికే యువతులను ఎర వేస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరుకు చెందిన ఆర్. గోపాలకృష్ణ.. ఉమ్మడి గోదావరి జిల్లాలకు ఫర్టిలైజర్స్ సేల్స్ ఎగ్జక్యూటివ్‌గా పని చేస్తున్నారు. ఆయన తన వ్యాపారాన్ని విస్తరింప చేసేందుకు.. డీలర్లను దగ్గర చేసుకుని న్యూ ఇయర్ సందర్భంగా ఈ పార్టీ పెట్టారు. డీలర్లను తీసుకొొచ్చి, ఒక యువతి, నలుగురు మహిళలను రప్పించి పార్టీ ఇచ్చారు. మద్యం తాగుతూ చిందులు తొక్కారు. పోలీసులు దాడి చేయడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది. ఈ ఘటనపై స్పందించిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్.. అది రేవ్ పార్టీ కాదని అన్నారు. రేవ్ పార్టీ సంస్కృతి ఇంకా రాజమండి దరిచేరలేదని అన్నారు. ఆ ఘటన ఒక ప్రైవేట్ సంస్థకు సంబంధించినదని స్పష్టం చేశారు. మహిళలతో నృత్యాలు చేయిస్తున్నారని వచ్చిన సమాచారం దాడి చేసినట్లు తెలిపారు. అశ్లీల నృత్యాలు ఏర్పాటు చేసినందుకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.రాజమండ్రి జేఎన్ రోడ్‌లో హ్యాపీ స్ట్రీట్ దగ్గరిలో ఓ స్పా సెంటర్ ఉంది. దాంట్లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారంతో పోలీసులు దాడి చేశారు. ఆదివారం అర్థరాత్రి ప్రకాష్ నగర్ సీఐ బాజీలాల్ తనిఖీ చేశారు. అక్కడ వ్యభిచారం జరుగుతున్నట్లు గుర్తించారు. స్పా నిర్వాహకులు, ఇద్దరు విటులను ఆరుగురు బాధిత యువతులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకున్నట్లు సెంట్రల్ జోన్ డీఎస్పీ రమేష్ బాబు తెలిపారు. గుంటూరుకు చెందిన అంకెం వీరస్వామి స్పా సెంటర్ నడుపుతున్నారు. ఆయనపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఏపీకి పెట్టుబడుల వెల్లువ

విజయవాడ, జనవరి 1, ఏపీకి భారీగా పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రంలో 2 లక్షల 63వేల 411 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. సచివాలయంలో జరిగిన ఎస్ఐ పీబీ సమావేశంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు సంస్థలు దరఖాస్తు చేసుకున్నాయిఇక దరఖాస్తు చేసుకున్న ప్రాజెక్టుల్లో 9 కీలక ప్రాజెక్టుల స్థాపనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోద ముద్ర వేశారు. ఈ 9 ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. అంటే దాదాపు 2 లక్షల 63వేల 411కు పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. ఇందులో ప్రధానంగా నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్.. 6 వేల ఎకరాల విస్తీర్ణంలో 96వేల 862 కోట్ల పెట్టుబడితో భారీ రిఫైనరీ ప్లాంట్ ను ఏర్పాటు చేయబోతోంది. దీని ద్వారా 2వేల 400 మంది ఉపాధి లభించబోతోంది. అలాగే విశాఖ మిలీనియం టవర్స్ లో 80 కోట్ల రూపాయల పెట్టుబడితో కార్యాలయం ఏర్పాటు చేసేందుకు టీసీఎస్ ముందుకొచ్చింది. దీనికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి ఆమోద ముద్ర వేశారు. దీని ద్వారా దాదాపు 2వేల మంది ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. పెట్టుబడిదారులంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని చెప్పొచ్చు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డ్ మీటింగ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన రాయితీలు ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పాలసీ దేశాన్ని కూడా ఆకర్షిస్తోందని చెప్పొచ్చు. ముఖ్యంగా చూసుకుంటే కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీపీసీఎల్.. ఏపీలో భారీ ఎత్తున రిఫైనరీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. రామాయపట్నం పోర్టు దగ్గర వారికి 6వేల ఎకరాల ల్యాండ్ ఇవ్వడానికి ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గుజరాత్ తర్వాత రెండో అతి పెద్ద రిఫైనరీ ఏపీలో ఏర్పాటు కానుందని చెప్పొచ్చు. టాటా. రిలయన్స్ లాంటి దిగ్గజ సంస్థలు క్లీన్ ఎనర్జీలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నాయి. దీని ద్వారా లక్షలాది మంది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నిన్న ఇండస్ట్రియల్ ప్రమోషన్ బోర్డు తీసుకున్న నిర్ణయాలతో దాదాపు 2 లక్షల 84వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభించొచ్చు. ఎప్పటిలోగా ప్రాజెక్టులు పూర్తి చేస్తారు అనే వివరాలు కూడా తీసుకున్నారు.

× ఏపీకి పెట్టుబడుల వెల్లువ
× 9 ప్రాజెక్టుల ద్వారా లక్ష 82వేల 162 కోట్ల రూపాయల పెట్టుబడులు
× 2లక్షల 63వేల 411 మంది ఉద్యోగ అవకాశాలు
× నెల్లూరు జిల్లా రామాయపట్నంలో బీపీసీఎల్ రిఫైనరీ ప్లాంట్
× 6వేల ఎకరాల విస్తీర్ణంలో రూ.96వేల 862 కోట్లతో 5 బ్లాకులు
× బీపీసీఎల్ ప్లాంట్ తో వచ్చే 20ఏళ్లలో 88వేల కోట్ల రూపాయల మేర ఆదాయం
× విశాఖ మిలీనియం టవర్స్ లో 80 కోట్ల రూపాయలతో టీసీఎస్ కార్యాలయం
× గ్రీన్ ఎనర్జీ పాలసీలో రూ.83వేల కోట్ల పెట్టుబడులు× 2028 నాటికి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తయ్యేలా చర్యలు

# నాని చుట్టూ ఉచ్చు



విజయవాడ, జనవరి 1మాజీ మంత్రి పేర్ని నాని అరెస్ట్ కు రంగం సిద్ధం చేశారు. పోలీసులు ఇప్పటికే పేర్ని నానిపై కేసు నమోదు చేశారు. రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని అరెస్ట్ చేసేందుకు సిద్ధమయినట్లు ప్రచారం జరుగుతుండటంతో పాటు రిమాండ్ రిపోర్టులోనూ ఆయనను నిందితుడిగా చేర్చడంతో ఆయనను అరెస్ట్ చేస్తారన్న ప్రచారం ఊపందుకుంది. పోలీసులు నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరు కాకపోవడంతో ఆయనను అరెస్ట్ చేసేందుకే ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. పేర్నినాని ఆదేశాల మేరకే రేషన్ బియ్యం మాయమయినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు పేర్నినానిని కూడా అరెస్ట్ చేసేందుకు రెడీ అయ్యారు. రేషన్ బియ్యం మాయం కేసులో అరెస్టయిన నలుగురికి న్యాయస్థానం పధ్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. ఈ కేసులో పేర్ని నాని ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దీంతో నానిని ఏ క్షణంలోనైనా అరెస్ట్ చేసే అవకాశముందని తెలుస్తోంది. తన భార్య పేరిట మచిలీపట్నంలో గోదామును నిర్మించి అందులో పౌర సరఫరాల శాఖకు చెందిన బియ్యాన్ని నిల్వ ఉంచారు. అందులో నుంచి బియ్యం మాయమయ్యాయని తేలడంతో కొంత మొత్తాన్ని పేర్ని నాని కుటుంబం చెల్లించింది. అయితే 3కోట్లకు పైగా చెల్లించాలంటూ పౌరసరఫరాల శాఖ అధికారులు తిరిగి నోటీసులు జారీ చేశారు. అయితే దీనికి సంబంధించి ఇంకా పేర్ని నాని కుటుంబం ఇంకా మిగిలిన నిధులను చెల్లించలేదు. నేతలకు దౌటు ముందస్తు బెయిల్ కోసం... ఈ కేసులో పేర్ని నాని సతీమణి జయసుధ పేరును ఏ1 నిందితురాలిగా చేర్చారు. అయితే పేర్నినాని జయసుధకు మచిలీపట్నం కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో పేర్ని నాని కొద్దిసేపటి క్రితం హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేశారు. లంచ్ మోషన్ పిటీషన్ వేశారు. తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ కోరారు. అయితే దీనిపై విచారణ జరగాల్సి ఉంది. లంచ్ మోషన్ పిటీషన్ లో పేర్ని నానికి ఊరట దక్కకుంటే ఈరోజు ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలున్నాయి. మచిలీపట్నంలో ఇప్పటికే భారీ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసుల రెడీ అవుతుండటంతో ఆయనను అరెస్ట్ చేస్తారన్నప్రచారం జరుగుతుంది.

# కడపలో క్యాంప్ ఆఫీసు...ఇక యుద్ధాలేనా

కడప, జనవరి 1,కూటమి అధికారంలోకి వచ్చాక మూడుసార్లు కడప వెళ్లారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. తొలుత పల్లె పండుగ, ఆ తర్వాత స్టూడెంట్స్-పేరెంట్స్ మీటింగ్, వైసీపీ నేతల దాడిలో గాయపడిన ఎంపీడీఓను పరామర్శించడానికి వెళ్లారు. అధికారులపై దాడులు చేయడాన్ని తప్పుబడ్డారు డిప్యూటీ సీఎం. ఈ క్రమంలో క్యాంపు ఆఫీసు ఓపెన్ చేస్తానని చెప్పుకొచ్చారు.

పవన్ మాటలు వైసీపీకి ఎక్కడో తగిలింది. ఈ క్రమంలో ప్రొద్దుటూరు వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి లైమ్ లైట్‌లోకి వచ్చేశారు. తాము ఉద్యోగులను రాచి రంపాన పెట్టినట్టు మాట్లాడడం తగదన్నారు. క్యాంపు ఆఫీసు పెట్టి కంట్రోల్ చేశారా? అంటూ మండిపడ్డారు. తామేమైనా స్కూల్ పిల్లలమా? అంటూ ప్రశ్నించారు. ఉపాధి అవకాశాలు కల్పించడానికి క్యాంప్ ఆఫీసు పెడితే ప్రజలు హర్షిస్తారని, తోలు తీయించుకోవడానికి తామేమైనా పశువులమా? అంటూ మండిపడ్డారు. తమను అవమానపరచడానికి వస్తారా అంటూ మండి పడ్డారు. మాతో యుద్ధం చేయాలంటూ నీకు ప్రభుత్వం ఉండాలన్నారు. మాకు అవసరం లేదని చెప్పే ప్రయత్నం చేశారు. అంతేకాదు పవన్ మాటలను రాయలసీమ ఇష్యూగా మార్చే ప్రయత్నం చేశారాయన. రెడ్లను ప్రత్యేకంగా చూడక మొన్నటి ఎన్నికల్లో వారంతా జగన్‌కు దూరమయ్యారని గుర్తు చేశారు మాజీ ఎమ్మెల్యే. వైసీపీకి 11 సీట్లు వచ్చినా ఇంకా అహంకారం తగ్గలేదని డిప్యూటీ సీఎం అనడాన్ని గుర్తు చేస్తూనే.. ఒక్క సీటు వచ్చిన మీరు అధికారంలోకి రాలేదా? మీరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదా అంటూ రివర్స్ ఎటాక్ మొదలుపెట్టారు. 11 సీట్లు వచ్చిన వైసీపీ.. మళ్లీ అధికారంలోకి రారని అనుకుంటున్నారా? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు రాచమల్లు. ఏనాడైతే వైసీపీ నేతలను చెప్పుతో కొడతానని బహిరంగంగా చూపిం చావో.. ఆనాడే మా అధినేత మీ నోటికి తాళం వేస్తే బాగుండేదన్నారు. ఇప్పుడు ఇలా మాట్లాడేవారు కాదన్నారు. జగన్ మంచోడు మంచోడు అంటూ పదేపదే గుర్తు చేసుకున్నారు మాజీ ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి. మీడియా చిట్ చాట్‌లో పార్టీ గురించి మాట్లాడారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇక పార్టీ విస్తరణపై దృష్టి పెడతానన్నారు.

రాబోయే మూడు నెలలు కేడర్‌తో సమావేశాలు.. సమీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ నేపథ్యంలో కడపలో జనసేన ఆఫీసు రావడం ఖాయమని అంటున్నారు అక్కడి కార్యకర్తలు. మొత్తానికి క్యాంపు వ్యవహారం ఇంకెన్ని మలుపు తిరుగుతుందో చూడాలి.

# భారత్ కనకమహాలక్ష్మి...

భారతీయులకు బంగారం సంపదకు చిహ్నం. బంగారం సంపద, హోదా, ప్రతిష్ట, పెట్టుబడి, సంప్రదాయం, మతం మొదలైన వాటితో ముడిపడి ఉంటుంది. భారతీయ మహిళలు కూడా బంగారాన్ని ఇష్టపడతారు. భారతీయ సాంప్రదాయంలో బంగారానికి మహిళల అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. చాలా కార్యక్రమాల్లో మహిళలు చాలా దుస్తులు ధరిస్తారు. కష్టకాలంలో బంగారం కొని ఉంచుతారు. అదేవిధంగా ప్రపంచ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం.. భారతీయ మహిళల వద్ద ఉన్న మొత్తం బంగారం 24,000 టన్నులు. ప్రపంచంలోని మొత్తం బంగారం నిల్వల్లో ఇది 11 శాతం అభరణాల రూపంలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతి ఇల్లు బంగారమేనా అనే అనుమానం వస్తుంది గ్యారంటీగా. కనకమహాలక్ష్మి కేరాఫ్ అడ్రస్ ఇండియానేమో అనిపిస్తుంది. భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టమో, అసలు గోల్డ్ అనేది ఎలా ఎమోషన్ గా మారిందో అర్థమవుతుంది. మన దగ్గరున్న బంగారంపై చేసిన ఓ సర్వే.. కళ్లు జిగేల్ మనిపించేలా చేశాయి. ఇంతకీ ఆ సర్వేలో ఏముంది? మహిళలు మహారాణులే కాదు బంగారు రాణులు అంటూ మొదలైన చర్చ,,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా పలు దేశాలకు చెందిన సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేస్తున్నాయి. ఒక్క జులై నెలలోనే సెంట్రల్ బ్యాంకులు 37 టన్నుల పసిడిని కొనుగోలు చేశాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తాజా నివేదిక తెలిపింది. పోలండ్, తుర్కియే, ఉజ్బెకిస్తాన్, చెక్ రిపబ్లిక్ దేశాలు కూడా బంగారాన్ని కొనుగోలు చేశాయి. కొన్ని దేశాలు భారీగా పుత్తడిని కొంటుంటే, మరికొన్ని దేశాల సెంట్రల్ బ్యాంకులు విక్రయిస్తున్నాయి. రష్యా ? యుక్రెయిన్, గాజా-ఇజ్రాయెల్ యుద్ధాలు, పర్యావరణ సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా సవాళ్లు పెరుగుతున్న వేళ ఈ పరిణామం జరుగుతోంది. ఈ ఏడాది రెండో త్రైమాసికంలో భారత్ బంగారం కొనుగోళ్లలో రెండోస్థానంలో నిలిచినట్టు వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది. ఈ జాబితాలో 18.68 టన్నుల పసిడిని కొనుగోలు చేసి పోలండ్ సెంట్రల్ బ్యాంక్ అగ్రస్థానంలో నిలవగా, భారత రిజర్వ్ బ్యాంకు జూన్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో 18.67 టన్నులు కొనుగోలు చేసింది. తుర్కియే 14.63 టన్నులు, ఉజ్బెకిస్తాన్ 7.46 టన్నులు, చెక్ రిపబ్లిక్ 5.91 టన్నుల పసిడిని కొన్నాయి. ఈ ఏడాది ద్వితీయ త్రైమాసికం అంటే ఏప్రిల్ జూన్ మధ్యన కజకిస్తాన్ 11.83 బంగారాన్ని విక్రయించింది. సింగపూర్ 7.7టన్నులు, జర్మనీ 780 కేజీల బంగారాన్ని అమ్మాయి. బంగారం నిల్వలు ఏ దేశానికైనా ఓ ముఖ్యమైన ఆస్తిగా పరిగణించడం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. సెంట్రల్ బ్యాంకులు 2023లో 1,037 టన్నుల బంగారాన్ని డిపాజిట్ చేశాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ తెలిపింది. ఈ మొత్తం 2022లో 1,082 టన్నులు. రిజర్వు ఆస్తులుగా బంగారానికి సెంట్రల్ బ్యాంకులు ఎంత ప్రాముఖ్యమిస్తున్నాయో ఈ గణాంకాలు చెబుతున్నాయి. కేంద్ర బ్యాంకులకు స్థిరాస్తిగా పనిచేస్తుంది. ఇది ఆర్థిక సంక్షోభాల సమయంలో ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. అమెరికా డాలర్‌కు 'రిజర్వ్ కరెన్సీ' హోదా ఉంది. ప్రపంచవ్యాప్తంగా అనేక బ్యాంకులు డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇందుకు బంగారం ముఖ్యమైన సాధనంగా మారింది. డాలర్ పతనమవుతున్న తీరుతో సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలో బంగారాన్ని చేర్చుకుంటున్నాయి. అమెరికా వడ్డీరేట్లు తగ్గిస్తుందని, దీంతో డాలర్ విలువ తగ్గుతుందని అందరూ భావిస్తున్నారు. ఫలితంగా అందరూ బంగారం వైపు మొగ్గ చూపుతున్నారు" అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ (కమోడిటీస్, కరెన్సీస్) ప్రొడక్ట్ హెడ్ అంజు గుప్తా చెప్పారు. "అమెరికా ఆర్థిక వ్యవస్థ అప్పుల్లో నడుస్తుండటంతో రానున్న రోజుల్లో డాలర్ విలువ బలహీనపడుతుందనే భయం అంతటా ఉంది" అని గుప్తా అన్నారు. "భారత్ కూడా తన రిజర్వులను మరింత భద్రం చేసుకోవడానికి ఇలా చేస్తోంది. భారత్ తన విదేశీ నిల్వలను పెంచుకోవాలి. భారత్ డాలర్‌కు బదులుగా బంగారాన్ని కొనుగోలు చేస్తే మరిన్ని నోట్లను ముద్రించవచ్చు. భారత్ బంగారం కొనడానికి ఇది కూడా ఒక కారణం కావచ్చు." అని ఆమె అన్నారు. భారతదేశం మొత్తం బంగారు నిల్వలలో 40% దక్షిణ భారతదేశంలోనే ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడు ముందంజలో ఉంది. భారతదేశంలో 28 శాతం బంగారం తమిళనాడులో ఉంది. కేరళలో కూడా ప్రజల వద్ద చాలా బంగారం ఉంది. భారతదేశంలో బంగారం కొనడం, అమ్మడం కోసం 3% ఊు ఉంటుంది. ఒక కుటుంబం తమకు నచ్చినంత బంగారం ఉంచుకోవడానికి వీలు లేదు. వివాహిత మహిళ 500 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చు. అవివాహిత స్త్రీ 250 గ్రాములు, పురుషులు 100 గ్రాముల బంగారాన్ని ఉంచుకోవచ్చని నిబంధనలు చెబుతున్నాయి. మీరు ఈ పరిమితి కంటే ఎక్కువ బంగారం కలిగి ఉంటే, కొనుగోలు లేదా రసీదుకి సంబంధించిన సరైన డాక్యుమెంటేషన్ లేకుంటే, మీరు భారీ పన్నులు, జరిమానాలు కూడా చెల్లించవలసి ఉంటుంది. మార్కెట్‌లో బంగారం ధరలో 60 శాతం పన్ను చెల్లించాలి. 25% రుసుము, 10% జరిమానా, 4% ఊఇఅ చెల్లించాల్సి ఉంటుంది. దీనికితోడు ప్రపంచవ్యాప్తంగా ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీనివల్ల ఏదైనా అలజడి జరిగితే కరెన్సీ విలువ పడిపోయి బంగారం ధర పెరుగుతుంది.

# జనసేనలోకి వైసీపీ నేతలు

విజయవాడ, జనవరి 1, జనసేనలోకి చేరికలు మొదలయ్యాయి. వైసీపీ నేతలు క్యూ కడుతున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ దారుణంగా ఓడిపోయింది. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. 11 స్థానాలకు పరిమితం అయిన ఆ పార్టీ భవిష్యత్తు ప్రమాదకరంగా మారింది. ఈ తరుణంలో ముఖ్యమైన నేతలంత బయటకు వెళ్ళిపోతున్నారు. చివరకు రాజ్యసభ సభ్యులతో పాటు ఎమ్మెల్సీలు సైతం పదవులు వదులుకుంటున్నారు. కూటమి పార్టీల్లో చేరుతున్నారు. అయితే తాజాగా జనసేనలోకి భారీగా నేతలు వెళ్లడం విశేషం. వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ జనసేన పార్టీలో చేరారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్ గంజి చిరంజీవి కూడా అదే బాటలో నడిచారు. జనసేన కేంద్ర కార్యాలయంలో ఈ ఇద్దరు నేతలు పవన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఇద్దరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు పవన్. కైకలూరు కి చెందిన జయ మంగళ వెంకటరమణ గతంలో టిడిపిలో ఉండేవారు. ఈ ఎన్నికల కు ముందు ఆయన వైసీపీలో చేరారు. దీంతో ఎమ్మెల్సీగా పదవి దక్కింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వెంకటరమణ సైలెంట్ అయ్యారు. ఇటీవల పార్టీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. ఆయన తిరిగి టిడిపిలో చేరతారని ప్రచారం నడిచింది. కానీ అనూహ్యంగా జనసేనలోకి వచ్చారు. మంగళగిరి వైసీపీ టికెట్ ఆశించారు గంజి చిరంజీవి. కానీ జగన్ మొండి చేయి చూపారు. ఎన్నికల ఫలితాల తర్వాత సైలెంట్ అయిన చిరంజీవి.. ఇప్పుడు జనసేన లో చేరారు. అయితే టిడిపిలో చేరతారని భావించిన నేతలు అంతా.. జనసేనలోకి వస్తుండడం విశేషం. దీని వెనుక ప్రత్యేక వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఏ నియోజకవర్గంలో అయితే జనసేన బలోపేతం కావాల్సి ఉందో.. అటువంటి వాటిపై దృష్టి పెట్టారు పవన్. ఆ నియోజకవర్గాల్లో వైసీపీ కీలక నేతలను జనసేనలోకి రప్పిస్తున్నారు. తద్వారా పార్టీ బలోపేతంపై పవన్ దృష్టి పెట్టినట్లు సమాచారం. త్వరలో పవన్ జిల్లాల పర్యటనకు సిద్ధపడుతున్న సంగతి తెలిసింది

అలాంటోళ్లతోనే సమస్య

సమాజం చాలా తెలివైంది. అన్ని అంశాలను పసిగడుతుంది. తప్పులను సహించదు కూడా. తాము అధికారంలో ఉన్నాం కదా.. ఏం చేసినా చెల్లు బాటు అవుతుందని భావించే వారికి.. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ఎదురైన పరిణామాలే ఉదాహరణ. ఎన్నికల్లో గెలుపోవటములకు ఒక్క పనితీరే కొలమానం కాదు. పార్టీతో పాటు తమ చుట్టూ ఉన్న వారి వ్యవహార శైలి సైతం ప్రభావం చూపుతుంది. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి అటువంటి నేతలు తెచ్చారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా, అటు తరువాత మాజీ మంత్రిగా కొడాలి నాని తమ ప్రత్యర్థులైన చంద్రబాబు, లోకేష్ లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడేవారు. ఏమాత్రం గౌరవం లేకుండా వాళ్లపై నోరు పారేసుకునేవారు. వైసిపి పై అసహ్యం ఏర్పడడానికి కొడాలి నాని తనవంతు పాత్రను పోషించారు. వైసీపీ అంటే సభ్యత, సంస్కారం లేని పార్టీగా విద్యావంతులు, తటస్థులు నెగిటివ్ ముద్ర వేయడానికి కొడాలి నాని తో పాటు మరికొందరు నాయకులు కారణంఅయితే వైసిపి అపజయంలో ఎదురైన గుణపాఠా లను నేర్చుకోవడం లేదు కూటమి ప్రభుత్వం. ఒకరిద్దరూ టిడిపి నాయకులు అచ్చం కొడాలి నాని లాగే మాట్లాడుతున్నారు. పార్టీకి నష్టం చేసేలా ఉన్నారు. సమాజంలో ఏ పార్టీతో సంబంధం లేని వారు సైతం ఉంటారన్న విషయాన్ని గ్రహించాలి. వారికి తప్పనిపిస్తే ఏ స్థాయిలో తిప్పి కొడతారో మొన్నటి వైసిపి ఓటమి తెలియజేస్తుంది. అయితే దానిని గుర్తించలేని స్థితిలో కొంతమంది టీడీపీ నేతలు ఉన్నారు. అప్పట్లో వైసీపీ నేతలు మాదిరిగా మాట్లాడుతున్నారు. తాజాగా మీడియా ముందుకు వచ్చారు తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి. ఆయన సైతం కొడాలి నాని మాదిరిగా పదప్రయోగం చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పేర్ని నానిని ఉద్దేశించి.. ఏకంగా ప్రెస్ మీట్ లోనే ఒరేయ్, నా కొడకా, ఇంటి కాడికి వచ్చే తంత నీకు దిక్కు ఎవరు? లాంటి మాటలను అలవోకగా జేసీ ప్రభాకర్ రెడ్డి నోటి నుంచి వచ్చాయి. అయితే టిడిపి అనుకూల మీడియా దీనిపై రెచ్చిపోతోంది. కానీ ఇటువంటి అసభ్య కామెంట్స్ ను తటస్తులు హర్షించరు. అసహ్యించుకోవడం ఖాయం. మరి ఈ విషయంలో చంద్రబాబు జెసి ప్రభాకర్ రెడ్డిని కట్టడి చేస్తారా? అలానే వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.

# ఎలన్ మాస్క్ తన పేరు మార్చుకున్నారా...



న్యూయార్క్, జనవరి 1, (న్యూస్ పల్స్) అమెరికన్ బిలియనీర్, ఎక్స్ యజమాని ఎలోన్ మస్క్ ప్లాట్‌ఫారమ్‌పై తన పేరును మార్చుకున్నారు. ఆయన ఎక్స్ లో తన పేరును కెకియస్ మాక్సిమస్‌గా మార్చుకున్నాడు. అతను తన ప్రొఫైల్ పిక్చర్ నుండి తన ఫోటోను తీసివేసి, దాని స్థానంలో 'పెప్ ది ఫ్రాగ్' మీమ్ ఫోటోను అప్ లోడ్ చేశాడు. ఇందులో పెప్ యోధుడిలా దుస్తులు ధరించి, చేతిలో గేమ్ జాయ్‌స్టిక్ పట్టుకుని ఉన్నారు. ఇంతకుముందు మస్క్ ట్విట్టర్ పేరును ఎక్స్ గా మార్చారు. మస్క్ తన సోషల్ మీడియా పోస్ట్‌ల కారణంగా తరచూ వార్తల ముఖ్యాంశాల్లో నిలిచారు. కెకియస్ మాక్సిమస్ ఒక మెమెకోయిన్, క్రిప్టోకరెన్సీ మార్కెట్‌లో పెద్ద పేరు. గత కొద్ది రోజులుగా దీనికి సంబంధించిన కార్యకలాపాలు పెరిగి ఇన్వెస్టర్లను ఆకర్షిస్తోంది. దీని 24-గంటల ట్రేడింగ్ వాల్యూమ్ 2,734,948డాలర్లకి పెరిగింది. పెట్టుబడిదారులు దానిపై ఆసక్తి చూపుతున్నారు. డిసెంబర్ 27న గరిష్ట స్థాయికి చేరుకుంది. కెకియస్ మాక్సిమస్ లో తాజాగా భారీ జంప్ కనిపిస్తోంది. అయితే, ఫ్లాట్ ఫారమ్ పై తన పేరును ఎందుకు మార్చుకున్నాడో మస్క్ ఇంకా వివరించలేదు. మీమ్ కాయిన్స్ అనేది ఇంటర్నెట్‌లో జరుగుతున్న ట్రెండ్‌లు లేదా మీమ్‌ల ద్వారా ప్రేరణ పొందిన క్రిప్టోకరెన్సీ. కొన్ని సంవత్సరాల క్రితం కూడా మస్క్ షిబా ఇను ప్రేరేపిత డాడ్జ్‌కాయిన్ గురించి నిరంతరం ట్వీట్ చేయడం ద్వారా చాలా ప్రజాదరణ పొందేలా చేశారు. ఎలోన్ మస్క్ ప్రొఫైల్ పేరు, ప్రొఫైల్ ఫోటోను మార్చినప్పటికీ, అతని ప్రొఫైల్ జఖీఒ ఇప్పటికీ లీ.ఇనీఎ/వశ్రీనీని-ఎబీబనిగా ఉంది. మస్క్ ఇటీవల పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించిన క్రిప్టోకరెన్సీ "కేకియస్ మాక్సిమస్"లో పోస్ట్ చేయడం ప్రారంభించారు. మస్క్ చేసిన ఈ చర్య అతని అనుచరులనుగ్గ్భాంతికి గురిచేయడమే కాకుండా క్రిప్టో పెట్టుబడిదారులు, విశ్లేషకుల మధ్య చర్చకు దారితీసింది.

# దుర్గ గుడి ఈవో గా భాధ్యత లు స్వీకరించిన రామ చంద్ర మోహన్

విజయవాడ దుర్గ గుడి ఈవోగా రామచంద్ర మోహన్ బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. కె.ఎస్ రామరావు పదవీ విరమణ సందర్భంగా దుర్గ గుడికి ఇంచార్జి ఈవో గా ఏడిసి రామచంద్ర మోహన్ ను ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా రామచంద్ర మోహన్ ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకొని, వేదపండితుల ఆశీర్వచనం పొందారు. తరువాత అనంతరం కె ఎస్ రామరావు నుండి ఈవో గా భాధ్యతలు స్వీకరించారు.

# మహిళా ఓటర్లే కీలకం

న్యూఢిల్లీ, జనవరి 1, ఎన్నికలు వచ్చాయంటే సామాజిక, ప్రాంతీయ సమీకరణాలు ముందుకొస్తాయి. ఏ వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉంటే వారిని ఆకట్టుకోవడం కోసం ఏం చేయాలా అని అన్ని పార్టీలూ ఆలోచిస్తుంటాయి. త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇప్పుడు ఇలాంటి సమీకరణాలతో ప్రధాన రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు తేదీలు సమీపిస్తున్న వేళ ఈ పట్టణ రాష్ట్రంలో వర్గాలు, ప్రాంతాలవారిగా ఓటర్లను విభజించి ఆకట్టుకునే ప్రయత్నాలు సైతం ఊపందుకున్నాయి. ఇందులో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నవారు ఢిల్లీలో నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు. నగర జనాభాలో 40 లక్షల మంది.. అంటే 24 శాతం ఈ ప్రాంతానికి చెందినవారేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో నివసించే సమూహం ఎటు మొగ్గుచూపితే అటు అధికారం కైవసమవుతుందని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో అసలు పూర్వాంచల్ అంటే ఏంటి.. ఆ ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ఢిల్లీలో ఎందుకు నివాసం ఉంటున్నారు.. గత ఎన్నికల్లో వారంతా ఏ పార్టీ వైపు మొగ్గుచూపారు.. వంటి అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. హిందీలో 'పూర్వ్' అంటే తూర్పు అని అర్థం. పశ్చిమాన రాజస్థాన్, హర్యానా నుంచి తూర్పున బిహార్, జార్ఖండ్ వరకు హిందీ మాట్లాడే ప్రజలున్న భారతదేశంలో తూర్పు ప్రాంతాన్ని పూర్వాంచల్ అంటారు. ఇది ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పు ప్రాంతాలు (గోరఖ్‌పూర్, వారణాసి)తో పాటు బిహార్, జార్ఖండ్ రాష్ట్రాల వరకు విస్తరించి ఉంది. ఇక్కడి ప్రజలు హిందీలో ఓ ప్రత్యేక యాస (భోజ్‌పురి) మాట్లాడతారు. భాష మాత్రమే కాదు, ఆహార, సంస్కృతుల్లోనూ మిగతా ప్రాంతాలతో పోల్చితే భిన్నత్వం కనిపిస్తుంది. రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్ అంతటా గోధుమ ప్రధాన ఆహారం కాగా, పూర్వాంచల్ వాసులు మాత్రం వరి అన్నాన్నే ఎక్కువగా ఇష్టపడతారు. మిగతా ప్రాంతాలతో సంబంధంలేని ప్రత్యేక పర్వదినాలు ఈ ప్రాంతంలో కనిపిస్తాయి. సామాజిక, ఆర్థిక స్థితిగతుల ప్రకారం చూస్తే మిగతా దేశం కంటే ఈ ప్రాంతవాసుల్లో ఎక్కువ మంది దారిద్ర్యరేఖకు దిగువన కనిపిస్తారు. అందుకే దేశవ్యాప్తంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న ప్రాంతాలకు వలసపోతూ ఉపాధి వెతుక్కుంటూ ఉంటారు. భవన నిర్మాణ కార్మికుల నుంచి డ్రైవర్లు, స్వీపర్లు, సెక్యూరిటీ గార్డులు వంటి కింది స్థాయి ఉద్యోగాల్లో వీరు ఎక్కువగా కనిపిస్తారు. దేశ రాజధాని ఢిల్లీలో కూడా ఇలా ఉపాధి కోసం వచ్చి నివసిస్తున్న పూర్వాంచల్ వాసులు నగర జనాభాలో 4వ వంతు ఆక్రమించారు. అంటే ప్రతి నలుగురిలో ఒకరు ఈ ప్రాంతానికి చెందినవారని అర్థం. పూర్తిగా పట్టణ రాష్ట్రమైన ఢిల్లీలో మొత్తం 70 అసెంబ్లీ స్థానాలుండగా, వాటిలో 17 నుంచి 20 అసెంబ్లీ స్థానాల్లో పూర్వాంచల్ ఓటర్ల ప్రభావం ఎక్కువగా ఉంది. మరికొన్ని నియోజకవర్గాల్లో గణనీయంగా ఉంది. ఢిల్లీలో వరుసగా రెండు పర్యాయాలు ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించడం వెనుక పూర్వాంచల్ ఓటర్ల పాత్రే కీలకమని గ్రహించిన భారతీయ జనతా పార్టీ (ఃఏఖ).. వారిని ఆకట్టుకోవడం కోసం వ్యూహాలు రచిస్తోంది. పేద, దిగువ మధ్యతరగతి జనాభా ఎక్కువగా ఉన్న పూర్వాంచల్ ఓటర్లు.. కేజ్రీవాల్ ప్రకటించే ఉచిత విద్యుత్తు, మెరుగైన ప్రభుత్వ పాఠశాలలు, మహల్లా క్లినిక్‌ల ద్వారా గల్లీల్లో లభించే వైద్యం వంటి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఆ పార్టీకి కొమ్ముకాస్తూ వచ్చారు. తమకు బలమైన ఓటుబ్యాంకుగా మారిన పూర్వాంచల్ ఓటర్లను జాబితా నుంచి తొలగించేలా బీజేపీ కుట్ర చేస్తోందంటూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలను కొట్టిపారేస్తున్న కమలనాథులు.. పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకోవడం కోసం ఆ ప్రాంతానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలను ప్రచారపర్వంలో రంగంలోకి దించుతున్నారుఈ క్రమంలో భోజ్‌పురి గాయకుడు, బీజేపీ ఎంపీ మనోజ్ తివారీతో పాటు బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిని ఎన్నికల ప్రచారపర్వంలో ముందు వరుసలో నిలబెట్టింది. బిజెపి తన ఎన్‌డిఎ మిత్రపక్షాలు జెడియు మరియు ఎల్‌జెపికి కొన్ని సీట్లు ఇవ్వాలని కూడా ప్లాన్ చేసింది, తద్వారా బిహార్‌తో సంబంధం ఉన్న ఈ మిత్రపక్షాల కారణంగా పూర్వాంచలి ఓటర్లు బిజెపిలో చేరారు. బిజెపి ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బీహార్ ఉప ముఖ్యమంత్రులను మాత్రమే కాకుండా, అరవింద్ కేజ్రీవాల్‌ను ఎదుర్కోవడానికి బీహార్ మరియు తూర్పు యుపి నుండి చాలా మంది సీనియర్ ఎంపీలు మరియు నాయకులను కూడా రంగంలోకి దింపుతోంది. ఇదొక్కటే కాదు, బీజేపీ తమ పూర్వాంచల్ మోర్చాతో సహా అన్ని మోర్చాలకు పూర్వాంచల్ సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రచార కార్యక్రమాలను అప్పగించింది. గతంలో నిర్వహించిన "చాయ్ పే చర్చ" (టీ తాగుతూ చర్చించడం) మాదిరిగా "లిట్టీ–చోఖా పే చర్చ" జరుపాలని సూచించింది. లిట్టి–చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో పేరెన్నికగల వంటకం. హైదరాబాద్ బిర్యానీ, ఆగ్రా పేటా, దక్షిణదిన ఇడ్లీ తరహాలో లిట్టి చోఖా పూర్వాంచల్ ప్రాంతంలో ఎక్కడ చూసినా కనిపిస్తుంది. ఇది ఎక్కడైనా కనిపించింది అంటే అక్కడ పూర్వాంచల్ వాసులు ఉన్నారని అర్థం. లిట్టీ–చోఖా మీద చర్చించడం ద్వారా ఆ ప్రాంత ఓటర్లను ఆకట్టుకోవచ్చన్నది కమలనాథుల వ్యూహంగా కనిపిస్తోంది. దీంతో పాటు ఇదే మాదిరిగా ఓ డజను పథకాలను బీజేపీ అమలు చేయబోతోంది. ఈ కార్యక్రమాల్లో బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన జాతీయ, ప్రాంతీయ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విజయానికి దారితీసే ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోకూడదన్నది బీజేపీ విధానం. అందులో భాగంగా పూర్వాంచల్ ఓటర్లకు దగ్గరయ్యేందుకు "పూర్వాంచల్ స్వాభిమాన్ సమ్మేళనం", పూర్వాంచల్ సాంస్కృతిక కమిటీ సంప్రదింపు ప్రచారం, "పూర్వాంచల్ సమాజ్ సంవాదం" వంటి కార్యక్రమాలలో 150 మందికి పైగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు 25,000 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు పాల్గొననున్నారు. అయితే ఈ కార్యక్రమాల కంటే ఈ సమాజానికి రాజకీయ భాగస్వామ్యం ఇవ్వడం ద్వారా మాత్రమే బీజేపీ లాభపడుతుందని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. అందుకే ఒక్కో బూత్‌లో కనీసం ఐదుగురు పూర్వాంచలి బీజేపీ నేతలు, కార్యకరతలను పార్టీ సిద్ధం చేస్తుంది. అలాగే 1,200 సభలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. పూర్వాంచల్ ప్రాంతంలో పట్టున్న మిత్రపక్ష రాజకీయ పార్టీలు జనతాదళ్ (యునైటెడ్), లోక్‌జన్‌శక్తి పార్టీ (రాంవిలాస్ పాశ్వాన్) వంటి పార్టీలకు ఢిల్లీ అసెంబ్లీలో సీట్లు కేటాయించి పోటీ చేయించే ఆలోచనలో కూడా కమలనాథులు ఉన్నట్టు సమాచారం. ఇలా బహుముఖ వ్యూహంతో పూర్వాంచల్ ఓటర్లను ఆకట్టుకుని ఈ సారి ఎలాగైనా సరే ఢిల్లీ గద్దెపై కమలం జెండా ఎగరేయాలన్న కృతనిశ్చయంతో కాషాయ పార్టీ ఉంది.

# ఎయిడ్స్ కు టీకా...

లండన్, జనవరి 1, (న్యూస్ పల్స్) ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఎయిడ్స్ వ్యాధికి టీకా వచ్చేసింది. ఈ టీకా కోసం ప్రపంచం కొన్ని సంవత్సరాలుగా కళ్లు కాయలు కాచే విధంగా ఎదురుచూస్తోంది. 2000 నుంచి 2008 వరకు ప్రపంచం మొత్తం ఎయిడ్స్ అంటే భయపడిపోయింది. ఐక్యరాజ్య సమితి ప్రపంచ వ్యాప్తంగా ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. ఆసియా, ఆఫ్రికా అని తేడా లేకుండా ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఎయిడ్స్ నివారణ పై.. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేసింది. బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది. నాడు పులిరాజాకు ఎయిడ్స్ వస్తుందా అనే యాడ్ విస్తృతంగా ప్రచారం, ప్రసారం కావడానికి ప్రధాన కారణం కూడా అదే. అయితే ఎయిడ్స్ వల్ల నాటి రోజుల్లో లక్షలాది మంది చనిపోయారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాలలో చాలామంది కన్నుమూశారు. ఎయిడ్స్ వచ్చిన వారిని సామాజికంగా బహిష్కరించడంతో నరకం చూశారు. అందువల్లే ఎయిడ్స్ పై ప్రపంచ దేశాలు యుద్ధం ప్రకటించాయి. నివారణకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాయి. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అయితే సెలబ్రిటీలు తమ బాధ్యతగా ఎయిడ్స్ నివారణ పై ప్రచారం నిర్వహించారు. ఎయిడ్స్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తమవంతుగా వివరించే ప్రయత్నం చేశారు. 2009 తర్వాత జరిగిన పరిశోధనల అనంతరం ఎయిడ్స్ నివారణకు మందులు అందుబాటులోకి వచ్చాయి. దీనివల్ల ఎయిడ్స్ తగ్గకపోయినప్పటికీ.. రోగి జీవిత కాలాన్ని పెంపొందించే అవకాశం దక్కింది. పరిశోధనలు నిత్యం జరగడం వల్ల కొత్త కొత్త మందులు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఎన్ని మందులు అందుబాటులోకి వచ్చినా ఎయిడ్స్ నివారణ మాత్రమే సాధ్యమైంది. రోగి జీవితకాలం పెంపొందించడం మాత్రమే సాధ్యపడింది. కానీ ఎయిడ్స్ నిర్మూలన అనేది వీలు కాలేదు. అయితే ఇప్పుడు ప్రపంచానికి శుభవార్త చెప్పే విధంగా ఎయిడ్స్ శాశ్వత నిర్మూలనకు వ్యాక్సిన్ వచ్చింది. గిలీడ్ సైన్సెస్ అనే సంస్థ ఒవనిజీఃజీజూజూజీలతితీ అనే టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. వచ్చే మూడు సంవత్సరాలలో ఈ టీకా 20 లక్షల మంది దాకా చేరుతుంది. దక్షిణాఫ్రికా, టాంజానియా ప్రాంతాలలో ఈ వ్యాక్సిన్ కు సంబంధించి ట్రయల్ నిర్వహించారు. దీనివల్ల మెరుగైన ఫలితాలు వచ్చాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దక్షిణాఫ్రికా, టాంజానియా లో ఎయిడ్స్ కేసులు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ మరణాలు కూడా అదే సంఖ్యలో చోటు చేసుకుంటున్నాయి. అందువల్లే ఇక్కడ ట్రయల్స్ నిర్వహించారు. అవి విజయవంతం కావడంతో ఎయిడ్స్ టీకాకు జూ ఈఆం ఆమోదం తెలిపింది.. ప్రతి ఏడాది రెండుసార్లు ఈ టీకా తీసుకోవాల్సి ఉంటుంది. అయితే దీని ధర ఎంత అనేది బయటికి చెప్పలేదు. వ్యాక్సిన్ బయటికి రావడంతో.. మరో మూడు నెలల్లో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో.. రకరకాల అపహోలు చెలరేగుతున్నాయి. వ్యాక్సిన్ ధర పేదలకు అందుబాటులో ఉండదని.. కేవలం శ్రీమంతులకు మాత్రమే దీనిని కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని.. ఐక్యరాజ్యసమితి అనుబంధ ఆరోగ్య విభాగం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఈ వ్యాక్సిన్ ను పేద దేశాలకు ఉచితంగా అందించాలనే డిమాండ్లు మొదలయ్యాయి. అయితే ఈ వ్యాక్సిన్ ను కేవలం గిలీడ్ సైన్సెస్ మాత్రమే అభివృద్ధి చేసిన నేపథ్యంలో.. దానికి మాత్రమే పేటెంట్ రైట్స్ ఉంటాయని తెలుస్తోంది. ఈ వ్యాక్సిన్ తయారీకి ఆ కంపెనీ భారీగా నగదు ఖర్చు చేసినట్టు తెలుస్తోంది. ఎయిడ్స్ 1983లో వెలుగులోకి వచ్చింది. దీనిని మొట్టమొదటిసారిగా అమెరికాలో గుర్తించారు. ఆ తర్వాత ఈ వ్యాధి అన్ని దేశాలకు విస్తరించింది. ఎయిడ్స్ అనేది ప్రపంచ దేశాలకు పెను ముప్పుగా మారింది. దీంతో ఎయిడ్స్ కు మందు లేదు.. నివారణ మాత్రమే సాధ్యం అనే నినాదం అప్పట్లో పుట్టుకొచ్చింది. ఎయిడ్స్ వల్ల ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా 4.2 కోట్ల మంది చనిపోయారు. మొత్తంగా 8.8 కోట్ల మందికి ఈ వ్యాధి సోకింది. గత ఏడాది చివరి నాటికి నాలుగు కోట్ల మంది ఎయిడ్స్ తోనే బతికీడుస్తున్నారు.. వారు మందులు వాడుతూ తమ జీవిత కాలాన్ని పెంచుకుంటున్నారు.

# ఫుల్లుగా మందేసి కరెంట్ తీగలపై పడుకున్న మందుబాబు..



మన్యం పాలకొండ మండలం ఎం. సింగిపురం అనే గ్రామంలో ఓ వ్యక్తి మద్యానికి బానిస అయ్యాడు. ప్రతిరోజు మద్యం తాగనిదే అతడికి పూట గడవదు. మద్యం తాగపోతే అతడు అడుగు కూడా బయటికి వేయలేడు. చేతులు వణుకుతాయి . మనిషి మొత్తం షేక్ అవుతుంటాడు. అలాంటి వ్యక్తి పీకలదాకా మద్యం తాగాడు. పైగా నూతన సంవత్సరం కావడంతో మరింతగా మద్యం తాగాడు. దీంతో అతడి శరీరం వణికి పోవడం మొదలుపెట్టింది. కాళ్లు తడబడటం ప్రారంభమైంది. ఆ మైకం నుంచి తట్టుకోలేక అతడు బయటికి వచ్చాడు. వచ్చి రావడంతోనే పక్కన ఉన్నవాళ్లను ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టాడు. దుర్భాషలాడటం ప్రారంభించాడు. ఇదే మైకంలో ఏకంగా విద్యుత్ స్తంభం ఎక్కాడు. చుట్టుపక్కల వాళ్ళు వారించినప్పటికీ అతడు ఒప్పుకోలేదు. అదే మైకంలో అలానే స్తంభం ఎక్కాడు. దీంతో వెంటనే స్థానికులు విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి సరఫరాను నిలిపివేయించారు. విద్యుత్ స్తంభం పెట్టిన అతడు తీగలపై పడుకున్నాడు. అక్కడ చాలాసార్లు తనదైన విన్యాసాలు చేశాడు. ఆ తర్వాత స్థానికులు స్తంభం పైకి ఎక్కి అతడిని కిందికి దింపారు. సోషల్ మీడియాలో సంచలనం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా హల్ చల్ సృష్టిస్తున్నాయి.. ఈ దృశ్యాలను చూసిన నెటిజన్లు అతడి తీరుపై మండిపడుతున్నారు.

# ప్రతి ఆరుగురిలో ఒకరు... టీడీపీ సభ్యుడు

విజయవాడ, జనవరి 1,తెలుగుదేశం పార్టీ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది సభ్యత్వ నమోదులో దూసుకుపోతోంది. ఇప్పటివరకు దాదాపు 94 లక్షల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా సభ్యత్వ నమోదుకు విశేష ఆదరణ కనిపిస్తోంది. ఈ ఏడాది అక్టోబర్ 26న టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం అయ్యింది. పార్టీ అధినేత చంద్రబాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 63 రోజుల్లో ప్రతిరోజు సగటున లక్షన్నర మంది సభ్యత్వం తీసుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. డిసెంబర్ 31 తో సభ్యత్వ నమోదు ప్రక్రియ ముగిసింది. కానీ సంక్రాంతి వరకు పొడిగించాలని అధినేత చంద్రబాబు తో పాటు లోకేష్ కు పార్టీ శ్రేణుల నుంచి వినతులు అందాయి. పార్టీ క్యాడర్ తో పాటు ప్రజల నుంచి వస్తున్న స్పందనతో మరో 15 రోజులపాటు సభ్యత్వ నమోదు గడువు పెంచాలని హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. గతానికి భిన్నంగా ఈసారి పూర్తి డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఘోర పరాజయం ఎదురయింది. దీంతో పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ నారా లోకేష్ మాత్రం పార్టీ పటిష్టత కోసం చాలా రకాల చర్యలు చేపట్టారు. గత ఐదేళ్ల కాలంలో కార్యకర్తల సంక్షేమం కోసం రూ.138 కోట్లు ఖర్చు చేశారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నారు. సభ్యత్వ నమోదులో నెల్లూరు సిటీ నియోజకవర్గం మొదటి స్థానంలో నిలిచింది.

× సభ్యత్వ నమోదులో తొలి పది స్థానాలు సాధించిన నియోజకవర్గాలు

1, నెల్లూరు సిటీ– 1,46, 966
2. పాలకొల్లు– 1,44,992
3. ఆత్మకూరు– 1,34, 584
4. రాజంపేట– 1,29,783
5. కుప్పం– 1,28, 496
6. ఉండి– 1,14, 443
7. గురజాల– 1,08,839
8. వినుకొండ– 1,05,158
9. మంగళగిరి– 1,04, 122
10. కళ్యాణదుర్గం– 1,00,325 సభ్యత్వాలతో ముందు వరుసలో ఉన్నాయి.

# తెగతాగేశారు...

# 402 కోట్ల ఆదాయం

హైదరాబాద్, జనవరి 1, అసలే కొత్త ఏడాది వస్తోంది. అందులోనూ డిసెంబర్ 31 రానే వచ్చింది. ఇంకేముంది ఆ వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇప్పటికే సరుకు చేరాల్సిన చోటుకి చేరాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకేనేమో ఏ షాపు వద్ద చూసినా క్యూ కనిపిస్తోంది. ఇంత చెప్పాక షాపుల గురించి ప్రత్యేకంగా చెప్పాలా అదేనండీ వైన్స్ షాపులు. కొత్త ఏడాదికి ఓ వైపు ఏర్పాట్లు, మరోవైపు సంబరాలకు సన్నాహాలు సాగుతున్నాయి. న్యూ ఇయర్ వచ్చిందటే చాలు.. గ్లాసుల గలగల ఉండాల్సిందే. మద్యం ప్రియుల జోష్ మామూలుగా ఉండదు. అందుకే నిన్నటి నుండి మద్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్నాయి. ఏ వైన్స్ షాప్ చూసినా నిండు కళను సంతరించుకుంది. డిసెంబర్ 31 రాత్రి చేసే హంగామా కాసింత చుక్క పడాల్సిందే అంటున్నారు మద్యం ప్రియులు. వైన్స్ షాపుల వద్దకే కాకుండా, రిటైల్ కొనుగోళ్లు కూడా జోరుగా సాగుతున్నాయి. ఏపీ, తెలంగాణలో మద్యం కొనుగోళ్లు ఊపందుకోగా, వ్యాపారస్తులలో కూడా జోష్ పెరిగిందట. ఎక్సైజ్ శాఖ కూడా ముందుగానే, మద్యం స్టాక్ ను కూడా షాపులకు తరలించడంతో మద్యానికి కొరత లేదని చెప్పవచ్చు. తెలంగాణలో బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు సాగుతుండగా, నిన్న ఒక్కరోజే రిటైల్ గా షాపు యజమానులు కొనుగోళ్లు చేశారు. నిన్న ఒక్కరోజే మద్యం కొనుగోళ్లతో రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం వచ్చినట్లు అధికారుల అంచనా. అందులో 3లక్షల 82 వేల 265 కేసుల లిక్కర్, 3లక్షల 96 వేల 114 కేసుల బీర్ల కొనుగోళ్లు సాగాయట. డిసెంబర్ 1 నుండి 30 వరకు అబ్కారీ శాఖకు భారీగా 3523కోట్ల 16 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆబ్కారీ అధికారులు తెలిపారు. ఇక ఏపీలో అయితే సరుకు రావడం ఖాళీ కావడం ఇదేతంతు సాగుతుందట. అసలే బ్రాండ్ మద్యం సీసాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురాగా, మద్యం ప్రియుల జోష్ అంతా ఇంతా కాదట. రూ. 99 లకే క్వార్టర్ బాటిల్స్ విక్రయాలను తలదన్నేలా, బీర్ల కొనుగోళ్లు ఊపందుకున్నాయట. డిసెంబర్ 31 రాత్రికి కోట్లల్లో మద్యం వ్యాపారం జరిగే అవకాశాలు ఉన్నాయని వ్యాపారస్తులు తెలుపుతున్నారు.

# ఆ ఇద్దరిలో ఎవరికి...

హైదరాబాద్, జనవరి 1, తెలంగాణ కాషాయ దళపతి రేసులో చాలా మంది నేతల పేర్లు వినిపించాయి. బండి సంజయ్‌ని మళ్లీ అధ్యక్షుడిగా నియమిస్తారని ప్రచారం జరిగింది. ఈటల రాజేందర్‌కు పార్టీ పగ్గాలు ఇస్తారని లీకులు వచ్చాయి. డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, రామచందర్‌రావు పేర్లు పార్టీ అధ్యక్ష రేసులో బలంగా వినిపించాయి. అయితే అందరినీ కలుపుకుపోయే ఫైర్ బ్రాండ్ లీడర్ కోసం అధిష్టానం దృష్టి పెట్టిందటతెలంగాణలో ఎనిమిది ఎంపీలను గెలుచుకున్న బీజేపీ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారం చేజిక్కించుకోవాలని లెక్కలు వేసుకుంటోంది. అందుకే ఈసారి పార్టీ అధ్యక్షుడి ఎంపికలో చాలా అంశాలను బేరీజు వేసుకుంటోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి రేసులో ఎప్పటికప్పుడు కొత్త పేర్లు బయటికి వస్తుండటంతో ఎంతకు కొలిక్కి రావడం లేకుండా పోయింది. పార్టీలో అంతర్గతంగా ఏ ఇద్దరు నాయకులు కలిసినా కొత్త సారథి ఎవరనే దానిపైనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే పలువురు నాయకుల పేర్లు తెరపైకి వస్తుండగా ..వాళ్ల ప్లస్‌లు, మైనస్‌లపై డిస్కషన్స్ జరుగుతున్నాయి. ఇదే సమయంలో బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ ఎవరైతే బాగుంటుందని అభిప్రాయ సేకరణ చేస్తుందట పార్టీ హైకమాండ్. కాస్త దూకుడుగా ఉంటూ, అందరిని కలుపుకుపోతూ, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేసే నేత కోసం సెర్చ్ చేస్తోందట కమలం పార్టీ అధిష్టానం. తెలంగాణ బీజేపీ చీఫ్‌గా సిట్టింగ్ ఎమ్మెల్యే లేదా ఎంపీని ఎంపిక చేయాలని ఆలోచన చేస్తున్నారట బీజేపీ పెద్దలు. అయితే ఎంపీగా ఉన్న నేతను అధ్యక్షుడిగా నియమిస్తేనే బెటర్ అనే భావనకు బీజేపీ హైకమాండ్ వచ్చిందట. ఈ క్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి రేసులో..ఎనిమిది ఎంపీల్లో ఐదుగురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. బండి సంజయ్, ఈటల రాజేందర్, డీకే అరుణ, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు రేస్‌లో ఉన్నారన్నది బీజేపీ వర్గాల సమాచారం. ఈ ఐదుగురిలో ఎవరికి అధ్యక్ష పదవి కట్టబెట్టాలన్నదానిపై సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు హస్తిన పెద్దలు. అయితే ఫైనల్‌గా ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు పేర్లను ఢిల్లీ పెద్దలు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోని ఎవరి స్థాయిలో వారు లాబీయింగ్ నే అరవింద్, రఘునందన్ రావు..ఇద్దరు పార్టీ పెద్దలకు తమ మనసులోని మాట చెప్పుకుని ఎవరి స్థాయిలో వారు లాబీయింగ్ చేస్తున్నారట. అయితే పార్టీ అధిష్టానం మనసులో ఏముందోనన్న సస్పెన్స్ అంతకంతకూ పెరుగుతోంది.

మరోవైపు బీసీ అజెండాతో ముందుకు వెళ్లాలని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీ పెద్దలకు చెబుతున్నారట. కానీ, పొలిటికల్ సిచ్యువేషన్‌ను దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకుంటామని అధిష్టానం అంటోందట. దాంతో ఈ సారి రాజకీయ అవసరాల కోణంలో తెలంగాణ అధ్యక్ష ఎన్నిక ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. తెలంగాణలో పక్కాగా పొలిటికల్ అవసరాలు తీర్చేలా కొత్త అధ్యక్షుడి సెలక్షన్ ఉంటుందన్న ఢిల్లీ పెద్దలు ఇప్పటికే ఇండైరెక్ట్‌గా చెప్పేశారట. దీంతో ధర్మపురి అరవింద్, రఘునందన్ రావులలో ఎవరిని తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి వరిస్తుందోనన్న ఉత్కంఠ మాత్రం కంటిన్యూ అవుతోంది.

# మెరుగుమాల కాళీకి ఆసుపత్రిలో పరీక్షలు

గుడివాడ కొడాలి నాని ప్రధాన అనుచరుడు మెరుగుమాల కాళీని పోలీసులు ఆస్పత్రికి తరలించారు. గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం కాళీని కోర్టుకు తరలించారు. గుడివాడ టీడీపీ కార్యాలయం, రావి వెంకటేశ్వరరావుపై దాడిలో కాళీ కీలక సూత్రధారిగా ఉన్నాడు. పరారీలో ఉన్న కాళీని నిన్న అస్సాంలో పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

# పవన్ వన్ సైడ్ అవుతున్నారా...



హైదరాబాద్, జనవరి 1 ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బీజేపీకి మిత్రపక్షంగా ఉన్నారు. ఆయన ఏపీలో కూటమి ఏర్పాటు కావడానికి ప్రధాన కారణం. ఒకరకంగా బీజేపీ, టీడీపీని ఒక వేదికపైకి చేర్చడానికి పవన్ కల్యాణ్ ముఖ్య కారణం. పవన్ కల్యాణ్ వల్లనే ఆంధ్రప్రదేశ్ లో కూటమి విజయం సాధించింది. మరోవైపు నేరుగా ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షాలతో సత్సంబంధాలతో పాటు సాన్నిహిత్యం కూడా ఉంది. అలాగే పవన్ కల్యాణ్ అన్నా కూడా ఢిల్లీ పెద్దలకు ప్రేమ, గౌరవం కూడా. పవన్ కల్యాణ్ ను రాజకీయంగా ఎలా ఉపయోగించుకోవాలో కేంద్ర నాయకత్వం కూడా ఆలోచిస్తుంది. అదే సమయంలో దక్షిణ భారత దేశంలో క్రౌడ్ పుల్లర్ గా కూడా పవన్ కల్యాణ్ ను సెంట్రల్ పార్టీ గుర్తిస్తుంది. అయితే పవన్ కల్యాణ్ మాత్రం కాంగ్రెస్ ముఖ్యమంత్రిని వెనకేసుకు రావడం, పొగడ్తలతో ముంచెత్తడం, ప్రశంసలను కురిపించడం ఇప్పుడు ఏపీలోనే కాదు ముఖ్యంగా తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. సంధ్య థియేటర్ లో జరిగిన ఘటనపై పవన్ కల్యాణ్ తొలిసారి మీడియా ముందు స్పందించారు. అయితే ఈ సమావేశంలో రేవంత్ రెడ్డి తప్పేమీ లేదన్నట్లు ఆయన అన్నారు. రేవంత్ స్థానంలో ఎవరున్నా అదే చేసేవారని, రేవంత్ సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని కూడా కొనియాడరు. ఈ ఘటనలో పుష్ప టీం తప్పేనంటూ పవన్ కల్యాణ్ తెగేసి చెప్పారు. అంతేకాదు ఒకరకంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వెనకేసుకు వచ్చారు. అయితే దీనిపై బీజేపీ నేతలు మాత్రం ఒకింత అసహనంతో ఉన్నట్లు తెలుస్తుంది. ముందస్తు బెయిల్ కు యత్నం బీజేపీ నేతలు మాత్రం... పుష్ప ఘటన తర్వాత జరిగిన పరిణామాలపై ఇటు ఏపీ బీజేపీలోని నేతలు, అటు తెలంగాణ బీజేపీ యావత్తూ అల్లు అర్జున్ వైపు నిలబడింది. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా అనేక స్టేట్ మెంట్లు ఇచ్చారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు అల్లు అర్జున్ ను వెనకేసుకు వచ్చారు. ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురంద్రీశ్వరి సయితం కూడా అల్లు అర్జున్ తప్పేమీ లేదని ప్రకటన చేశారు. కానీ ఇందుకు విరుద్ధంగా కూటమిలో ఉన్న పవన్ కల్యాణ్ మాత్రం తప్పు అల్లు అర్జున్ టీందేనని తేల్చి చెప్పడంతో రేవంత్ కు మరింతగా క్రేజ్ పెరిగిందంటున్నారు. ఇప్పటి వరకూ మెగా ఫ్యాన్స్, బన్నీ ఫ్యాన్స్ లో ఒకింత వ్యతిరేకత ఉన్నప్పటికీ పవన్ కల్యాణ్ స్టేట్ మెంట్ తో కొంత మైలేజీ పెరిగిందన్న అభిప్రాయం బీజేపీ నేతల్లో వ్యక్తమవుతుంది. సున్నితమైన అంశంపై... మిత్రపక్షంగా ఉన్నప్పుడు ఒక సున్నితమైన అంశంపై మౌనంగానైనా ఉండాలి. లేదంటే మిత్రపక్షంలోని పార్టీలకు అనుగుణంగా వ్యవహరించాలి. అంతే తప్ప అందుకు విరుద్ధంగా ఒక కాంగ్రెస్ ముఖ్యమంత్రిపై ప్రశంసలు కురిపించడం ఏంటన్న ప్రశ్నలు ఇప్పుడు కమలనాధుల నుంచి వ్యక్తమవుతున్నాయి. అయితే పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్లు మాట్లాడే రకం కావడంతో ఆయన తన మనసులో ఉన్నది ఆఫ్ ది రికార్డులో చెప్పారని, అంటే చిట్ చాట్ లోనే ఆయన ఈ రకంగా స్పందించారని, బహిరంగ వేదికలపై ఎక్కడా ఈ విషయంపై రెస్పాన్స్ కాలేదన్న విషయాన్ని కూడా జనసేన నేతలు గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద మిత్ర పక్షంగా ఉన్న పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతలకు వత్తాసు పలకడంపై ప్రధానంగా తెలంగాణ బీజేపీ నేతలు గుర్రుగానే ఉన్నారు.

# ఆరుహామీల అప్ డేట్ ఏంటంటే,,,

హైదరాబాద్,జనవరి 1,తెలంగాణలో ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను హామీలుగా ఇచ్చింది. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తుంది. ఇప్పటి వరకూ ఆరు గ్యారంటీలలో ఎన్ని అమలయ్యాయి? దానిపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. ఆరు గ్యారంటీలతోనే కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని ముక్తకంఠంతో నేతలందరూ చెప్పడంతో జనం కూడా నమ్మారు. కానీ అందులో కొన్నింటిని ప్రమాణస్వీకారం చేసిన రెండు రోజుల్లోనే అమలు చేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అత్యంత వేగంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని అందరూ భావించారు.డిసెంబరు 7వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తే తొమ్మిదో తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం సూపర్ సక్సెస్ అయింది. ఆర్టీసీలో ఆక్యుపెన్సీ రేటు పెరగడమే కాకుండా అదనపు ఆదాయాన్ని కూడా తెచ్చిపెట్టిందంటున్నారు. అత్యంత వేగంగా ఈ పథకాన్ని గ్రౌండ్ చేయడంతో ఇక ఇచ్చిన హామీలన్నీ అమలవుతాయని అందరూ భావించారు. కానీ తర్వాత హామీల అమలులో కొంత ఆలస్యం జరిగింది. రెండు వందల యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తుకు పెద్దగా రెస్పాన్స్ రావడం లేదంటున్నారు. ఎందుకంటే చాలా మందికి ఈ పథకం అందడం లేదని చెబుతున్నారు. అదే సమయంలో ఎక్కువ మందికి ఈ పథకంలో కోత పెట్టారన్న విమర్శలు కూడా బాగానే వినిపిస్తున్నాయి. రైతు భరోసా విధివిధానాలపై క్లారిటీ ఇచ్చిన మంత్రి కొందరికే అందడంతో... ఇక రైతులకు రెండు లక్షల వరకూ రైతు రుణ మాఫీ కూడా సక్రమంగా అమలుకాలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రెండు లక్షల రుణం కొందరికే అందిందని, అందరికీ అందలేదని అనేక ప్రాంతాల్లో రైతులు ఆందోళనకు కూడా దిగారు. తాజాగా రైతు భరోసా నిధులను కూడా సంక్రాంతికి విడుదల చేస్తామని చెప్పారు. దీనిపై విధివిధానాలు ఇంకా నిర్ణయించలేదు. కానీ అందుతున్న సమాచారాన్ని బట్టి ఈ పథకం కింద కూడా అందరికీ అందేది లేదన్నది అర్థం అవుతుంది. కొందరికిపెట్టి మరికొందరికి గతంలో వచ్చేసొమ్ములు రాకుంటే వారంతా వ్యతిరేకమయ్యే అవకాశముందన్నఆందోళనవ్యక్తమవుతుంది. అదే ఇప్పుడు కాంగ్రెస్ నేతల్లో టెన్షన్ ప్రారంభమయింది. పథకాలను అమలు చేస్తున్నారు సరే.. అందరికీ కాకుండా కొందరికే అందడంపై పార్టీలోనే కొంత అసంతృప్తులు వినపడుతున్నాయి.

01. మహాలక్ష్మి పథకం
ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్ – అమలు చేశారు
ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం – అమలు చేశారు
మహిళలకు నెలకు రెండు వేలు – అమలు కాలేదు

02. రైతుల కోసం
వరి రైతులకు ఐదు వందల బోనస్ – అమలు చేశారు
రెండు లక్షల రుణ మాఫీ – అమలు చేశారు
రైతు భరోసా – సంక్రాంతికి అమలు

03. గృహజ్యోతి
ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్లు విద్యుత్తు ఉచితం – అమలు చేశారు

04. పేదల కోసం
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం –సంక్రాంతి నుంచి అమలు

05. యువ వికాసం
ఐదు లక్షల విద్యాభరోసా కార్డు – అమలు చేయాలి

06. వృద్ధుల కోసం
పింఛనును నాలుగు వేలకు పెంపు – అమలు చేయాలి

# గ్రాడ్యుయేట్ ఎన్నికకు గులాబీ దూరమేనా

కరీంనగర్, జనవరి 1,ఎన్నిక ఏదైనా.. రాష్ట్రంలో ఏ మూలన ఏ పోస్ట్‌కు ఎలక్షన్స్ జరిగినా..ఒకప్పుడు గులాబీ పార్టీ హవానే వేరు. బీఆర్ఎస్ పార్టీకి పోటీగా అభ్యర్థిని బరిలోకి దింపాలంటేనే ఆలోచించే పరిస్థితి. సీన్ కట్ చేస్తే ఇప్పుడదే పార్టీ..పోటీ చేయాలా వద్దా అని డైలమాలో ఉందట. కంచుకోటగా ఉన్న ఆ నాలుగు జిల్లాల్లో వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కంటెస్ట్ చేయొద్దని భావిస్తోందట. ఆశావహులు ఉన్నా..టికెట్ కోసం నేతలు పోటీ పడుతున్నా.. అధిష్టానం మాత్రం రుకో జర సబర్ కరో అంటోందట.మార్చిలో కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటుకు ఎన్నికలు రాబోతున్నాయి. ఆ సీటులో సీనియర్ నేత జీవన్‌రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. గతంలో ఈ సీటును రెండుసార్లు గెలుచుకుంది బీఆర్ఎస్. కానీ ఇప్పుడు పోటీ చేయాలంటేనే ఆలోచిస్తోంది.తెలంగాణ ఉద్యమ సమయంలో కోరి మరీ ఎన్నికలను తెచ్చుకున్న గులాబీ పార్టీ అపోజిషన్‌లోకి వచ్చేసరికి డీలా పడిపోయింది. అంతేకాదు వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫైట్‌లో ఓటమి..లోక్‌సభ ఎన్నికల్లో పరాభవంతో..కారు రూట్ మార్చినట్లు కనిపిస్తోంది. పోటీ చేసి ఓడిపోతే..పార్టీ వీక్ అయిందన్న టాక్ పోతుంది..అందుకే పోటీనే చేయకపోతే బెటరనే ఆలోచన చేస్తున్నారట గులాబీ బాస్.కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ మండలి సభ్యుల ఎన్నికలు, కరీంనగర్ స్థానిక సంస్థల కోటా మండలి ఎన్నికలు వచ్చేనెల మార్చి నాటికి పూర్తి కావాల్సి ఉంది. శాసనమండలి ఎన్నికలు కావడంతో సిట్టింగ్ శాసన మండలి సభ్యుల పదవీకాలం పూర్తికాకముందే ఈ ఎన్నికలను ఎన్నికల సంఘం పూర్తి చేస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఈ మూడు సీట్లలో పోటీపై గులాబీ పార్టీ ఓ నిర్ణయానికి రాలేకపోతోంది.ప్రస్తుత రాజకీయ పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగానే ఉండాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎంతోమంది ఆశావహులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నా..పార్టీ పెద్దలు మాత్రం ఈ వ్యవహారంపై దృష్టి పెట్టకపోవడంతో నేతలు కూడా ఆశలు వదులుకుంటున్నట్లు తెలుస్తోంది.సాధారణ ఎన్నికలతో పోలిస్తే అతి తక్కువ మంది ఓటర్లు ఉండే ఈ ఎన్నికల్లో పోటీ చేసినా సానుకూల ఫలితాలు దక్కే అవకాశం లేదని గులాబీ పార్టీ అంచనా వేస్తుందట. ఈ స్థానాల్లో ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ప్రాతినిధ్యం లేకపోయినా..ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ చేసినా విజయం దక్కించుకోలేమన్న అభిప్రాయంతో గులాబీ దళపతి ఉన్నట్లు టాక్. అందుకే పోటీకి దూరంగా ఉండాలన్న సంకేతాలు ఇచ్చారని తెలుస్తోంది.కొంతమంది ఆశావాహులు పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియలో చురుకుగా పాల్గొన్నా..పార్టీ నిర్ణయం తీసుకోకపోవడంతో డిఫెన్స్‌లో పడ్డట్టు తెలుస్తుంది. పార్టీ అధికారికంగా అభ్యర్థిని అనౌన్స్ చేసి సహకరిస్తేనే పోటీకి తాము సిద్ధమన్న అభిప్రాయాన్ని కొంతమంది నేతలు వ్యక్తం చేస్తున్నారు.ఇక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విషయం ఇలా ఉంటే..స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ప్రభావం చూపించకపోవచ్చని గులాబీ పార్టీ నేతలు భావిస్తున్నారట. ఈ కారణంగానే ఎన్నికలకు దూరంగా ఉండాలన్న అభిప్రాయంతో బీఆర్ఎస్ అధినేత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేసరికి గులాబీ పార్టీ అధిష్టానం ఆలోచన మారుతుందా..లేక పోటీకే దూరంగానే ఉంటారా అన్నది వేచి చూడాలి.

# మూసీ పనులు మళ్లీ ప్రారంభం

హైదరాబాద్, జనవరి 1,మూసీ ప్రాజెక్టు ఊసే ఈ మధ్య కాలంలో వినిపించడం లేదు. మూసీ నది ప్రక్షాళన చేపట్టాలని భావించిన తెలంగాణ ప్రభుత్వం అందుకు అనుగుణంగా అడుగులు వేసింది. కొన్ని రోజులు జీహెచ్ఎంసీ అధికారులు హడావిడి చేశారు మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లకు నోటీసులు అందించారు. కొన్ని ప్రాంతాల్లో ఇళ్లేను ఖాళీ చేయించారు. వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించి అక్కడకు తరలించగలిగింది. ఇక ప్రాజెక్టు ఊపందుకుంటుందన్న సమయంలో కొద్ది రోజుల నుంచి ఆ ప్రాజెక్టు గురించి ఇటు అధికారులు కానీ, ఇటు ప్రభుత్వం కానీ పట్టించుకోలేదు. న్యాయపరమైన చిక్కులు ఎదురుకావడంతో పాటు పూర్తి స్థాయిలో ఒకేసారి మూసీ నదీ పరివాహక ప్రాంతంలో నివాసాలను తొలగించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కనిపిస్తుంది. సంక్రాంతి తర్వాత పనులు ప్రారంభమవుతాయని తెలుస్తోంది. మూసీ నదీ పరివాహక ప్రాంతంలో ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి ఇప్పటికే డబుల్ బెడ్ రూం ఇళ్లను ప్రభుత్వం కేటాయిస్తూ వస్తుంది. దీంతో కొత్త ప్రతిపాదనలను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. పేదలయితే డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించడం ఇప్పటికే నిర్ణయం అయిపోయింది. దీనిపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. అలాగే కొన్ని ప్రాంతాల్లో సొంత భవనాలను నిర్మించుకుని ఏళ్ల తరబడి నివాసముంటున్నారు. వారికి అన్ని అనుమతులున్నాయి. అలాంటి వారిని అక్కడి నుంచి వారి అనుమతితోనే భవనాలను కూల్చి వేయాలన్న ఆలోచనతో రేవంత్ సర్కార్ ఉన్నట్లు అధికారిక సమాచారం. కొత్త ఏడాదిలో మూసీ నది పునరుజ్జీవం పనులు ప్రారంభం చేసేందుకు సిద్ధమయ్యారు ఇందుకోసం తొలి నాళ్లలో ప్రస్తుతముంటున్న భవనానికి సమీపంలోనే ప్రభుత్వ స్థలం ఉంటే రెండు వందల గజాల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. కానీ మరో ప్రతిపాదన కూడా తెరమీదకు వచ్చింది. మూసీ నిర్వాసితులకు అండగా ఉండేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమయింది. అందులో భాగంగా భూసేకరణ చట్టంప్రకారం పరిహారంతో పాటు బాధితుల కోసం 15వేల ఇళ్లను కేటాయించనుంది. దీంతో పాటు బాధితులు ఇల్లు కట్టుకునేందుకు అవుటర్ రింగ్ రోడ్డు చుట్టూ 150 గజాల స్థలం ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనతో వస్తే నిర్వాసితులు అంగీకారం తెలిపే అవకాశముందని ప్రభుత్వం అంచనా వేస్తుంది. మొత్తం మీద మరికొన్ని రోజుల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూసీ ప్రాజెక్టును మళ్లీ యాక్టివ్ చేసి నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న నివాస భవనాలను కూల్చివేసే ప్రక్రియను ప్రారంభిస్తారని తెలిసింది.

# కార్పొరేషన్ రద్దు దిశగా అడుగులు

## అప్పుల కోసం,,, కార్పొరేషన్లు...5 కార్పొరేషన్లు...95 వేల కోట్లు

హైదరాబాద్,జనవరి 1, అప్పు చేయడం తప్పు కాదు.. అవసరం ఉన్నప్పుడు చేయాల్సిందే. అవసరాలు తీర్చుకోవాల్సిందే. అంతే బాధ్యతగా తిరిగి చెల్లించాల్సిందే. ఇదే చాణక్యనీతి చెబుతున్న మాట. కానీ తాహతుకు మించి చేసే అప్పులు పెను నష్టాన్ని కలిగిస్తాయి. గత కేసీఆర్ ప్రభుత్వం ఇదే చేసింది. దొరికిన చోటల్లా అప్పులు చేసింది. అభివృద్ధి చేయడానికే అప్పులు చేశామన్న మాట ఆనాడు వినిపించారు. కానీ మార్కెట్లో ఉన్న వడ్డీల కంటే అధిక వడ్డీలకు అప్పులు తీసుకురావడం ఒక తప్పు.అప్పుల కోసమే కార్పొరేషన్లు సృష్టించి ఎడా పెడా బాకీలు తెచ్చింది గత కేసీఆర్ సర్కార్. ఇప్పుడు అవి గుదిబండగా మారాయి. అప్పుల కుప్పగా అయ్యాయి. అందుకే వాటిలో ఏవి ఉండాలో ఏవి ఊడాలో డిసైడ్ చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అదే చేస్తోంది. అప్పుల కుప్పగా మారిన కార్పొరేషన్ల లిస్టు రెడీ చేసింది. ఏవి సొంతంగా రెవెన్యూ జెనరేట్ చేసుకుని లాభాల్లో ఉన్నాయి.. ఏవి నిండా మునిగాయో లిస్టు రెడీ చేసింది. ఆ ప్రకారంగా వాటిని మూసేసేందుకు సిద్ధమవుతోంది. నిజానికి ప్రభుత్వ ఖజానాను ఫుట్ బాల్ మాదిరి ఆడుకోవడం కరెక్ట్ కాదు.రాష్ట్రంలో చాలా కార్పొరేషన్ల పరిస్థితి దినదినగండం నూరేళ్ల ఆయుష్షు అన్నట్లుగా తయారైంది. సో వాటికి చెక్ పెట్టేలా లిస్ట్ రెడీ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వ నిధులు వృధా అవుతూ ఎలాంటి ఉపయోగం లేని వాటికి గుడ్ బై చెప్పబోతోంది. అందులోని ఉద్యోగులను ఇతర సంస్థల్లో విలీనం చేయాలన్న ఆలోచన చేస్తున్నారు. అటు ఎస్సీఎస్టీబీసీ కార్పొరేషన్లను మరింత బలోపేతం చేయడం, రెవెన్యూ ఎక్కువ జెనరేట్ చేస్తున్న వాటికి మరింతగా బూస్టప్ ఇచ్చేలా రేవంత్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది.తెలంగాణలో ప్రస్తుతం 90కి పైగా కార్పొరేషన్లు ఉన్నాయి. ఇందులో ఐదారు తప్ప మిగతా కార్పొరేషన్లకు ఎలాంటి ఇన్ కమ్ లేదు. కేవలం నామ్ కే వాస్తేగా నడుస్తున్నాయి. ఇందులోనూ ఎక్కువ కార్పొరేషన్లు రాజకీయ నిరుద్యోగుల పదవుల భర్తీ కోసం, ప్రభుత్వానికి అప్పులు తెచ్చి పెట్టేందుకు మాత్రమే ఉపయోగపడ్డాయి. సో ఓవరాల్ గా చూస్తే కార్పొరేషన్ల ద్వారా గత కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న మొత్తం అప్పులు 2 లక్షల 82వేల 84 కోట్లుగా ఉంది. ఇది మొత్తం తెలంగాణ రాష్ట్ర అప్పులో 42 శాతంగా ఉందంటే ఏ స్థాయి కుప్ప జమైందో అర్థం చేసుకోవచ్చు.ఇందులో ప్రభుత్వం హామీ ఇచ్చి, తీర్చాల్సిన అప్పులు ఒక లక్షా 27 వేల 208 కోట్లుగా ఉంది. అలాగే గత ప్రభుత్వ షూరిటీలతో అప్పులు తీసుకుని, వాటిని తీర్చే బాధ్యత కార్పొరేషన్ల మీద ఉన్నవి 95 వేల 462 కోట్ల రూపాయలు. అంతే కాదు ఇవన్నీ చాలవన్నట్లుగా కార్పొరేషన్లు సొంతంగా బాకీలు చేసి, తామే తీర్చే అప్పులు 59వేల 414 కోట్లుగా ఉంది. అయితే ఈ కార్పొరేషన్లకు ఇన్ కమ్ లేక వీటి అప్పులను కూడా సర్కారీ ఖజానా నుంచే చెల్లించాల్సిన పరిస్థితి దాపురించింది. ఉన్న కార్పొరేషన్లలో 90 శాతం కార్పొరేషన్లు అప్పుల ఊబిలోనే ఉన్నాయి. కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా అప్పుల విషయంలో గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు ప్రస్తుత ప్రభుత్వానికి తలకుమించిన భారంగా మారింది. అందుకే వాటిని సెట్ రైట్ చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ రెడీ చేస్తోంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇది ప్రజల భారాన్ని తగ్గించడం కోసమే. ప్రజల సంక్షేమం బాగుండాలంటే ముందుకు అధిక మిత్తీలకు తెచ్చిన అప్పుల్ని క్లియర్ చేసేయాల్సిన పరిస్థితి ఉంది.ప్రజా ధనాన్ని పకడ్బందీగా వాడాలి. ఎక్కడా రూపాయి వేస్ట్ కావొద్దన్నదే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. వాటిని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించాలన్న కాన్సెప్ట్ తో రేవంత్ ప్రభుత్వం పనిచేస్తోంది. అందులో భాగంగానే ఇప్పటికే గుదిబండగా ఉన్న లోన్ల రీస్ట్రక్చరింగ్ పై నజర్ పెట్టింది. అధిక వడ్డీలకు తెచ్చిన లోన్లపై టాప్ అప్ ల జోలికి వెళ్లడం లేదు. ఇంటి కోసం హోమ్ లోన్ తీసుకునే వారిలో కొందరు టైమ్ కంటే ముందుగానే తమ చేతికి డబ్బు అందినప్పుడల్లా ప్రిన్సిపుల్ అమౌంట్ కడుతుంటారు. లోన్ త్వరగా క్లియర్ చేసుకునే పనిలో ఉంటారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా అదే పని చేస్తోంది.తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ, టూరిజం డెవలమెంట్ కార్పొరేషన్, బేవరేజెస్ కార్పొరేషన్, జెన్‌కో, ట్రాన్స్‌కో, సివిల్ సప్లయ్స్, ఫారెస్ట్ డెవలప్ మెంట్, మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్లు, సింగరేణి వంటివి తమంతట తాము సెట్ చేసుకునే పరిస్థితిలో ఉన్నాయి. అంటే వాటికి వివిధ మార్గాల ద్వారా వచ్చే నిధులను జీతాలు, నిర్వహణ ఖర్చుల కోసం వాడుకుంటున్నాయి. ప్రభుత్వంపై ఆధారపడే పరిస్థితిలో లేవు.నిరుద్యోగులకు ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి చూపాల్సిన సెట్విన్ అనే కార్పొరేషన్ పూర్తిగా ఉనికి కోల్పోయింది. ఫిల్మ్ అండ్ టెలివిజన్, థియేటర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ తో పాటు ట్రాక్టర్లు, హార్వెస్టర్లు కొనుగోలు చేసి రైతులకు అందించే ఆగ్రోస్ వంటివి నిధుల్లేక ఖాళీగా చేతులెత్తేసి రెడీగా ఉన్నాయి. ఆయిల్ ఫెడ్, మార్క్ ఫెడ్, హాకా వంటి సంస్థలకు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తోంది. వీటితో పాటే స్టేట్ హ్యాండి క్రాఫ్ట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్టేట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్, విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, మేదర కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్,ట్యాడీ టాపర్స్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్..మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, వుమెన్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, వికలాంగుల కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ యోగాధ్యయన పరిషత్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్, లెదర్ ఇండస్ట్రీస్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్, ఆగ్రోస్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, వేర్‌హౌసింగ్ కార్పొరేషన్, ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు, టెక్స్‌టైల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, లైవ్‌స్టాక్ డెవలప్మెంట్ ఏజెన్సీ, అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్, సెట్విన్, ట్రైకార్, తెలంగాణ ఫుడ్స్ వంటివి ఉన్నాయి. ఇలాంటి సంస్థలపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని అనుకుంటోంది. ఏం చేస్తే ఇవి ఉపయోగపడుతాయి? ఎలా చేయాలన్నది ఫైనల్ కాల్ తీసుకోబోతున్నారుఅసలు ఆదాయమే లేని కార్పొరేషన్లను ఏర్పాటు చేయడమే కాకుండా వాటి నుంచి ఎక్కువ వడ్డీతో అప్పులు తీసుకుంది గత సర్కారు. మొత్తం కార్పొరేషన్ల అప్పులు ఒక ఎత్తు అయితే? ఐదు కార్పొరేషన్లవే ఏకంగా 95 శాతం బాకీలున్నాయి. అందులో నెంబర్ వన్ లాస్ కంపెనీ కాళేశ్వరం కార్పొరేషన్. ఆ తర్వాత డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్, వాటర్ రీసోర్స్ కార్పొరేషన్, హౌసింగ్ కార్పొరేషన్, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, గొర్రెల కార్పొరేషన్ వంటివి ఉన్నాయి.ఇవే 95 శాతం అప్పులు తెచ్చుకున్నాయి. తెస్తే తెచ్చాయి.. కానీ మార్కెట్ లో ఒక వడ్డీ రేటు ఉంటే అంతకంటే ఎక్కువ పెట్టి తేవడంలో లాజిక్స్ ఏంటన్నది తేల్చే పనిలో ఉన్నారు. మార్కెట్ లో ఇంట్రెస్ట్ రేట్ యావరేజ్ గా 7.63 శాతంగా ఉంది. కానీ ఏకంగా 10.49% వడ్డీతో లోన్లు తెచ్చింది గత సర్కార్. ఇలా ఎవరైనా చేస్తారా? ఇది ఎంత గుదిబండో అర్థం చేసుకోలేకపోయారా? ఓన్లీ అడిగినంత అప్పులు ఇస్తే చాలు అనుకున్నారా?కాళేశ్వరం కార్పొరేషన్ పై 9.69% ఇంట్రెస్ట్ రేటుతో 74 వేల 599 కోట్ల రూపాయలు అప్పు చేశారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ కార్పొరేషన్ పై 9.48% వడ్డీ రేటుతో 20,200 కోట్లు అప్పులు చేశారు. వాటర్ రీసోర్స్ కార్పొరేషన్ పై అత్యధికంగా 10.49% ఇంట్రెస్ట్ తో 14 వేల 60 కోట్ల రూపాయలు బాకీలు తెచ్చారు. ఇది ప్రభుత్వ ఖజానాపై ఎంతలా భారం మోపుతోందో ప్రస్తుత ప్రభుత్వానికి అర్థమవుతోంది. ఇక హౌసింగ్ కార్పొరేషన్ పై 9 వేల కోట్లు, రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పై 2,951 కోట్ల రుణాలు ఉన్నాయి.గొర్రెల కార్పొరేషన్ కింద గత ప్రభుత్వం గొర్రెల స్కీం కోసం 4 వేల కోట్లు, చేపల కోసం మరో 600 కోట్ల అప్పు చేసింది. ఇక హాస్పిటల్స్ నిర్మాణాల కోసం కూడా 3,535 కోట్లు కార్పొరేషన్ల కిందనే బాకీలు తీసుకుంది. అయితే ఇందులో హౌసింగ్ వంటి వాటికి కచ్చితంగా రుణాలు తీసుకోవాల్సినవే. అయితే ఎక్కువ వడ్డీ రేట్లకు బాకీలు తేవడమే ఇప్పుడు ఖజానాను ఖతం చేస్తోంది. తెలంగాణలో కార్పొరేషన్లు ఎలా అప్పుల ఊబిలో ఉన్నాయో చూశాం కదా. వీటితో రోజులు గడిచేకొద్దీ నష్టాలే తప్ప లాభాలు ఉండవు. అందుకే కార్పొరేషన్లను సెట్ చేయడం, లోన్లను రీస్ట్రక్చర్ చేయడం, సాధ్యమైనంత వరకు అసలు, బాకీలు తీర్చుకుంటూ వెళ్లడమే రేవంత్ సర్కార్ టార్గెట్ గా పెట్టుకుంది. సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ అధిక వడ్డీలకు కేసీఆర్ తెచ్చిన ఈ లోన్ల రీ స్ట్రక్చరింగ్ పై రిక్వెస్టులు చేస్తూ వస్తున్నారు. కొంత వరకు సక్సెస్ అయ్యారు కూడా. ఓవైపు గత ప్రభుత్వం సృష్టించిన అప్పుల విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించే ప్రయత్నాలు చేస్తుంటే విపక్షం మాత్రం ఇప్పటి ప్రభుత్వమే అప్పుల మీద అప్పులు చేస్తోందని విమర్శలు చేయడమే విడ్డూరం.

# సినిమా





## మార్చిలో మహేష్ బాబు షూటింగ్ షురూ



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు – రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కనున్న చిత్రం త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సినిమా 2024లోనే మొదలవుతుందని భావించారు. కానీ రాజమౌళి నెమ్మదిగా ప్రీ–ప్రొడక్షన్ పనులు చేశారు. తాజాగా రాజమౌళి విశాఖ సమీపంలోని బొర్రా గుహలను సందర్శించారు. అక్కడ కొన్ని కీలకమైన సన్నివేశాలు తీసే ఆలోచనలో ఉన్నారని సమాచారం. రాజమౌళి ఇటీవల కెన్యా కూడా వెళ్లారు. అక్కడ కొన్ని లొకేషన్లను ఎంపిక చేశారు. ఈ సినిమాని అడ్వెంచర్ థ్రిల్లర్‌గా తీయనున్నారు.అందుకే ఇలాంటి లొకేషన్లు వెతుకుతున్నారు. ఆఫ్రికాకి చెందిన విల్బర్ స్మిత్ రాసిన నవలల ఆధారంగా రాజమౌళి ఈ సినిమాని తీస్తున్నారు. మహేష్ బాబు ఇందులో ఇండియానా జోన్స్ తరహా పాత్రలో కనిపిస్తారు. రాజమౌళి ఈ సినిమా కోసం ప్రియాంక చోప్రాని తీసుకోవాలని భావిస్తున్నారు అని బాలీవుడ్ మీడియా కథనాలు. కీరవాణి సంగీతం అందించే ఈ సినిమాలో హాలీవుడ్ తారలు కూడా నటిస్తారు. ఈ ఏడాది కాలంలో ఆయన రాజమౌళితో ప్రయాణిస్తూ స్క్రిప్ట్ చర్చల్లో పాల్గొన్నారు. అంతేకాకుండా లుక్ టెస్ట్ కోసం వర్క్ షాప్‌లోనూ పాల్గొన్నారు. రాజమౌళితో సినిమా కోసం మహేష్ బాబు మొత్తంగా మూడు ఏళ్లు కేటాయించాల్సి రావచ్చు అంటున్నారు. మహేష్ బాబుతో రాజమౌళి తీయబోతున్న సినిమాను రెండు పార్ట్‌లుగా ప్లా న్ చేస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ 2025 మార్చిలో ప్రా రంభం కానుంది. మొదటి పార్ట్‌ను 2026లో, రెండో పార్ట్‌ను 2028లో విడుదల చేస్తారనే వార్తలు వస్తున్నాయి. అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది.

## రామ్ ఏంటి ఇలా మారిపోయాడు..




రామ్ పోతినేని ఇటీవల డబల్ ఇస్మార్ట్ తో వచ్చి పరాజయం చూశాడు. అంతకుముందు వచ్చిన స్కంద సినిమా కూడా కలెక్షన్స్ వచ్చినా హిట్ టాక్ రాలేదు. దీంతో మాస్ సినిమాలకు దూరమయి మళ్ళీ తనకి కలిసొచ్చిన లవ్ జానర్ కి వెళ్ళిపోయాడు. ఇటీవల మహేష్ దర్శకత్వంలో రామ్ పోతినేని 22 వ సినిమా అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే రామ్ 22వ సినిమా నుంచి ప్రీ లుక్స్ వదిలి అందులో రామ్ క్యారెక్టర్ పేరు సాగర్ అని ప్రకటించారు. తాజాగా న్యూ ఇయర్ సందర్భంగా ఈ సినిమా నుంచి హీరో హీరోయిన్ ఉన్న పోస్టర్ రిలీజ్ చేసి మన సాగర్ గాడి లవ్వు మహాలక్ష్మి అంటూ ఈ సినిమాలో హీరోయిన్ గా చేస్తున్న భాగ్యశ్రీ భోర్సే ని పరిచయం చేసారు.

ఈ పోస్టర్ లో వర్షం పడుతుంటే రామ్ భాగ్యశ్రీ చున్నీతో తుడుచుకుంటున్నట్టు ఉంది. అయితే ఇందులో రామ్ మీసాలు గడ్డం తీసేయడంతో ఓ కొత్త లుక్ లో కనపడుతున్నాడు. గతంలో గడ్డం లేకుండా చాలా సినిమాల్లో ఉన్నాడు కానీ ఇందులో మీసం కూడా తీసేయడంతో అసలు ఇతను రామేనా అని సందేహం కలుగుతుంది. ఈ లుక్ లో రామ్ కాస్త డిఫరెంట్ గా ఉన్నాడు. మరి సినిమా రిలీజ్ అయ్యాక చూడాలి రామ్ ఎలా ఉంటాడో. ఇక ఈ సినిమా పీరియాడిక్ లవ్ స్టోరీ అని పోస్టర్స్ చూస్తుంటే తెలుస్తుంది. త్వరలోనే సినిమా టైటిల్ అనౌన్స్ చేయనున్నారు.

## 'నా గుండె జారిపోయిందే..'

'వరుణ్ రాజ్ హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న సినిమా 'పోకిరి'. మమతా హీరోయిన్. వికాస్ దర్శకులు. వరుణ్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి మొదటి పాటని విడుదల చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డైరెక్టర్ వికాస్ మాట్లాడుతూ, 'మేం కథ రాసుకున్నప్పటి నుంచే 'పోకిరి' అనే టైటిల్ అనుకున్నాం. ఈ సినిమా బాగా హిట్ అవుతుందని నమ్ముతున్నాం' అని అన్నారు. 'ఈ సినిమాతో గట్టిగా హిట్ కొడతాం. ఈ సినిమా హిట్ అవుతుందని మాకు కాన్ఫిడెన్స్ ఉంది. నేను పవన్ కళ్యాణ్‌కే కాదు, చిరంజీవి, మహేష్ బాబుకి కూడా అంతే అభిమానిని. ఈ సినిమా టైటిల్ లోనే దమ్ముంది. 'పోకిరి'కి ఓనర్ మహేష్ బాబే. మేమంతా అభిమానులం అంతే' అని హీరో, నిర్మాత వరుణ్ రాజ్ చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ ఉదరు కిరణ్ మాట్లాడుతూ, 'ఈ సినిమాకి పని చేయడం చాలా సంతోషంగా ఉంది. నేను మాట్లాడటం కన్నా నా మ్యూజిక్ మాట్లాడితే బాగుంటుంది అని ఆశిస్తున్నాను. మా సినిమా హిట్ కావడం ఖాయం' అని తెలిపారు.

## డార్లింగ్ పిలుపు!

తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ వ్యతిరేకంగా ఎప్పట్నుంచో ప్రచారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయినా సరే ఈ డ్రగ్స్ నిర్మూలన సాధ్యపడటంలేదు. నిత్యం ఎక్కడో ఒక్కచోట డ్రగ్స్ సరఫరా, వినియోగిస్తున్నారనే వార్తలు వింటూనే ఉన్నాం.తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ వ్యతిరేకంగా ఎప్పట్నుంచో ప్రచారం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయినా సరే ఈ డ్రగ్స్ నిర్మూలన సాధ్యపడటంలేదు. నిత్యం ఎక్కడో ఒక్కచోట డ్రగ్స్ సరఫరా, వినియోగిస్తున్నారనే వార్తలు వింటూనే ఉన్నాం. అయితే దీని నిర్మూలను సీఎం రేవంత్ అనేక ప్లాన్ రూపొందించిన విషయం తెలిసిందే. అందులో ముఖ్యంగా టాలీవుడ్ హీరోలు తమ వంతుగా ఈ డ్రగ్స్ నిర్మూలను వ్యతిరేకంగా ప్రచారం చేయాలని షరతు విధించారు. అందుకు లోబడి ప్రతి ఒక్కరూ తమ సినిమాలు రిలీజ్‌కు ముందు ఎదో విధంగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ లిస్టులో చిరంజీవి, ఎన్టీఆర్, అల్లు అర్జున్ ఉన్నారు. తాజాగా ప్రముఖ నటుడు, పాన్ ఇండియా హీరో ప్రభాస్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఒక వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో ప్రభాస్ డ్రగ్స్ వ్యతిరేకంగా పిలుపునిచ్చారు. "మనల్ని ప్రేమించే మనుషులు, మన కోసం బ్రతికే మన వాళ్లు ఉన్నప్పుడు ఈ డ్రగ్స్ అవసరమా డార్లింగ్స్" అని ప్రభాస్ ప్రశించారు. డ్రగ్స్‌కు ఎవరైనా బానిసలు అయితే టోల్ ఫ్రీ నెంబర్ 8712671111కు కాల్ చేయమని డార్లింగ్ హీరో వీడియోలో కోరారు. అంతేకాకుండా డ్రగ్స్ గురించి తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని ప్రభాస్ ఆ వీడియోలో కోరారు.రెబల్‌స్టార్ ప్రభాస్ ప్రస్తుతం మారుతీ డైరెక్షన్‌లో 'ది రాజా సాబ్' సినిమా చేస్తున్నా సంగతి తెలిసిందే.



## గేమ్ ఛేంజర్ జాక్ పాట్



నిన్న రాత్రి నూతన సంవత్సర సందర్భంగా ఏదైనా కానుక ఇవ్వాల్సింది పోయి అజిత్ అభిమానులకు ఏకంగా షాక్ ఇచ్చింది లైకా ప్రొడక్షన్స్. విడాముయార్చిని పొంగల్ కి విడుదల చేయడం లేదని ప్రకటించడంతో ఒక్కసారిగా తలా ఫ్యాన్స్ ఏమనాలో అర్థం కాని పరిస్థితికి వెళ్లిపోయారు. ఎందుకంటే ఈ సినిమా కోసమే భారీ అంచనాలున్న గుడ్ బ్యాడ్ అగ్లీని మైత్రి సంస్థ వాయిదా వేసుకుంది. తీరా చూస్తే ఇప్పుడదేదో సామెత చెప్పినట్టు ఉన్నది పోయింది లేనిది పోయిందిలా సీన్ రివర్స్ అయ్యింది. దీంతో కోలీవుడ్ సంక్రాంతికి సరైన పెద్ద స్టార్ హీరో సినిమా లేకపోవడం అక్కడి బాక్సాఫీస్ కు షాకే.ఇది రామ్ చరణ్ కు గొప్ప ప్రయోజనం కలిగించనుంది. ఎందుకంటే గేమ్ ఛేంజర్ కు తమిళనాడులో థియేటర్లు ఏ మేరకు దొరుకుతాయనే దాని మీద అనుమానాలు లేకపోలేదు. అజిత్ బొమ్మ బరిలో ఉంటే ఎగ్జిబిటర్ల మొదటి ప్రాధాన్యం అదే అవుతుంది. కానీ ఇప్పుడు లేదు కాబట్టి ఆటోమేటిక్ గా ఆర్ఆర్ఆర్ హీరో, శంకర్ డైరెక్టర్ కాంబోకు క్రేజ్ పెరుగుతుంది. ఇప్పటికే చెన్నై వర్గాల్లో గేమ్ ఛేంజర్ గురించిన ఇన్ సైడ్ రిపోర్ట్స్ చాలా పాజిటివ్ గా కనిపిస్తున్నాయి. అదే కనక నిజమైతే మంచి ఓపెనింగ్స్ తో పాటు పుష్ప 2 తరహాలో పెద్ద రన్ దక్కే అవకాశాలు పెరుగుతాయి. ఇదంతా దిల్ రాజుకు కలిసొచ్చే అంశమే. సో చరణ్ ఫ్యాన్స్ నిశ్చితంగా ఉండొచ్చు. అయితే కాంపిటీషన్ అస్సలు లేదని కాదు. జనవరి 10 అరుణ్ విజయ్ వనంగానన్ వస్తోంది. విడాముయార్చి తప్పుకోవడం ముందే గుర్తించి రెండు రోజుల క్రితం అనౌన్స్ మెంట్ ఇచ్చారు. దర్శకుడు బాలా కావడంతో దీని హైప్ ని తక్కువంచనా వేయలేం.

## అభిమానులు తీరు మార్చుకోవాలి



అభిమానులు తనపై చూపే ప్రేమ తీరును మార్చుకోవాలని యశ్ విజ్ఞప్తి చేశారు. జనవరి 8న యశ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా బహిరంగంగా వేడుకలు చేయొద్దని అభిమానులని కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'కొత్త సంవత్సరం వస్తుందంటే మనం కొత్త నిర్ణయాలు తీసుకోవాలి. జీవితంలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించాలి. ఎన్నో ఏళ్లుగా మీరంతా నాపై చూపిస్తున్న అభిమానం అసాధారణమైంది. ఆ క్రమంలో దురదృష్టవ శాత్తూ కొన్ని సంఘటనలు జరిగాయి. ముఖ్యంగా నా బర్త్‌డే సెలబ్రేషన్స్ విషయంలో.. మీ అభిమానాన్ని, ప్రేమను గ్రాండ్ ఈవెంట్స్‌తో చూపే ప్రయత్నం చేయొద్దు. మీరంతా సురక్షితంగా ఉండడం, అనుకున్న లక్ష్యాలు చేరుకోవడం, ఆనందంగా ఉండడమే నాకు పెద్ద బహుమతి. మీరు హృదయపూర్వకంగా చెప్పే శుభాకాంక్షలు నాలో స్ఫూర్తి నింపుతాయి' అని పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా అభిమానులందరికీ ముందుగానే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## 'ఓ చెలియా..' మంచి ప్రేమకథా చిత్రం

'ఓ చెలియా..' సినిమాలో మాకు అవకాశం రావటం ఎంతో మంచి పరిణామం. మేము ఎంతో కష్టపడి ఈ సినిమాలో నటించాం. స్క్రీన్‌ప్లే కూడా బాగా వస్తుందని నమ్ముతున్నాం. నేటి యువతరానికి మంచి సందేశాన్ని ఇచ్చే ప్రేమకథా చిత్రమిది. కుటుంబ ప్రేమకథా చిత్రంగా నిలుస్తుంద నటంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాత రూపశ్రీ, దర్శకుడు రాజశేఖర్‌రెడ్డిలు నాణ్యతాప్రమాణాల విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో కష్టపడి చేస్తున్నారు. మా వంతుగా మేము నటన విషయంలో చాలా కాన్ఫిడెన్స్‌గా పనిచేశాం. చిత్రాన్ని ఆదరించాలని ప్రేక్షకులను కోరుతున్నాం' అని నటుడు నాగ ప్రవణ్, నటి కావేరీ అన్నారు. ఎస్ఆర్ఎస్ మూవీస్ పతాకంపై ప్రొడక్షన్ నం.1గా నిర్మితమవుతున్న సినిమా 'ఓ చెలియా..' నటుడు నాగ ప్రవణ్, కావేరీ, ఆద్య, అజరుఘోష్ తదితరులు ప్రధాన తారాగణం. కోపూరు రూపశ్రీ నిర్మాతగానూ, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఎం.నాగరాజశేఖర్‌రెడ్డి వహిస్తున్నారు. సంగీతం ఎంఎం కుమార్. డిఒపి సురేష్‌బాల, ఎడిటర్ ఉపేంద్ర, రచన ఆలీ, చంద్రమౌళి కోపూరు. ఈ సినిమా తుది షెడ్యూల్ షూటింగ్ కొనసాగుతోంది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను పూర్తిచేసి విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాత రూపశ్రీ, దర్శకుడు నాగరాజశేఖర్‌రెడ్డి ప్రకటించారు.



# క్రీడలు





## టెస్టులకు రోహిత్ శర్మ గుడ్‌బై ?



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా 1-2తో వెనుకబడ్డ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇప్పటికే తన రిటైర్మెంట్ గురించి సెలక్టర్లు, బిసిసిఐతో చర్చించిన రోహిత్ శర్మ.. సిడ్నీ టెస్టులో ఓడితే తన మనసులోని మాటను వెల్లడించనున్నాడట. ఒకవేళ ఆ మ్యాచ్‌లో గెలిచి.. టీమిండియా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్(2023-25) ఫైనల్ చేరే అవకాశాలు ఉంటే మాత్రం.. ఆ మెగా మ్యాచ్ వరకు సారథిగా కొనసాగాలని భావిస్తున్నట్లు ఓ పత్రిక కథనం పేర్కొంది. ఏదేమైనా సిడ్నీ టెస్టుతో రోహిత్ శర్మ టెస్టు క్రికెట్ భవితవ్యంపై ఒక అంచనాకు రావొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఒకవేళ రోహిత్ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటిస్తే అతడి స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా పగ్గాలు చేపట్టే అవకాశం ఉంది. సారథిగా, బ్యాటర్‌గా రోహిత్ శర్మ ఇటీవల గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో 3-0తో వైట్‌వాష్‌కు గురైన రోహిత్ సేన.. ఆస్ట్రేలియాలోనూ విఫలమవుతోంది. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ టెస్టులో జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యంలో గెలుపొందిన టీమిండియా.. రోహిత్ కెప్టెన్సీలో అడిలైడ్, బ్రిస్బేన్, మెల్‌బోర్న్ టెస్టుల్లో తీవ్రంగా నిరాశపరిచింది. కెప్టెన్‌గానూ, బ్యాటర్‌గానూ రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. ముఖ్యంగా మెల్‌బోర్న్ టెస్టులో రోహిత్(3, 9) ఓపెనర్‌గా వచ్చినా రాణించలేకపోయాడు. టి20 ప్రపంచకప్-2024 తర్వాత రోహిత్ శర్మ అంతర్జాతీయ టి20లకు వీడ్కోలు పలికాడు.

## రోహిత్- గంభీర్‌తో బీసీసీఐ సమావేశం..



ఈ సిరీస్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్‌తో చర్చలు ఉండవచ్చు. చీఫ్ సెలక్టర్ ఆస్ట్రేలియాలో ఉండి గంభీర్, రోహిత్‌లతో మాట్లాడినప్పటికీ అతను సిరీస్ మధ్యలో ఎటువంటి నిర్ణయానికి రాలేదని నివేదిక స్పష్టం చేసింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ సిరీస్ ఉత్కంఠగా కొనసాగుతోంది. నాలుగు మ్యాచ్‌ల తర్వాత టీమిండియా 1-2తో సిరీస్‌లో వెనుకంజలో ఉంది. ఈ మొత్తం సిరీస్‌లో సీనియర్ బ్యాట్స్‌మెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు భారీ స్కోరు సాధిస్తారని అంచనా వేసినా అది జరగలేదు. జట్టు ఇప్పుడు పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్-గవాస్కర్ సిరీస్‌ను కోల్పోవాల్సి వస్తోందని క్రీడా పండితులు అంచనా వేస్తున్నారు. దీంతో రోహిత్, కోహ్లీపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విరాట్-రోహిత్ మాత్రమే కాదు.. ప్రధాన కోచ్ గౌతం గంభీర్ పాత్రపై కూడా ప్రశ్నల వర్షం కురుస్తోంది. అయితే సిడ్నీ ఐదో టెస్టుకు ముందు టీమిండియా కెప్టెన్ రోహిత్, గంభీర్‌లతో బీసీసీఐ సమావేశం నిర్వహించవచ్చని తెలుస్తోంది. భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా చేరుకున్నట్లు కూడా చెబుతున్నారు. కెప్టెన్సీ, రిటైర్‌మెంట్‌కు సంబంధించి రోహిత్- అగార్కర్‌కు మధ్య చర్చలు జరిగాయని ప్రచారం జరుగుతోంది. రోహిత్ శర్మ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు న్యూజిలాండ్‌పై 6 ఇన్నింగ్స్‌లలో 91 పరుగులు మాత్రమే చేశాడు. బంగ్లాదేశ్ సిరీస్‌లో 42 పరుగులు సాధించాడు. గత 15 ఇన్నింగ్స్‌లలో అతని టెస్ట్ పరుగుల సంఖ్య 164 మాత్రమే. ఇందులో రోహిత్ సగటు 11 కంటే తక్కువ. తాజాగా క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం.. ఈ సిరీస్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ గౌతం గంభీర్‌తో చర్చలు ఉండవచ్చు. చీఫ్ సెలక్టర్ ఆస్ట్రేలియాలో ఉండి గంభీర్, రోహిత్‌లతో మాట్లాడినప్పటికీ అతను సిరీస్ మధ్యలో ఎటువంటి నిర్ణయానికి రాలేదని నివేదిక స్పష్టం చేసింది. రోహిత్ కావాలంటే సిడ్నీ టెస్టు మ్యాచ్‌కు దూరంగా ఉండొచ్చు. అయితే దీని పరిధి తక్కువ. జనవరి 3 నుంచి ప్రారంభం కానున్న చివరి టెస్టు మ్యాచ్‌లో అతను జట్టుకు నాయకత్వం వహించబోతున్నాడు. తాను ఇంకా రిటైర్మెంట్ తీసుకోలేదని నాలుగో టెస్టు మ్యాచ్ అనంతరం విలేకరుల సమావేశంలో చెప్పాడు. కాగా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పాత్రపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయన ప్రస్థానం ప్రారంభం నుంచి భారత్‌కు ఓటమిపై ఓటమి ఎదురవుతోంది. శ్రీలంకతో జరిగిన వన్డే సిరీస్ అయినా లేదా స్వదేశంలో న్యూజిలాండ్‌పై క్లీన్‌స్వీప్ అయినా ఇప్పుడు దీ+ులో 2-1తో వెనుకబడి ఉన్నా ఈ జోడీ మంచిగా పని చేయడం లేదని నిరూపిస్తోంది.

## ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. స్టార్ ప్లేయర్ రిటైర్మెంట్?



ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ బియాండ్ 23 క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ఖవాజా మాకు అద్భుతమైన ఆటగాడు. నిజంగా అద్భుతమైన ఆటగాడు. అతను విదేశాలలో పరుగులు సాధించాడు. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భారత సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి బ్యాడ్ ఫామ్‌లో ఉన్నారు. అయితే వీరిద్దరూ బోర్డర్- గవాస్కర్ ట్రోఫీ తర్వాత టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తారని కథనాలు చాలా వస్తున్నాయి.ఆసీస్ స్టార్ ప్లేయర్ ఉస్మాన్ ఖవాజా పరిస్థితి కూడా అలాగే ఉంది. ఈ కంగారూ ఓపెనర్ ఇప్పటివరకు సిరీస్‌లోని నాలుగు మ్యాచ్‌ల్లో 20 సగటుతో 141 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఖవాజా 2024 సంవత్సరంలో తొమ్మిది మ్యాచ్‌లు ఆడాడు. అందులో ఖవాజా సగటు 25.93 మాత్రమే. భారత కెప్టెన్ రోహిత్ మాదిరిగానే ఖవాజా కూడా సిడ్నీ టెస్టు తర్వాత రిటైర్మెంట్ ప్రకటించవచ్చని ఆసీస్ మీడియా కథనాలు పేర్కొంది. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మైఖేల్ క్లార్క్ బియాండ్ 23 క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ఖవాజా మాకు అద్భుతమైన ఆటగాడు. నిజంగా అద్భుతమైన ఆటగాడు. అతను విదేశాలలో పరుగులు సాధించాడు. ఆస్ట్రేలియాలో పరుగులు చేశాడు. అతడికి 38 ఏళ్లు. అతను రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇది గొప్ప అవకాశం. సిడ్నీ అతని చివరి టెస్ట్ అని నేను భావిస్తున్నాను అని క్లార్క్ అన్నారు. దీంతో ఖవాజా సిడ్నీ టెస్టు తర్వాత టెస్టు క్రికెట్‌కు గుడ్ బై చెప్పనున్నట్లు తెలుస్తోంది. క్లార్క్ ఇంకా మాట్లాడుతూ.. ఖవాజా శ్రీలంక సిరీస్‌లో ఆడాలనుకుంటున్నాడు. కానీ అతనికి సమయం ఆసన్నమైంది. అతను ఆడటం కొనసాగించాలనుకుంటున్నాడని నాకు తెలుసు. ఈ సిరీస్‌లో అతడి ఫామ్ టీమ్ కోరుకున్నంతగా లేదు. ఆసీస్ ఈ సిరీస్ తర్వాత శ్రీలంకలో పర్యటించాలని, ఆ తర్వాత యాషెస్ కూడా ఆడాలని నాకు తెలుసు. ఈ మధ్యకాలంలో క్రికెట్ చాలా ఉంది. యాషెస్ టెస్ట్ మ్యాచ్‌కు ముందు బ్యాటింగ్ ప్రారంభించి కొంత టెస్ట్ క్రికెట్ ఆడేందుకు కొత్త ఆటగాడికి ఇది గొప్ప అవకాశం అని కూడా నేను భావిస్తున్నాను అని క్లార్క్ స్పష్టం చేశాడు. 2022లో జట్టులోకి తిరిగి వచ్చినప్పటి నుండి ఖవాజా 33 టెస్టు మ్యాచ్‌ల్లో 49 సగటుతో 2705 పరుగులు చేశాడు. ఇందులో 7 సెంచరీలు, 13 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఈ సమయంలో అతని అత్యుత్తమ స్కోరు 195 పరుగులు. మొత్తం మీద ఖవాజా 77 టెస్టు మ్యాచ్‌ల్లో 44 సగటుతో 5592 పరుగులు చేశాడు. మొత్తం 15 సెంచరీలు, 27 అర్ధసెంచరీలు ఉన్నాయి. భారత్‌తో జరుగుతున్న ప్రస్తుత టెస్టు సిరీస్‌లో ఖవాజా కేవలం ఒక అర్ధసెంచరీ మాత్రమే చేశాడు. ఖవాజా చాలా సందర్భాలలో తన జట్టుకు ఘనమైన ఆరంభాన్ని అందించలేకపోయాడు.

## భరత్, హెబ్బర్ సెంచరీలు



విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ లో ఆంధ్ర జట్టు హవా కొనసాగుతోంది. మంగళవారం జరిగిన గ్రూప్-బి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు 10 వికెట్ల తేడాతో మేఘాలయాపై ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన మేఘాలయా 48.2ఓవర్లలో 223పరుగులకు ఆలౌటైంది. చక్రవర్తి(101) సెంచరీకి తోడు అర్పిత్(66) అర్ధసెంచరీతో రాణించగా.. ఆంధ్ర బౌలర్లు సందీప్(5/26), మహీప్, ఆంజనేయులు రెండేసి వికెట్లతో సత్తా చాటారు. ఆ లక్ష్యాన్ని ఆంధ్ర జట్టు వికెట్ కోల్పోకుండా ఛేదించింది. ఓపెనర్లు హెబ్బర్(109), శ్రీకర్ భరత్(107) సెంచరీలతో రాణించి మ్యాచ్‌ను ముగించారు. ఈ గెలుపుతో గ్రూప్-బిలో ఐదు మ్యాచ్‌లు ముగిసేసరికి ఆంధ్ర జట్టు 16పాయింట్లతో 2వ స్థానంలో ఉంది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన మరో లీగ్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు కర్ణాటకపై భారీ లక్ష్యాన్ని ఛేదించింది. గ్రూప్-సిలో భాగంగా రైల్వే గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో కర్ణాటక నిర్దేశించిన 321పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు మరో రెండు బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. తొలుత కర్ణాటక జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 320పరుగులు చేసింది. మయాంక్ అగర్వాల్(124) వరుసగా మూడో శతకంతో మెరిసాడు. రవి చరణ్(80) అర్ధసెంచరీతో రాణించాడు. ఇక హైదరాబాద్ జట్టులో వరుణ్ గౌడ్(109నాటౌట్), తిలక్ వర్మ(99) బ్యాటింగ్‌లో రాణించి మ్యాచ్‌ను ముగించాడు. ఈ గెలుపుతో గ్రూప్-సిలో హైదరాబాద్ జట్టు 5 మ్యాచ్‌లు ముగిసేసరికి 12పాయింట్లతో 6వ స్థానంలో ఉంది.

## అగార్కర్- గంభీర్ మధ్య రిలేషన్ సరిగ్గా లేదా?



ఛతేశ్వర్ పుజారా టీమిండియా తరఫున 100 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. అతను చివరిసారిగా 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమ్ ఇండియా తరపున ఆడాడు. పుజారా ఎల్లప్పుడూ ఆస్ట్రేలియా పర్యటనలో మంచి ప్రదర్శన ఇచ్చాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024-25 భారతదేశం, ఆస్ట్రేలియా మధ్య జరుగుతుంది. ఇందులో చివరి అంటే 5వ మ్యాచ్ జనవరి 3 నుండి సిడ్నీలో జరుగుతుంది. అయితే అంతకుముందే ఓ వార్త బయటకు వచ్చింది. నిజానికి టీమ్ ఇండియా హెడ్ కోచ్ గౌతం గంభీర్, బీసీసీఐ సెలక్టర్ అగార్కర్ మధ్య సంబంధాలు సరిగా లేవని కథనాలు వస్తున్నాయి. పుజారాకు సంబంధించిన విషయంలో ఈ ఇద్దరి మధ్య వివాదం కూడా వచ్చినట్లు సమాచారం. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024-25 కోసం టీమ్ ఇండియాలో ఛతేశ్వర్ పుజారాను చేర్చుకోవాలని ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కోరాడు. కానీ బీసీసీఐ సెలక్టర్లు గంభీర్ మాట వినలేదు. పుజారాను జట్టులో భాగం చేయలేదు. పెర్త్ టెస్టు తర్వాత పుజారాను టీమ్ ఇండియాలో చేర్చుకోవడంపై గంభీర్ మాట్లాడినట్లు నివేదికలో పేర్కొన్నారు. ఛెతేశ్వర్ పుజారా గైర్హాజరీలో పుజారాను జట్టులోకి తీసుకోనందుకు ఆస్ట్రేలియా బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ సంతోషం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. పుజారా ఇక్కడ లేకపోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పాడు. జట్టు కష్ట సమయంలో ఉన్నప్పుడు పుజారా ఎన్నో స్లారు నిలకడగా రాణించాడు. అంతేకాకుండా అతను గత ఆస్ట్రేలియా టూర్‌లో చాలా మంచి ప్రదర్శన చేశాడు. ఛతేశ్వర్ పుజారా టీమిండియా తరఫున 100 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. అతను చివరిసారిగా 2023 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమ్ ఇండియా తరపున ఆడాడు. పుజారా ఎల్లప్పుడూ ఆస్ట్రేలియా పర్యటనలో మంచి ప్రదర్శన ఇచ్చాడు. పుజారా 2018-19 సంవత్సరం బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో 1258 బంతులు ఆడి 521 పరుగులు చేశాడు. 2020-21లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారతీయ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ప్రస్తుతం జరుగుతున్న బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో ఆస్ట్రేలియా ముందంజలో ఉంది. సిరీస్‌లోని నాల్గవ టెస్ట్ మ్యాచ్ మెల్‌బోర్న్‌లో ఆసీస్ జట్టు 184 పరుగుల తేడాతో టీమిండియాపై విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా ఆస్ట్రేలియా సిరీస్‌లో 2-1 ఆధిక్యంలో నిలిచింది. అంతేకాకుండా వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు రెండో పోటీదారుగా నిలిచింది. జనవరి 3 నుంచి జరిగి సిడ్నీ టెస్టులో టీమిండియా గెలవకుంటే సిరీస్ ఆసీస్ కైవసం అవుతుంది.

## సీఎం చంద్రబాబును ఆశీర్వదించిన తిరుమల అర్చకులు



విజయవాడ నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థాన అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ క్యాలెండర్, డైరీ, స్వామివారి చిత్రపటాన్ని సీఎం చంద్రబాబుకు ఈఓ శ్యామలరావు అందజేశారు.

## కొంపల్లి రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు





మేడ్చల్ కొంపల్లి లోని పలు రెస్టారెంట్లలో బుధవారం నాడు ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేశారు. కొంపల్లి మునిసిపల్ పరిధిలోని రెస్టారెంట్ లు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించట్లేదన్న ఆరోపణలతో అధికారులు తనిఖీలు చేయగా , నాన్ వెజ్ ఐటమ్స్ లో ఫుడ్ కలర్స్ కలిపినట్టు , కుళ్లిపోయిన టమాటాలు వాడుతున్నట్లు , కిచెన్ పరిసరాలు పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్నాయని ఫుడ్ సేఫ్టీ అధికారులు అన్నారు. కిచెన్ లో బొద్దింకలు ఉన్నట్టు గుర్తించారు. వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు

## బర్త్ డే పార్టీకి అని పిలిచారు దారుణంగా హత్య చేశారు

సూర్యాపేట మంగళవారం రాత్రి చివ్వెంల మండలం లో దారుణ హతల్య జరిగింది. లక్ష్మీ నాయక్ తండాకు చెందిన ధరావత్ శేషు (35)ని సమీప బంధువులు బర్త్ డే, న్యూ ఇయర్ వేడుకలను సెలబ్రేట్ చేసుకుందామని పిలిచారు. కానీ శేషును పార్టీ పేరుతో పిలిచిశ్రీరాం నగర్ కాల్వ మీదుకు తీసుకెళ్లి దారుణంగా గొంతు కోసి హత్య చేశారు. హతుడు సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో అంబులెన్స్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అయితే ఆ రెండు కుటుంబాలకు గత కొన్నాళ్లుగా భూతగాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు అర్థరాత్రి హుటాహుటిన లక్ష్మీ నాయక్ తండాకు చేరుకోని భారీ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఇరు వర్గాల మధ్య అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని సూర్యాపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.


## యువకుని పై నూతనకల్ పోలీసుల అత్యుత్సాహం

### విచక్షణారహితంగా చితకబాదిన కొట్టిన ఇద్దరు కానిస్టేబుల్,ఎస్సై

సూర్యాపేట ఇంటి ముందు నిలుచున్న కటురి రాము వ్యక్తిని ఇద్దరు కానిస్టేబుళ్లు ఇక్కడ ఎందుకు నిలబడ్డావు అంటే మా ఇంటి దగ్గర నిలబడ్డాను అని సమాధానం ఇచ్చాడు. దాంతో కానిస్టేబుల్లు మండిపడ్డారు. సదరు వ్యక్తిని పోలీస్ జీప్ లో తీసుకొచ్చి పోలీస్ స్టేషన్లో విచక్షణారహితంగా చితకబాదిన సంఘటన నూతనకల్ మండల కేంద్రంలో జరిగింది. ఈ విషయాన్ని ఆ నోట ఈ నోట పడడంతో రాజకీయ నాయకులు రంగ ప్రవేశం చేసి జిల్లా ఉన్నతాధికారులకు వెళ్ళనివ్వకుండా ఆపుతున్నట్లు సమాచారం. వెంటనే ఇద్దరు కానిస్టేబుళ్లు ఎస్ఐపై చర్య తీసుకోవాలని బాధితుడు కోరుతున్నాడు..


## మాజీ బ్యాంక్ మేనేజర్ దాష్టికం



ఏలూరు మాజీ యూనియన్ బ్యాంక్ మేనేజర్ దావులూరి ప్రభావతి ఆగడాలు ఆగడంలేదు. తాజాగా దోనవల్లి వెంకట్రావు అనే వ్యక్తిని వాటర్ ట్యాంక్ వద్ద కట్టేసి తన తండ్రి తనయుడుతో కలిసి దావులూరి ప్రభావతి చితక్కోట్టింది. నూజివీడు మండలం మర్రిబందం గ్రామంలో ఘటన జరిగింది. బాధితుడు తనను కొడుతున్నారంటూ పోలీసులకు కాల్ చేసాడు. ఆ కాల్ తప్పుడు కాల్ ని ప్రభావతి పోలీసులు చెప్పి తానే పిర్యాదు చేసి హాస్పటల్లో జాయిన్ అయింది. వ్యక్తిని కట్టేసి కొడుతుండగా ఫోన్లో చిత్రీకరించిన వీడియోలు వైరల్ అయ్యాయి. అపస్మార్క స్థితిలో ఉన్న దోనవల్లి వెంకట్రావును 108లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాడ్లు కర్రలతో తీవ్రంగా గాయపరిచారు అంటూ దోనవల్లి వెంకట్రావు భార్య,కొడుకు వాపోతున్నారు.

## సిద్దివినాయక జయంతి వేడుకల్లో పాల్గోన్న మాజీ మంత్రి హరీష్ రావు



జహీరాబాద్ స్వయంభూ సిద్ధివినాయక 225వ జయంతి ఉత్సవాల్లో రేజింతల్ వినాయక ఆలయానికి మాజీమంత్రి హరీష్ రావు వచ్చారు. అయనకు ఆలయ పాలకమండలి సభ్యులు . ఘన స్వాగతం పలికారు. తరువాత అయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గం రేజింతల్ లో స్వయంభూ సిద్ధి వినాయక 225 జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉంది. సిద్ధి వినాయకుడు దినదినము ఆకారం పెంచుకుంటూ ఇక్కడికి వచ్చే భక్తుల కోరికలు నెరవేరుస్తూ వస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక మహారాష్ట్ర, ఆస్ట్రేలియా నుంచి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చి స్వామి దర్శనం చేసుకుంటున్నారు. గతంలో కేసీఆర్ ఆశీస్సులతో ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం సిద్ధి వినాయక జయంతి ఉత్సవాలు గొప్పగా జరగడం సంతోషకరమైన విషయం. స్వామివారి పుష్పార్చన కార్యక్రమంలో పాల్గొనడం మరింత సంతోషం, ఆనందాన్ని కలిగించింది. సిద్ధి వినాయకుడి దర్శనానికి వస్తున్న భక్తుల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. ఇలాంటి విశిష్టత ఉన్న సిద్ధి వినాయకుడిని మరెక్కడా మనం చూసి ఉండము. ప్రతి సంవత్సరం నేను జయంతి ఉత్సవాల్లో పాల్గొంటానని అన్నారు.

## అయోధ్య, పూరీకి పోటెత్తిన భక్తులు

న్యూఢిల్లీ దేశంలోని ప్రసిద్ధ ఆలయాలకు భక్తులు పోటెత్తుతున్నారు. 2024లో చివరి రోజును భగవత్ సాన్నిధ్యంలో గడిపేందుకు తండోపతండాలుగా వెళ్తున్నారు. పనిలో పనిగా 2025లో తొలిరోజును దేవుడి ఆశీర్వాదాలతో ఆరంభించనున్నారు. అయోధ్య లోని బాలరాముడి భవ్య మందిరం, శ్రీ విశ్వవిరాట్ విజయ రాఘవ ఆలయంలో ఆఖరి హారతిని వేలాది మంది దర్శించుకున్నారు. ఇక పూరీ జగన్నాథుడి కోవెల భక్తులతో కిటకిటలాడుతోంది. అక్కడా ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.

## విజయవాడ కనకదుర్గమ్మ సేవలో సీఎం చంద్రబాబు

విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం దర్శించుకున్నారు. సీఎంకు ఆలయ మర్యాదలతో అధికారులు, వేద పండితులు స్వాగతం పలికారు. దుర్గమ్మను దర్శించుకున్న ముఖ్యమంత్రి.. వేద పండితుల వేద ఆశీర్వచనం పొందారు. ఆపై అధికారులకు అమ్మవారి ప్రసాదాలను సీఎంకు అందజేశారు. దర్శనానంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ... తెలుగు వారికి, భారతీయులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల దర్శనం చేసుకున్నాక, దుర్గమ్మ దర్శనం చేసుకున్నానని తెలిపారు. ఏపీ ప్రజలు, రాష్ట్రం అభివృద్ధి చెందేలా దుర్గమ్మ చల్లని చూపు మనకి ఉందన్నారు. అందరికీ ఆదాయం పెరిగి, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరికీ శుభం జరుగాలని, మంచి జరగాలని దుర్గమ్మను ప్రార్థించానన్నారు. చిన్న పిల్లల్లో కూడా బ్రహ్మాండమైన స్ఫూర్తి ఉందన్నారు. వారి చూసిన తర్వాతే తనకు నమ్మకం వచ్చిందన్నారు. ఈ సంవత్సరం రాష్ట్రానికి అన్ని విధాల శుభం జరుగుతుందని.. అందరి భవిష్యత్తు బంగారు భవిష్యత్తు కావాలని ఆకాంక్షిస్తూ దుర్గమ్మను ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ ఏడాది నుంచి తెలుగు వారికి అన్నీ జయాలే ఉండాలని మనస్ఫూర్తికి ఆకాంక్షిస్తున్నానన్నారు. తెలుగు వారికి మంచి జరగేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తు మన తెలుగు వాళ్లదే, త్వరలోనే మరింత మంచిని చూస్తారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దుర్గమ్మ ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును హోం మంత్రి వంగలపూడి అనిత, బుద్దా వెంకన్న , గద్దె అనురాధ కలిశారు. తెలుగు వారికి మంచి జరగేలా అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. భవిష్యత్తు మన తెలుగు వాళ్లదే, త్వరలోనే మరింత మంచిని చూస్తారు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దుర్గమ్మ ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును హోం మంత్రి వంగలపూడి అనిత, బుద్దా వెంకన్న , గద్దె అనురాధ కలిశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దుర్గగుడి నుంచి నేరుగా రాజ్భవన్కు వెళ్లారు. ఏపీ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్తో సీఎం భేటీ అయ్యారు

అలాగే... నూతన సంవత్సరం సందర్భంగా టీటీడీ అర్చకుల ఆశీర్వాదం పొందారు సీఎం చంద్రబాబు. ఏపీ సీఎంకు టీటీడీ వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు.అనంతరం శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో శ్యామలారావు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుకు టీటీడీ క్యాలెండర్, డైరీ, శ్రీవారి చిత్రపటాన్ని టీటీడీ ఈవో అందజేశారు.

## ఉద్యోగాల భర్తీకి 'జాబ్ క్యాలెండర్'

ఉద్యోగ అభ్యర్థులకు శుభవార్త చెప్పేందుకు ఏపీ సర్కార్ సిద్ధమవుతోంది. 'జాబ్ క్యాలెండర్'ను విడుదల చేసేందుకు చర్యలు చేపట్టింది. ఏపీపీఎస్సీ ద్వారా వివరాలను ప్రకటించాలని యోచిస్తోంది. ఇందుకు ఈనెల 12వ తేదీని ముహూర్తంగా ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై దృష్టి పెట్టింది. నిర్దిష్ట సమయంలో ఖాళీలను పూరించేలా కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో ముందస్తుగానే ఖాళీలను గుర్తించి రిక్రూట్ చేసేలా జాబ్ క్యాలెండర్ ను ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. ఏపీ ప్రభుత్వం విడుదల చేసే జాబ్ క్యాలెండర్ ను ఏపీపీఎస్సీ ద్వారా ప్రకటించనుంది. అయితే ఇందుకు జనవరి 12వ తేదీని ముహూర్తంగా ఫిక్స్ చేసినట్లు తెలిసింది. అంతకంటేముందే ప్రభుత్వం నుంచి అధికారికంగా ప్రకటన విడుదలయ్యే అవకాశం ఉంది.జనవరి 12వ తేదీనే కొత్త నోటిఫికేషన్లను జారీ చేసే అవకాశం ఉంది. అంతేకాకుండా? నోటిఫికేషన్ జారీ అయిన వాటి పరీక్ష తేదీలను కూడా ప్రకటించనున్నారు. దాదాపు 18 – 20 ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు సమాచారం. కొత్తగా జారీ చేయబోయే నోటిఫికేషన్ల ద్వారా 850కిపైగా పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉంది. అయితే వీటిలో అత్యధికంగా ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ లో ఉన్నాయి. ఇక ఏప్రిల్ తర్వాత గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను కూడా నిర్వహించనున్నారు.ఆయా శాఖాల్లో ఖాళీల వివరాలను ఇప్పటికే ప్రభుత్వం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొత్త పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతులు రాగానే? జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇచ్చే అవకాశం ఉంటుంది. ఈనెలలో ప్రకటించే జాబ్ క్యాలెండర్ కు అనుగుణంగా? వెంటనే నోటిఫికేషన్లు ఇచ్చి రాత పరీక్ష తేదీలను కూడా ఖరారు చేయనున్నారు. అయితే ఈ ఏడాది మార్చి నుంచి రాత పరీక్షల తేదీలు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. జాబ్ క్యాలెండర్ విడుదలకు కసరత్తు చేస్తున్న ఏపీ ప్రభుత్వం? ఈ వారం రోజుల్లోనే వివరాలను ప్రకటించనుంది. ఆ తర్వాత ఏపీపీఎస్సీ ద్వారా అధికారికంగా జాబ్ క్యాలెండర్ ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి: బంగారు భవిష్యత్ ఉన్న యువకుడు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి తనువు చాలించాడు. తల్లిదండ్రులకు తెలిస్తే..ఏమంటారనే భయంతో ఈ అఘాత్యాయానికి పాల్పడ్డాడు. ఎదిగిన కొడుకు.. కళ్ల ముందే చనిపోవడంతో పేరెంట్స్ తట్టుకోలేక కన్నీరు, మున్నీరుగా విలపిస్తున్నారు.

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గుమ్మడి సృజన్ ఉమా దంపతుల పెద్ద కుమారుడు రిషి వర్ధన్ డిప్లమా పూర్తి చేశాడు. పై చదువుల కోసం ప్రిపేర్ అవుతున్నారు. చదువులో మంచి ప్రతిభను చూపేవాడు వర్ధన్. ఇటీవల రిషి వర్ధన్ కు టెలిగ్రామ్ లో వచ్చిన మెసేజ్ ను ఓపెన్ చేశాడు. మా కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు డబుల్ వస్తాయని ఆశ చూపారు. మొదటగా 5000, 6000, 25000, 65000 వరకు పెట్టాడు. తరువాత 1,50,000 ప్రాఫిట్ చూపించారు. మరిన్ని డబ్బులు పెడితే.. ఇంకా డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పారు. ఇది నమ్మి మరింత పెట్టుబడి పెట్టాడు.మోసగాళ్లు 2 లక్షల 50 వేలు కడితే మీ డబ్బులు రిఫండ్ చేసుకోవచ్చని చెప్పారు. అయితే కొద్ది నిమిషాల్లో అకౌంట్లో అప్పటికే డబ్బులు పూర్తిగా అయిపోయాయి. ప్రాఫిట్ డబ్బులు విత్ డ్రా చేసుకోవడానికి ఆప్షన్ ఇవ్వలేదు. చాలా సార్లు ప్రయత్నం చేశాడు. ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో మోసపోయానని గుర్తించారు. ట్రాన్స్ఫర్ చేసిన డబ్బులు మొత్తం లాగేసుకున్నారు. అయన అకౌంట్ నిల్ గా మారిపోయింది. రిషి వర్ధన్ తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో అర్థం కాక మానసికంగా ఇబ్బంది పడ్డారు. డబ్బుల పోయిన విషయం ఇంట్లో తెలిస్తే ఏం అవుతుందోనన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఆత్మహత్యకు ముందు రిషి వర్ధన్ ఓ సుసైడ్ నోట్ రాశాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్కూల్ నుంచి వచ్చిన తమ్ముడు కిటికీలో నుంచి చూసి అన్న ఉరివేసుకున్నాడని కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి తలుపులు పగలగొట్టి హాస్పటల్ కు తరలించే లోపే మృతి అతడు మృతిచెందాడు. కన్న కొడుకు విగత జీవిగా మారడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. "అమ్మ, నాన్న నేను మోసపోయాను నా చావుకు ఎవరు కారణం కాదు" అని సూసైడ్ నోట్లో రాసి చనిపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు రోదనలు మిన్నంటాయి.

సైబర్ మోసాలు రోజుకో చోట జరుగుతూనే ఉన్నాయి. ప్రజలను చైతన్య చేసేందుకు ఎంత ప్రయత్నించినా మోసాలు ఆగడం లేదు. ఇప్పటికే కరీంనగర్ జిల్లాలో క్రైమ్ రేట్ లో 61 శాతం ఆర్థిక పరమైన సైబర్ మోసాలే ఉన్నాయని పోలీసుల లెక్కలు చెబుతున్నాయి. మొబైల్ లో వచ్చే మెసేజ్ లకు, కాల్ సెంటర్ల నుంచి వచ్చే ఫోన్ లకు రెస్పాండ్ కావద్దని పోలీసులు కోరుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు తమ మోసం చేసే తీరును మార్చుకుంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉంటే తప్ప మోసాల నుంచి బయటపడే పరిస్థితి లేదన్నారు పోలీస్ అధికారులు.

# వేంపల్లి వ్యవసాయ క్షేత్రంలో దినసరి కూలీలతో నూతన సంవత్సర వేడుకలు

## మంచిర్యాల పిఏసిఎస్ చైర్మన్ సందెల వెంకటేష్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 01 :** మంచిర్యాల జిల్లాలోని వేంపల్లి వ్యవసాయ క్షేత్రంలో మంచిర్యాల పిఏసిఎస్ చైర్మన్ సందెల వెంకటేష్ నూతన సంవత్సర వేడుకలు వ్యవసాయ దినసరి కూలీలతో ఘనంగా నిర్వహించారు.బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతిరోజు దినసరి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న ఆడపడుచులతో వేడుకలను చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అంతేకాకుండా రైతులు,వ్యవసాయ దిన చర్య గా పనిచేస్తున్న వారు ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతు చేదోడుగా పనిచేస్తు,వారికి అండగా వుండాలి భగవంతుని ప్రార్థిస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# బుర్కా ధరించకపోతే విడాకులు.. కుదరదన్న హై కోర్టు

భార్య బుర్కా ధరించపోయినంత మాత్రాన విడాకులు ఇవ్వడానికి కుదరదని అలహాబాద్ హై కోర్టు చెప్పింది. బహిరంగ ప్రదేశాల్లో భార్య ముఖం చూపిస్తూ తిరగడాన్ని ఓ భర్త మానసిక వేధింపులు గా పేర్కొంటూ తనకు విడాకులు మంజూరు చేయాలని హై కోర్టును ఆశ్రయించాడు. కానీ బుర్కా ధరించకపోవడం మానసిక వేధింపులకు సమానం కాదని హై కోర్టు అభిప్రాయపడింది. కానీ ఇతర కారణాలతో ఈ కేసులో విడాకులు మంజూరు చేసే అవకాశాలున్నాయనిసూచనలు చేసింది.అలహాబాద్ హై కోర్టుకు చెందిన జస్టిస్ సౌమిత్ర దయాల్ సింగ్, జస్టిస్ డొనాది రమేష్ లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందుకు ఒక భర్త తన భార్య నుంచి విడాకులుతో దాఖలు చేసిన పిటీషన్‌ను విచారణ చేసింది. తన భార్య తనను చాలా కాలం క్రితమే వెళ్లిపోయిందని.. మానసికంగా వేధించిందని సదరు భర్త పిటీషన్ లో పేర్కొన్నాడు.ఈ కేసుల భర్త తరపున లాయర్ వాదిస్తూ.. సదరు భార్య బుర్కా ధరించకుండా మార్కెట్ వెళుతుందని, ఇతర బహిరంగ ప్రదేశాల్లో పరపురుషులతో తిరు గు తుందని.. ఇదంతా తన భర్తను మానసికంగా వేధించడానికే చేసిందని ఆరోపించారు. దీనిపై హై కోర్టు ద్విసభ్య ధర్మాసనం స్పందిస్తూ.. "భార్యకు కూడా సొంత నిర్ణయాలు తీసుకునే అధికారులు ఉన్నాయి. ఆమె సమంజంలో బుర్కా ధరించకుండా తిరిగేందుకు ఆమెకు అన్ని హక్కులున్నాయి. అయితే ఆమె వివాహేతర సంబంధం, లేదా చట్టాలను, నైతిక విలువలను ఉల్లంఘించడం చేస్తేనే మానసికంగా వేధించినట్లు అవుతుంది. భార్యభర్తలిద్దరికీ సొంత అభిప్రాయాలుంటాయి. కానీ వాటిని ఎదుటి వ్యక్తిపై బలవంతంగా రుద్దితే అది మానసిక కృ?రత్వాన్ని చూపుతుంది.

ఇవన్నీ ఇద్దరి మధ్య భేదాభిప్రాయాల వల్ల ప్రారంభమవుతాయి. వీటని మానసక వేధింపులుగా గుర్తించడం కష్టం " అని తెలిపింది.అయితే ఈ కేసులో ఇంతకుముందు విచారణ చేపట్టిన ఫ్యామిలీ కోర్టు తీర్పును అలహాబాద్ హై కోర్టు సమర్థించింది. భార్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు భర్త ఆరోపణలు చేశారే తప్ప నిరూపించేలేదని చెప్పింది. ముస్లిం మతానికి చెందిన ఈ దంపతుల విడాకులు కేసులో భార్య ఒక పంజాబీ బాబాతో వివాహేతర సంబంధం పెట్టుకుందని భర్త ఆరోపణలు చేశాడు. కానీ వాటిని నిరూపిస్తూ సరైన ఆధారాలు కోర్టు ముందు ప్రవేశ పెట్టలేదు.అయితే హై కోర్టు సదరు భర్తకు కొన్ని సూచనలు చేసింది. ఈ కేసులో భార్య చాలా కాలంగా భర్త నుంచి విడిపోయి వేరుగా జీవిస్తోంది.

ఆమెను భర్త కాపురం కోసం పిలిచినా రాలేదు కనుక ఈ కారణాల చేత విడాకులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. పైగా భార్య ఒక ప్రభుత్వ టీచర్ ఉద్యోగం చేస్తోంది. భర్త ఒక ఇంజినీర్. దీంతో ఈ కేసులో భరణం లాంటి కోణం కూడా లేదని.. ఇద్దరికీ పుట్టిన సంతానం.. ఒక కొడుకు ఇప్పుడు 29 ఏళ్ల యువకుడు కాబట్టి.. అతని కస్టడీ సమస్యలు కూడా లేవని అభిప్రాయపడింది.

# కేజీబీవీ విద్యార్థినులతో కలిసి అల్పాహారం స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా**..బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కేజీబీవీ విద్యార్థినులతో కలిసి ఉదయం పూట అల్పాహారాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ,నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అనంతరం వారికి బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రార్థనా స్థలాలను ధ్వంసం చేసేందుకు కమిటీ నిర్ణయం

ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిషి మార్లేనా సింగ్ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాపై సంచలన ఆరోపణలు చేశారు. గవర్నర్ సక్సేనా ఏర్పుటు చేసిన ఒక కమిటీ హిందూ, బౌద్ధ దేవాలయాలను ధ్వంసం చేసేందుకు ఆదేశాలు జారీ చేసిందని ఆమె చెప్పారు. అయితే ఆమె వ్యాఖ్యలను గవర్నర్ కార్యాలయం వ్యతిరేకించింది. ముఖ్యమంత్రి ఆతిషి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని గవర్నర్ సెక్రటేరియట్ ప్రకటించింది."ఎటువంటి దేవాలయాలు, మసీదులు, ఇతర ప్రార్థనా స్థలాలు ధ్వంసం చేయడం లేదు. అటువంటి ప్రస్తావనలేమీ రాలేదు" అని లెఫ్టినెంట్ గవర్నర్ ఒక ప్రకటన జారీ చేసింది. దేశ రాజధాని ఢిల్లీలో ప్రార్థనా స్థలాలు.. ముఖ్యంగా దేవాలయాలు ధ్వంసం చేసేందుకు ఒక మతపరమైన కమిటీ ఆదేశాలు జారీ చేసినట్లు తనకు నవంబర్ 22నే సమాచారం అందినట్లు ఆతిషి తెలిపారు. ఈ మేరకు సిఎం ఆతిషి.. గవర్నర్ కార్యాలయానికి ఒక లేఖ కూడా రాశారు."ఒక మతపరమైన కమిటీని మీరు ఏర్పాటు చేశారు. ఆ కమిటీ ప్రార్థనా స్థలాను ధ్వంసం చేయమని ఆదేశాలు జారీ చేసింది. దానిపై వివరణ ఇవ్వండి" అని ఆతిషి ఆ లేఖ ద్వారా ఆరా తీశారు. కానీ ఈ లేఖపై గవర్నర్ సెక్రటేరియట్ ప్రతినిధి మండిపడ్డారు. ఢిల్లీ సిఎం ఆతిషి.. మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లాగానే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని.. ఇవన్నీ తీవ్ర అంశాలను, ప్రభుత్వ వైఫల్యాలను పక్క దారి మళ్లించే ప్రయత్నాలని చెప్పారు.ముఖ్యమంత్రి ఆతిషి లేఖలో వివరాల ప్రకారం.. ఢిల్లీలోని వెస్ట్ పటేల్ నగర్, దిల్షాద్ గార్డెన్, సుందర్ నగ్రీ, సీమా పురి, గోకల్ పురి, ఉస్మాన్ పూర్ ప్రాంతాల్లో ఉన్న హిందూ, బౌద్ధ ప్రార్థనా స్థలాలు ధ్వంసం చేసేందుకు గవర్నర్ ఏర్పాటు చేసిన కమిటీ ఆదేశించింది. అయితే ఈ ప్రార్థనా స్థలాలు ధ్వంసం చేయడం ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని.. అందుకే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆమె గవర్నర్ ను కోరారు.ఇంతకుముందు ఈ మతపరమైన కమిటీ ఏమైనా ప్రస్తావన ఉంటే ఢిల్లీ ముఖ్యమంత్రి, హోం మంత్రి తెలియజేసేది. వాటిని ఢిల్లీ ప్రభుత్వం గవర్నర్ వద్దకు ఆమోదం కోసం పంపేది. కానీ ఇప్పుడు గవర్నర్ నేరుగా వ్యవహరిస్తున్నారు. పాత విధానమైతే ఢిల్లీ ప్రభుత్వం ప్రజలు మనోభావాలు దెబ్బతీసే ఎటువంటి చర్యలనైనా అమలు కాకుండా నివారించేదని ఆతిషి తెలిపారు.2023 లోనే ప్రార్థనా స్థలాలను ధ్వంసం చేసేందుకు కమిటీ నిర్ణయం తీసుకుందని.. కానీ ఈ అంశం గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉందని ముఖ్యమంత్రి ఆతిషి వెల్లడించారు.

# నిర్మల్ సబ్ డివిజన్ కి ఎ.ఎస్.పి గా రాజేష్ మీనా ఐ.పి.ఎస్



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా**..నిర్మల్ సబ్ డివిజన్ కి ఎ.ఎస్.పి గా నూతనంగా నియమితులైన రాజేష్ మీనా ఐ.పి.ఎస్.ఈ రోజు సబ్ డివిజన్ భాద్యతలు స్వీకరించి మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐ.పి.ఎస్ నీ కలవటం జరిగింది.

ఈ సందర్బంగా నిర్మల్ సబ్ డివిజన్ సమస్యలపై చర్చించటం జరిగింది. రాజేష్ మీనా ఐ.పి.ఎస్ గారు రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవారు, ఐఐటి జోద్పూర్ లో ఇంజనీరింగ్ పూర్తిచేసారు. 2022 లో సివిల్స్ లో ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. ట్రైనింగ్ పూర్తీ చేసుకుని గ్రేహౌండ్ లో దళ కమాండర్ గా విదులు నిర్వర్తించి ఇప్పుడు నిర్మల్ సబ్ డివిజన్ ఎ.ఎస్.పి గా

# దివ్యాంగులకు రాజ్యాధికారం వాటా దక్కాల్సిందే..

## ఆదిలీల ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి శ్రీ వాణి చందేల్



హైదరాబాద్ జనవరి 1 రాజ్యాధికారానికి దివ్యాంగులు అర్హులే నని రాజ్యాధికారం లో దివ్యాంగులు పాలుపంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజిక వేత్త ఆదిలీల ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి శ్రీ వాణి చందేల్ అన్నారు. వరల్డ్ డిసబుల్ డే పురస్కరించుకొని దివ్యాంగులకు రాజ్యాధికారం అనే నినాదాంతో ఐపిసి దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో అబిడ్స్ లోని సూర్యలోక్ కాంప్లెక్స్ పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ లో జరిగిన కార్యక్రమానికి ప్రత్యేక అతిధిగా పాల్గొని ప్రసంగించారు. దివ్యాంగులు అనగానే సమాజం లో చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వారుకూడా దీవుడు సృష్టించిన బిద్దలేనని, సమాజంలో మనతో కలిసి మెలిసి ఉంటున్న వారికి గౌరవం ఇవ్వవలసిన బాద్యత తోటివారిగ బాద్యత అన్నారు.వారిలీ అండ వైకల్యం ఉండవచ్చు గాని తెలివితేటల్లో అందరికన్నా ఒకడుగు ముందే ఉంటారన్నారు. దివ్యాంగులు దివ్యాంగులమని బాదప్ళిఆడకుండా ఆత్మస్తైర్యం తో అందరితో సమానంగా ముందుకు రావాలని పిలుపళిఉనిచ్చారు. అలాంటప్పుడే దివ్యాంగులు అభివృద్ధి పాథం లో ముందుకు వేల్లగాలరన్నారు. ఈ సందర్భంగా ఐపిసి దివ్యాంగుల విభాగం జాతీయ అధ్యక్షురాలు శివలెంక ఉదయలక్ష్మి,జాతీయ అద్యక్షులు శ్రీదర్, చిత్ర , అల్లాజీ,నవీన తదితరులు శ్రీ వాణి చందేల్ ను ఘనంగా సన్మానించారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 1**మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నూతన సంవత్సర వేడుకల్ని జరుపు కున్నారు. ముందుగా పాత్రికేయుల సమక్షంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ కేక్ కట్ చేసి అందరికీ పేరు పేరున శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను సభ్యులకు అందించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఈకార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు బావండ్లపల్లి శ్రీనివాస్, కడారి శ్రీధర్, వాసాల లింగయ్య, ఎం.డి సలాముద్దీన్, జాడి ముకుందం, ఉప్పులేటి నరేష్, సకినాల శంకర్, సంతోష్, పల్లె సమ్మయ్య, కుర్రే శ్రీనివాస్, కున్సోత్ సంపత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా శుభాలు జరగాలిజువ్వాడి బ్రదర్స్



కోరుట్ల, నూతన సంవత్సరంలోప్రతి ఇంటా శుభాలు జరగాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలనికాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా నర్సింగరావు, కృష్ణారావు నియోజవర్గ ప్రజలకుశుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 2025లో రాష్ట్రంలో అద్భుతాలు చూస్తారన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 ఏడాది ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని వారు అభిలాషించారు.కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతోముందుకు సాగాలని, ఎల్లవేళలా మంచి జరగాలనే వారుఆకాంక్ష వెలిబుచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినాయకత్వంలో రాష్ట్రంలో అమలవుతున్న వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలు, కార్యక్రమాలతో ప్రజలు సంతోషంగా..ఇదే స్ఫూర్తితోకొత్త సంవత్సరంలో రెట్టించిన ఉత్సాహంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. 2024లో ఎదురైనఅనుభవాలను సానుకూలంగా మల్చుకుని, 2025 నూతనసంవత్సరంలో మరింత పట్టుదల, అవిరళ కృషితో ఎలాంటిసవాళ్లనైనా దీటుగా ఎదుర్కొని, విజయాలను కైవసంచేసుకోవాలని జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు ఆకాంక్షించారు.

# కొత్త ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు కై నేడు సమన్వయ సమావేశం

## జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్

జగిత్యాల, జిల్లాలో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు పై శుక్రవారం జనవరి 2 న సమన్వయ సమావేశం నిర్వహించనున్నట్టు జిల్లా సహకార అధికారి సి.హెచ్. మనోజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించనున్న సమావేశంలో జిల్లా లో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఏర్పాటు అంశాన్ని చర్చిస్తారని, సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, సహకారవేత్తలు సమావేశంలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా సహకార అధికారి ఆ ప్రకటన లో కోరారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు

## రిటైర్డ్ ఇంటర్మీడియెట్ ఆర్జేడీ ఎల్.సుహాసిని



జగిత్యాల, :సమగ శిక్షా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నానని, వారి సర్వీసులు క్రమ బద్దీకరించబడి, వారికి న్యాయం జరిగే వరకు వారి వెంట ఉంటానని రిటైర్డ్ ఇంటర్మీడియెట్ ఆర్జేడీ ఎల్.సుహాసిని స్పష్టం చేశారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలో 23 రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం రిటైర్డ్ ఆర్జేడీ సుహాసిని బ సందర్శించారు.వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ, సమగ్ర శిక్షా ఉద్యోగులు 23 రోజులు చేస్తున్న పోరాటం సత్యాగ్రహం లాంటిదన్నారు. 18 ఏండ్ల నుండి సమగ్ర శిక్షా విభాగంలో దాదాపు ఇరవై వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు.వారికి న్యాయబద్ధంగా, చట్టబద్దంగా రావాల్సిన హక్కులు, ప్రయోజనాలు రాకపోవడం బాధకరమన్నారు. నిరుపేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బా పాఠశాలల్లో సమగ్ర శిక్షా ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. చాలీచాలనీ వేతనంతో, అనేక వ్యయ ప్రయాసలు ఓర్చుకుంటూ, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనిచేస్తున్నారన్నారు. ప్రసూతి సెలవుల వంటి కనీస సౌకర్యాలు లేకుండా మహిళా ఉపాధ్యాయులను పని చేయించుకోవడం అత్యంత బాధకరం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోను, తదుపరి తెలంగాణ రాష్ట్రంలోను సమగ్ర శిక్షా ఉద్యోగులకు సరైన న్యాయం జరగలేదన్నారు. 18 ఏండ్ల పాటు ప్రభుత్వం సేవలు తీసుకొని సమగ్ర శిక్షా ఉద్యోగుల సేవలను గాలికి వదిలిపెట్టడం సరికాదన్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, వారు చెబుతున్న డిమాండ్లలో న్యాయం ఉందన్నారు. బేషరతుగా వారందరి సర్వీసులను క్రమబద్దీకరించాల్సిందేనన్నారు. సర్వీసులు రెగ్యులరైజ్ చేసే వరకు పేస్కేల్ అమలు చేయాలని, జీవిత భీమా 20 లక్షలు, ఆరోగ్య భీమా 10 లక్షలు ఇవ్వమని కోరుతున్నారని, ఇవి అతి సాధారణ డిమాండ్లన్నారు. రైతులకు ఐదులక్షల బీమా ఇస్తున్న ప్రభుత్వం, టీచర్లకు, విద్యారంగ నిపుణులకు ఇరవై లక్షల బీమాను చెల్లించలేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రైవేట్ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు ఏడాదికి పది లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తున్నారని, ప్రభుత్వ అధీనంలో పనిచేసే పాఠశాలల్లో పనిచేసే వారికి ఆమాత్రం బీమా సౌకర్యం కల్పింపజేయలేరా అని ఆమె ప్రశ్నించారు.రానున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, సమగ్ర శిక్షా ఉద్యోగులు మద్దతును ఇవ్వాలని, వారి సమస్యల పరిష్కారం అయ్యే వరకు అసెంబ్లీ వేదికగా పోరాటం జరుపుతానన్నారు.కాగా..23వ రోజు సమగ్ర శిక్ష.. ఉద్యోగులు...కారం మెతుకులు తిని తమ నిరసన తెలిపారు... ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:నూతన సంవత్సరం సందర్భంగా ఖైరతాబాద్ శాసన సభ్యులు దానం నాగేందర్‌కు పుష్పగుచ్ఛంను ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎక్స్ డైరెక్టర్ టీ.సతీష్

# ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి

## కృషిఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### ఉమ్మడి జిల్లాకో జోనల్ సిస్టమ్ ఏర్పాటు చేస్తే బాగుండేది

### క్రమశిక్షణకు మారు పేరు డిటిఎఫ్ యూనియన్

### డిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, జోనల్ విధానం, 317 జిఓ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు గొడ్డలిపెట్టులా ఉందనిరాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాకో జోనల్ పేరిట పది జోనళ్ళు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.డెమోక్రటిక్ టీచర్స్ యూనియన్ రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్ లో టీచర్లతో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిటిఎఫ్ క్రమశిక్షనకు మారు పేరు అని చెబుతూ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరాటం చేస్తున్నాధన్నారు.317 జీ ఓలో జోనల్ విధానం ఏర్పాటు సరిగా లేకపోవడంతో అది ఉద్యోగులకు గొడ్డలుపెట్టులా ఉందన్నారు.

దీని పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందాన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

నేను పట్టభద్రుల ఎమ్మెల్సీగా మీ ప్రతినిధి అని ఎమ్మెల్సీగా నా విజయంలో మీపాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.శాసన మండలిలో టీచర్లు, ఉద్యోగుల సమస్యలు ,నిరుద్యోగులైన పట్టభద్రులకు ఉపాధిపై పలు మార్లు చర్చించ్చానని జీవన్ రెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 11 వేల టీచర్ల నియామాకం, బదిలీలు, పదోన్నాతులు చేపట్టిందని ఇక ఉద్యోగులకు పిఆర్సి, డీఏ లు పెండింగులో ఉన్నాయనని వివరించారు.

ఖాళీల మేరకు ఉద్యోగాలు భర్తీ చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, ఏడాదికి రెండు సార్లు టెట్ నిర్వహించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించ్చిందని, దానిలో భాగంగానే నిన్న టెట్ పరీక్ష నిర్వహించడం జరిగిందన్నారు.

సమాజ నిర్మాణంలో విద్య ప్రధానమని అందుకే విద్య ప్రాథమిక హక్కుల్లో చేర్చాబడిందని, విద్యాభివృద్ధికి టీచర్లు కృషి చేయాల్సిన బాధ్యత ఉందన్నారు.

2004 తర్వాత ఉద్యోగం పొందినవరికి కాంట్రీభ్యూషన్ పెన్షన్ స్కీమ్ వర్తిస్తుందని, అంతకంటే ముందు ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్ వరుస్థిస్తుందాన్నారు.

పాఠశాలల్లో స్కావేంజర్ల నియామకం రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో చేపట్టాగా జగిత్యాల జిల్లలో కలెక్టర్ నిధులు లేవని చేపట్టలేదని డిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, ఇతర టీచర్లు జీవన్ రెడ్డి దృష్టికి తేగా ప్రతి పాఠశాలలో ఒక స్కావేంజర్ ఉండేలా కలెక్టర్ తో మాట్లాడతానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.

జగిత్యాలలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్య హాబ్ గా చేశానని అన్నారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రిస్క్ తీసుకుని అందరిని మెప్పించి స్థల సేకరణ చేసి సొంత భవనాలు నిర్మాణం చేశానని జీవన్ రెడ్డి తెలిపారు.

ఆనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు రూపొందించిన క్యాలెండర్ ను గాజుల రాజేందర్, ముకేశ్ ఖన్నా, రఘువిర్ గౌడ్, దుర్గయ్య, రేపల్లె హరికృష్ణ తదితర నాయకులతో కలిసి జీవన్ రెడ్డి ఆవిష్కరించారు.వాకార్స్ అసోసియేషన్ సభ్యులు గౌతమ్ రెడ్డి ,టివి సూర్యం, ప్రభాకర్ రావు, పాత్రికేయులు ఎన్నం కిషన్ రెడ్డి, పన్నాల లక్ష్మారెడ్డి ,రాజ్ కుమార్,మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి , అల్లాల సరిత రమేష్ రావు, నాగిరెడ్డి రజిత, చిట్ల లత, పెరుకపల్లె ప్రజలు, ప్రయివేట్ సర్వీస్ అసోసియేషన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ)

## పోలీసు యాక్ట్ అమలు

## జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి జనవరి-01 శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు (జనవరి 1వ తేది నుండి 31 వరకు) 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది వనపర్తి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.

అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఆటో బోల్తా..పదిమంది మహిళలకు గాయాలు

రాజన్నసిరిసిల్ల బోయినిపల్లి మండలం కొదురుపాక ఎక్స్ రోడ్డు వద్ద టాటా ఏస్ ఆటో..అదుపు తప్పి బోల్తా పడింది. ఘటనలో పది మంది మహిళలకు గాయాలు అయ్యాయి. ఇద్దరు పరిస్థితి విషమంగా వుంది. వారందరిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. ట్రాలీ ఆటోలో 20 మంది మహిళలు వేములవాడ రాజన్న దర్శనం కోసం వెళ్తుండగా ప్రమాదం జరిగింది. వారంతా మహారాష్ట్ర కు చెందిన వలస కూలీలుగా గుర్తించారు. కరీంనగర్ లోని అల్గునూర్ లో ఉంటు వరి నాట్లు వేసే కూలీలు.

## బస్సు, లారీ ఢీ.

## ఎనిమిది మందికి గాయాలు

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బైపాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జహీరాబాద్ డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు అల్గోల్ చౌరస్తాలో రోడ్డు దాటుతుండగా వెనుక వైపు నుండి లారీ ఢీకొట్టింది. ముంబయి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ బస్సును వేగంగా ఢీకొట్టడంతో 8 మంది ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. 65 నెంబర్ జాతీయ రహదారిపై ప్రమాదంతో ఇరువైపులా వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి బస్సు లారీని పక్కకు తప్పించి రాకపోకలు పునరుద్ధరించారు. ఫ్లై ఓవర్ నిర్మించకపోవడంతో అల్గొల్ చౌరస్తాలో తరచు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న ప్రజలు

# సమ్ థింగ్ స్పేషల్ గా న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డులు

విశాఖపట్నం కొత్త ఏడాది వెళ యువతలో కొత్త ఉత్సాహం ఉప్పొంగుతోంది..శుభాకాంక్షలు చెప్పడంలో పాత సంస్కృతిని కొనసాగిస్తూ సమ్ థింగ్ స్పెషల్ గా ముందుకు సాగుతున్నారు.సోషల్ మీడియా వచ్చాక శుభాకాంక్షలు అంతా ఇంటర్నెట్ ఆధారంగానే కొనసాగుతోంది..ఇంకా గ్రీటింగ్ కార్డులతో విషెస్ చేప్పె సంస్కృతి క్రమంగా అంతరించి పోతున్న వెళ విశాఖలో మాత్రం యువత గ్రీటింగ్ కార్డులతో నచ్చిన వారికి శుభాకాంక్షలు చెప్పె సంస్కృతిని కొనసాగిస్తున్నారు.దీంతో పట్టణంలో నూతన సంవత్సర వేడుకల సందడి వాతావరణం నెలకొంది.పలు దుకాణాల్లో గ్రీటింగ్ కార్డుల కొనుగోలు జోరు ఊపందుకున్నాయి.విభిన్న తరహాలో ఉన్న గ్రీటింగ్ కార్డులు యువతను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

## గాయపడిన ఎంపిడివో ను పరామర్శించిన మంత్రి మండిపల్లి

కడపలో వైసిపి వైసిపి నేతల చేతిలో గాయపడిన ఎంపిడివో జవహర్ బాబు ను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. .గాలివీడు ఎంపిడివో జవహర్ బాబు పై దాడి హేయమైన చర్య అని,గత ఐదేళ్లలో అధికారం అడ్డం పెట్టుకొని యదేచ్చగా దాడులు చేశారని,కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక దాడులు చేస్తామంటే సహించమని,జగన్ అహంకారం తమ నేతలకు అలవాటు అయిందని,ఇప్పుడు కూడా ఆఫీసుల్లోకి చొరబడి దాడి చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని,మా డిప్యూటీ సిఎం 24 గంటల్లో ఘటనా స్థలానికి చేరుకొని ఎంపిడివో ను పరామర్శించారని,రాబోయే రోజుల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని,ఉచిత బస్సు ప్రయాణం ఉగాది నుంచి ప్రారంభిస్తామని,అధ్యయన కమిటీ కర్ణాటక, తెలంగాణ, డిల్లీ పర్యటించి నివేదిక సమర్పిస్తుందని తెలిపారు.

# పిడుగురాళ్లలో టిడిపి నూతన సంవత్సర సంబరాలు

## శుభాకాంక్షలు తెలిపిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణంలోని కాకతీయ కళ్యాణ మండపం నందు బుధవారం జరిగిన 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సర్వమత ప్రార్థనల్లో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, యువనాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. అనంతరం గురజాల నియోజకవర్గంలోని జనసేన, తెలుగుదేశం, బీజేపీ పార్టీలకు చెందిన వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు, యరపతినేని ని కలిసి శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది. అనంతరం భారీగా తరలివచ్చిన జనసందోహం మధ్య కార్యకర్తలు ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం

భారీ కేక్ ను కట్ చేసి గురజాల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com